epaper.vaartha.com

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

21 Glorious years

WWW.VAARTHA.COM

విజయవాడ

fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

4-8-2017 శుక్రవారం సంపుటి :23 సంచిక : 184 పేజీలు :12 వెల : 5.00



గురువారం నంద్యాలలో జరిగిన వైఎస్సార్సీ బహిరంగసభలో అభివాదం చేస్తున్న పార్టీ అధినేత జగన్. అసంఖ్యాకంగా హాజరైన అభిమానులను చిత్రంలో చూడవచ్చు

నంద్యాల ఉపఎన్నికలు

ధర్మయుద్ధానికి నాంది

నంద్యాలను జిల్లా చేస్తాం, మొత్తం జిల్లాలు 25కు పెంచుతాం

నవరత్నాలతో రాష్ట్ర అభివృద్ధికి బాట

ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు

వైఎస్సార్సీ అధ్యక్షుడు జగన్

కర్నూలు, ఆగస్టు 3, ప్రభాతవార్త: నంద్యాల్లో జరుగుతున్నది ఉప ఎన్నిక మాత్రమే కాదని ధర్మయుద్ధమని వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ధర్మానికి అధర్మానికి, న్యాయానికి, అన్యాయానికి మధ్య జరుగుతున్న యుద్ధ క్షేత్రమే ఈ ఉప ఎన్నిక అన్నారు. కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎస్‌పిజి గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ ప్రచార సభలో వైఎస్ఆర్ పార్టీ అధినేత జగన్ మాట్లాడుతూ నంద్యాల ఉపఎన్నిక అనగానే ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు కేబినెట్‌మొత్తం ఇక్కడే ఉందన్నారు. చివరకు ఆయన కొడుకు కూడ నంద్యాల రోడ్ల మీదే తిరుగుతున్నారన్నారు. అబద్దాలు చెబుతూ, ≫2

వైఎస్సార్సీలో చేరిన శిల్పా చక్రపాణి రెడ్డి 2లో

పేదల ఇళ్ల క్రమబద్ధీకరణ

కేబినెట్ ఆమోదం

పత్తి రైతులకు రూ.53.05కోట్ల స్పెషల్ ప్యాకేజీ

బైరెటీస్ నూతన సమగ్ర విక్రయ విధానం

వెంకటాపురంలో 98.37ఎకరాలను ఎపిఐఐసికి బదలాయిస్తూ నిర్ణయం

వివిధ సంస్థలకు స్టాంపు డ్యూటీ మినహాయింపు



గురువారం సచివాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

విజయవాడ,ఆగస్టు3 ప్రభాతవార్త: పట్టణాల్లోని ప్రభుత్వ భూముల్లో పేదల ఇళ్ల క్రమబద్ధీకరణకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 100చదరపు గజాల లోపు స్థలాలను ఉచితంగా క్రమబద్ధీకరించాలని నిర్ణయించారు. ఆపై స్థలాలకు నిర్దేశిత ఫీజులు వసూలు చేస్తారు. అయితే, ఈ భూములను 2013 వాల్యూ ప్రకారం క్రమబద్ధీకరించనున్నారు. అలాగే సోలార్ విధానంలో మార్పులు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.గురువారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన గురువారం సాయంత్రం సుమారు నాలుగు గంటలపాటు జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో పలు అంశాలను చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు.తేలికపాటి భూముల్లో పత్తికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే రైతులకు రూ.53.5కోట్ల స్పెషల్ ప్యాకేజి ఇచ్చేందుకు మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది. ప్రత్యామ్నాయ వేసే పంటల విత్తనాలకు 75శాతం సబ్సిడీ ఇస్తారు. పత్తికి బదులుగా పప్పు ధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు వంటి ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే వారికి కనీస మద్దతు ధరగా క్వింటాలకు రూ.200బోనస్ అందిస్తారు. శాస్త్రీయ విధానంలో విక్రయ ధరను నిర్ణయించేలా ఏపీఎండీసీ రూపొందించిన బైరెటీస్ నూతన సమగ్ర విక్రయ విధానాన్ని ఆమోదిస్తూ మంత్రిమండలి నిర్ణయించింది. 2014లో జరిగిన మొదటి విడత ఎర్ర చందనం వేలంలో ఇ-టెండర్, ఇ-ఆక్షన్ ద్వారా పతంజలి ఆయుర్వేద లిమిటెడ్ సంస్థ కోను ≫2

ముద్రగడను అడ్డుకున్న పోలీసులు



గురువారం కిర్లంపోడిలో ముద్రగడను అడ్డుకుంటున్న పోలీసులు

నోటీసులు తిరస్కరణ, ఉద్రిక్తత

కాకినాడ, ఆగస్టు 3, ప్రభాతవార్త ప్రతినిధి: కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభంపై పోలీసులు విధించిన గృహ నిర్బంధం ఈ నెల 2వ తేదీతో ముగియడంతో గురువారం యధావిధిగా కిర్లంపూడిలోని ఆయన స్వగృహం నుంచి కాపు జేఏసీ నేతలతో కలిసి పాదయాత్ర చేపట్టేందుకు ముద్రగడ ప్రయత్నించారు. పాదయాత్ర చేపట్టేందుకు అనుమతి లేదంటూ ముద్రగడ ఇంటి గేటు వద్ద పోలీసులు ఆయనను అడ్డుకున్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను ముద్రగడకు అందజేసేందుకు పోలీసులు ప్రయత్నించగా, వాటిని ముద్రగడ తిరస్కరించారు. శాంతియుతంగా పాదయాత్రను చేస్తానని పదే పదే చెబుతున్నా, తనను ఎందుకు అడ్డుకుంటున్నారని పోలీసులను ముద్రగడ ప్రశ్నించారు. దీంతో పోలీసులు స్పందించి పాదయాత్ర చేసేందుకు పోలీసు ఉన్నతాధికారుల నుంచి అనుమతి లేదని, ఈ కారణంగానే అడ్డుకోవడం జరుగుతుందని ముద్రగడకు పోలీసులు సూచించారు. ఈ నేపద్యం ముద్రగడ, పోలీసుల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వివాదం చోటుచేసుకుంది. ముద్రగడ నివాసాన్ని పోలీసులు చుట్టుముట్టడంతో కొద్ది సేపు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. మీరు ఎప్పుడు విడిచిపెడితే అప్పుడే పాదయాత్రను కొనసాగిస్తానని పోలీసులకు చెప్పి ముద్రగడ తిరిగి తన నివాసానికి వెళ్ళిపోయారు. ఈ నేపద్యం కిర్లంపూడిలోని ముద్రగడ నివాసం వద్ద అదుపుతప్పిన పరిస్థితి చక్కబడింది.

ఈసందర్భంగా ఆయన స్వగృహంలో ముద్రగడ పద్మనాభం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరుపై ముద్రగడ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను పాదయాత్ర చేస్తున్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆస్తులు దోచుకోవటానికి కాదని, కొత్తగా కట్టుకున్న వందల కోట్లు విలువచేసే చంద్రబాబునాయుడు భవంతిలోకి వెళ్ళి దొంగతనం చేయడానికి ఎంత మాత్రం కాదని ముద్రగడ విమర్శించారు. కాపులను బిసిల్లో చేర్చి రిజర్వేషన్లు కల్పిస్తానని ఇచ్చిన హామిని సిఎంకు గుర్తిచేసేందుకు 'చావో రేవో పాదయాత్ర' చేసేందుకు ప్రయత్నిస్తున్న తనను అడ్డుకోవడం అప్రజాస్వామమని ముద్రగడ పేర్కొన్నారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు కాపుఉద్యమంపై రకరకాల నిభంధనలతో నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, నేను నేరస్తుడినైతే కోర్టుకు వెళ్ళి స్టేలు తెచ్చుకోవాలి, నేను నెరస్తుడుని కాదు కాబట్టి నోటిసులు తీసుకోవలసిన అవసరం తనకు లేదని ముద్రగడ స్పష్టం చేశారు. 2009 సుప్రీం కోర్టు నిభందనలు అంటూ పోలీసులు నోటీసులు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారని, 2014లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాదయాత్ర చేసినప్పుడు 2009 సుప్రింకోర్టు నిబంధనలు ఆయనకు వర్తించలేదా అని పోలీసులను ప్రశ్నించడం జరిగిందని ఆయన చెప్పారు. నేను పాదయాత్ర చేస్తుంటే తుని ఘటనను షాకుగా చూపించి శాంతభద్రతలకు విఘాతం కలుగుతున్న నేపద్యం పాదయాత్రకు అనుమతులు లేవని పోలీసులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాజమండ్రి పుష్కరాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సామన్య ఘాటుల్లో స్నానం చేసి సుమారు 30మందిని చంపేశారన్నారు. చట్టాలు మా జాతికే వర్తిస్తాయా? చంద్రబాబుకు చట్టాలు ఏమైనా చుట్టాలా?అని ముద్రగడ పద్మనాభం ప్రశ్నించారు. ≫2



'నోటా'పై స్టేకి 'సుప్రీం' నో

అభ్యర్థులు నచ్చకుంటే ఓటరు చెప్పొచ్చు

న్యూఢిల్లీ, ఆగస్టు 3 : ఎన్నికలలో అభ్యర్థులు నచ్చకుంటే నోటా ద్వారా సూచించడం తగిన చర్చేనని సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. గుజరాత్ రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో తొలిసారిగా నోటా విధానాన్ని అమలులోనికి తీసుకు వస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించి, ఈ మేరకు జారీ చేసిన నోటిఫికేషన్ లోనూపేర్కొంది. నోటావిధానం ద్వారా ≫2

త్వరలో కొత్త

జన్మభూమి కమిటీలు

ప్రస్తుత కమిటీలు రద్దు

నంద్యాల ఉప ఎన్నిక గెలుపు ఖాయం

పార్టీ జిల్లా అధ్యక్షులపై చంద్రబాబు సీరియస్

విజయవాడ, ఆగస్టు3 ప్రభాతవార్త: జన్మభూమి కమిటీల పనితీరుపై పలు విమర్శలు వెలువెత్తున్న నేపథ్యంలో ప్రస్తుత కమిటీలను రద్దు చేసి కొత్త కమిటీలు ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన వెలగపూడి సచివాలయంలో గురువారం టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం వాడివేడిగా కొనసాగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లా పార్టీ అధ్యక్షులపై సీరియస్ అయ్యారు. సమావేశానికి రాకుండా మాకు పనులున్నాయని కొందరు నేతలు సాకులు చెబుతున్నారు. అందరికీ పనులుంటాయి.. పనులేమీ లేకుండా కూర్చుంది మేమేనా..మాకు పనుల్లేవా అంటూ చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో ఉన్న అందరికి క్రమశిక్షణ అవసరమని సిఎం మరోసారి గట్టిగా క్లాస్ పీకినట్లుగా తెలుస్తోంది. ఇందుకు స్పందించిన జిల్లా అధ్యక్షులు ఇక ముందు జరిగే ప్రతి సమావేశానికి తప్పకుండా హాజరవుతామని సీఎంకు చెప్పి మొరపెట్టుకున్నట్లు సమాచారం.

ఈ సమావేశంలో నంద్యాల ఉప ఎన్నికలు, జన్మభూమి కమిటీల ప్రక్షాళనతో సహా పలు విషయాలపై నిశితంగా చర్చించి కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. సమావేశం అనంతరం మీడియాతోమాట్లాడిన సిఎం చంద్రబాబు నంద్యాల ఉప ఎన్ని ≫2

జన్మభూమి కమిటీలు

కలో టిడిపి గెలుపు ఖాయమైందని తెలిపారు. నంద్యాలలో భారీ మెజారిటీపై దృష్టి సారించాలని ఆయన పేర్కొన్నారు. జన్మభూమి కమిటీలను ప్రక్షాళన చేయాలని సీఎం నిర్ణయం ఈ నెలాఖరులోగా జన్మభూమి కొత్త కమిటీలు ఏర్పాటు చేయాలని అన్నారు. బెల్ట్ దుకాణాల రద్దుపై 95శాతం మంది సంతృప్తిగా ఉన్నామని తెలిపారు. ఇసుక పై ప్రజలు ఇంకా అసంతృప్తిగా ఉన్నారని ఇసుక విధానంపై 48శాతం మాత్రమే బాగుందన్నారు. ఇసుక విధానంపై 52శాతం బాగాలేదన్నారు. ఈ విధానంలో మార్పులు చేర్పులు జరగాలని అన్నారు. అన్న అమృత హస్తం సర్వే వివరాలు వెల్లడించిన చంద్రబాబు 67శాతం మంది సరుకులిస్తే ఇంటికెళ్లి వండుకుంటామన్నారు. ఒకచోట కెళ్లి తినాలంటే ఇబ్బందని గర్భిణీలు చెబుతున్నారన్నారు. అన్న అమృతహస్తంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో తెదేపా గెలుపు ఇప్పటికే ఖాయమైందని సీఎం చంద్రబాబు అన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో భారీ మెజారిటీపై దృష్టి సారించాలని సూచించారు. ఉద్దానం కిడ్నీ బాధితుల కోసం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని కిడ్నీ బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాపు రిజర్వేషన్లపై త్వరలోనే నివేదిక వస్తుందన్నారు. విద్య, ఉద్యోగ, సంక్షేమ పథకాల్లోమాత్రమే కాపులకు రిజర్వేషన్లు కోరుకుంటున్నారని, కాపులు రాజకీయ రిజర్వేషన్లు కోరుకోవట్లేదు అన్నారు. బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేద్దామని చంద్రబాబు అన్నారు.

టిడిపి ఎంఎల్‌సి పదవికి శిల్పా చక్రపాణిరెడ్డి రాజీనామా

నంద్యాల, ఆగస్టు 3, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ ఎంఎల్‌సి పదవికి రాజీనామా చేస్తున్నట్లు గురువారం కర్నూలు జిల్లా నంద్యాల పట్టణంలో జరిగిన వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బహిరంగ సభలో శిల్పా చక్రపాణిరెడ్డి ప్రకటించారు. తెలుగుదేశం పార్టీని వీడి జగన్ సమక్షంలో శిల్పా చక్రపాణి రెడ్డి వైఎస్సార్సీపీలో గురువారం చేరారు. వైఎస్సార్సీపీ విశ్వసనీయతను, ధర్మానికి నిదర్శనమని, టిడిపి పదవులు తమకు అక్కర లేదన్నారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ వైఎస్సార్సీపీని వీడి కొందరు ఎంఎల్‌ఏలు సిగ్గులేకుండా తెలుగుదేశం పార్టీలో కొనసాగుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం తన డబ్బులతో కొని ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని అన్నారు. అలాంటి పరిస్థితి తమ పార్టీలో ఉండదన్నారు. శిల్పా చక్రపాణిరెడ్డి వెంటనే రాజీనామాచేసి పార్టీలోచేరడం రాజకీయ నైతిక విలువలకు నిదర్శనమన్నారు. ఎంఎల్సి శిల్పా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీనివీడి వైఎస్సార్సీపీలో చేరిన తాను రాజకీయ విలువలకు కట్టుబడి పదవికి కూడా రాజీనామా చేసినట్లు తెలిపారు. తన అన్న శిల్పా మోహన్ రెడ్డి విజయానికి కష్టపడి పనిచేస్తామన్నారు. భవిష్యత్‌లో వైఎస్సార్సీపీలో క్రియాశీల రాజకీయాల్లో పాల్గొంటామన్నారు.

వారం - వర్జ్యం

4-8-2017 శుక్రవారం
హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం
శ్రావణమాసం శుక్లపక్షం
ద్వాదశి సా. 6.17
మూల రా. 9.46
రా. ఉ. 10.30-12.00
దు. ఉ. 8.17-9.08
వ. రా. 9.35



తెలంగాణ ఎంపి కవిత గురువారం ప్రధాని మోడీని కలుసుకుని జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని కోరిన దృశ్యం

రుణాలు లేవు..బ్యాంకులు ఇవ్వవు

పెట్టుబడుల కోసం రైతుల పాట్లు

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వ్యవసాయ పెట్టుబడులు అందక రైతులు ఆందోళన చెందుతున్నారు. కోటి ఆశలతో ఖరీఫ్ సాగు ప్రారంభించిన రైతులు పెట్టుబడుల కోసం అష్టకష్టాలు పడుతున్నారు. కొత్త రుణాలు ఇవ్వక రైతులకు బ్యాంకులు షాక్ నిస్తున్నాయి. ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలలు దాటినా రైతులకు బా ్యంకులు పంట రుణాలను ఇవ్వడంలో ఘోరంగా విఫలమయ్యాయి. రుణాల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగినా బ్యాంకులు మాత్రం మొండికేస్తున్నాయి. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో పలు ప్రాంతాల్లో రైతులు ఎదుట రైతులు పడిగాపులు పడుతున్నారు. రుణం పొందాలని పనులన్నీ వదిలేసి చివరకు ఇల్లు, భార్యా పిల్లలను సైతం వదలి బ్యాంకుల ఎదుట నిరీక్షిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో రుణ ప్రణాళిక ఆశలను ప్రభుత్వాలు కల్పించినా క్షేత్ర స్థాయిలో మాత్రం అమలుకాక రైతులకు నిరాశే మిగులుతోంది. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వరి, మొక్కజొన్న, పత్తి, సోయాబీన్, కంది, పెసర, మినుము, వేరుశెనగ, కూరగాయలు తదితర పంటలను సాగు చేస్తున్నారు. ఈ సమయంలోనే రైతులకు రుణాలు అవసరం ఉంటాయి. అయితే బా ్యంకులు వాటిని సమకూర్చేందుకు నిరాకరిస్తున్నాయనే విమర్శలు ఉన్నాయి. దీంతో ఖరీఫ్ సాగుకు అవసరమైన పెట్టుబడులు కోసం రైతులు పడుతున్న పాట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో ఈ ఏడాది దాదాపు 28 వేల కోట్ల రూపాయలను మేర పంట రుణాలు మంజూరు చేయాలని బ్యాంకులు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఖరీఫ్‌లో ఇప్పటి వరకు 6,100 కోట్ల రూపాయలను మాత్రమే పంపిణీ చేసినట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. అవిభజిత ఆంధ్రప్రదేశ్‌లోని రైతాంగానికి జాతీయ, సహకార బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల ద్వారా ఖరీఫ్, రబీ సీజనులో 50,919 కోట్ల రూపాయలను మేర రుణాలు ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే ఇప్పటి వరకూ 27,700 కోట్ల రూపాయలను మాత్రమే ఇచ్చాయి. లక్ష్యంలో ఇది 54 శాతం మాత్రమే కావడం గమనార్హం. మొత్తం రుణ లక్ష్యంలో 10 శాతం అప్పులను కౌలు రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్దేశించింది. అయితే రుణాలు ఇప్పటి వారిలో అత్యధిక శాతం మంది భూస్వాములు, పెత్తందార్లేనని అంటున్నారు. సన్న, చిన్నకారు, మధ్యతరగతి రైతులకు వ్యవసాయ పెట్టుబడులు ఇవ్వింది అంతంత మాత్రమేనని ఆరోపిస్తున్నారు. సన్న, చిన్న, మధ్య తరగతి రైతులకు ఏదో ఒక కొర్రీలు పెడుతూ బ్యాంకుల ఛాయలకు రావడానికే భయపడేలా చేస్తున్నారు.

'సుప్రీం' నో

అభ్యర్థుల విజయావకాశాలు తారుమారు అవుతాయని, ఈ విధానం నిలిపి వేస్తూ, యధాతథ స్థితి కొనసాగించేలా చూడాలంటూ కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన పిటీషన్‌ను సుప్రీం ధర్మాసనం కొట్టి వేసింది. ఈ మేరకు గురువారం ఈ కేసు విచారణ చేపట్టిన సుప్రీం ధర్మాసనం 2014 ఎన్నికల సందర్భంగా ఇదే అంశంపై ఇసి నోటిఫికేషన్ విడుదల చేసిందని, అప్పుడు వ్యక్తం చేయని అభ్యంతరాలు ఇప్పుడు ఎందుకు వచ్చాయని ఫిర్యాదుదారు గుజరాత్ కాంగ్రెస్ పార్టీని నిలదీసింది. అయితే పార్టీలోని అభ్యర్థులు వద్దనుకునే ఓటర్లు తమ అభిప్రాయం వెల్లడించేలా నోటా అమలుకు ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ పరిధిలోనిదా కాదా అనే విషయాన్ని పరిశీలించేందుకు సుప్రీం ధర్మాసనం అంగీకరించింది. అంతకు ముందు గుజరాత్ కాంగ్రెస్ పార్టీ తరపున న్యాయ వాదులు తమ వాదనలు వినిపిస్తూ, ఇసి తీసుకు వచ్చిన నోటా విధానం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమైనదని ఆరోపించారు. ఇందుకు సంబంధించి గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందంటూ సంబంధిత ప్రతులను ధర్మాసనానికి అందించారు. ఈ నెల 8న జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లపై నోటా పేరుతో ఎలాంటి కాలమ్ ఉండకుండా చూడాలని కోరారు. మరోవైపు ఇసి తన వాదనలు వినిపిస్తూ ఓటర్ల అభిప్రాయాలను ప్రతిబింబ చేయమనే ఎన్నికల సంఘం లక్ష్యమని ఈ మేరకు ఎన్నికల్లో ఓటును వినియో గించుకునే హక్కు ఓటరుకు ఎలా ఉంటుందో, పోటీలోని అభ్యర్థులు నచ్చలేదని తెలియజేసే హక్కు కూడా ఉంటుందని, 2013లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి అన్ని వర్గాలతో చర్చ జరిపామని, వీటిలో పిటీషనర్ కేంద్ర పార్టీ సభ్యులు సైతం పాల్గొన్నట్లు సుప్రీం దృష్టికి తీసుకువచ్చారు. దఫదఫాల అభిప్రాయాల సేకరణ తదుపరి ప్రజాభిప్రా యానికే ప్రాధా న్యత ఇచ్చేలా నోటాను తీసుకువచ్చి తొలిసారిగా గుజరాత్ రాజ్యసభ ఎన్నికలలో ప్రవేశపెడుతు న్నట్లు వివరించారు. ఇసివాదనలతో ఏకీభవించిన సుప్రీం న్యాయమూర్తులు స్టే ఇచ్చేందుకు నిరాకరిస్తూ, కాంగ్రెస్ పార్టీ వినతిని తిరస్కరించింది.

SINGAM KUIL VIOLET THURSDAY
Draw No:112 DrawDate on:03/08/17

SINGAM SERIES
1st Prize Rs.10,000/- S 839447
2nd Prize Rs.7,000/- 75117
3rd Prize Rs.3,500/-
03089 14039 28198 36840 52570
55764 56066 76897 85113 99367
4th Prize Rs.200/-
0157 0899 2419 2682 3302 3695 4558
5367 7221 7932
5th Prize Rs.100/-
0416 1516 2205 2849 3729 5191 5450
6075 9518 9949
6th Prize Rs.50/-
0232 2392 3481 5369 6308 7464 9028
0295 2398 3531 5411 6321 7707 9065
0691 2422 3551 5412 6342 7732 9408
0905 2476 3735 5470 6351 7804 9425
0963 2579 3840 5534 6420 7964 9509
1000 2634 3894 5556 6495 7978 9567
1139 2755 3900 5649 6594 8039 9595
1271 2801 3942 5869 6836 8367 9711
1479 2834 4000 5874 6874 8414 9754
1500 2951 4095 5933 6917 8736 9764
1536 2974 4232 6030 6923 8764
1644 3001 4407 6054 7190 8827
1951 3245 4430 6167 7338 8928
2356 3293 4867 6206 7424 8946
2382 3468 4977 6293 7428 9016

KUIL SERIES
1st Prize Rs.10,000/- K 660926
2nd Prize Rs.7,000/- 44265
3rd Prize Rs.3,500/-
04430 18664 29781 37119 56668
57315 59359 67554 77236 95279
4th Prize Rs.200/-
1571 1756 3192 3814 3993 4763 4842
5860 6738 8866
5th Prize Rs.100/-
0172 0673 2425 2686 3507 4850 5198
7540 7854 9157
6th Prize Rs.50/-
0155 1553 2785 4525 5885 7458 8919
0273 1631 2802 4634 6000 7650 9033
0359 1734 2829 4669 6031 7737 9171
0397 1784 2980 4743 6068 7754 9201
0425 1835 3144 4782 6112 7775 9255
0523 1854 3155 5002 6285 7839 9262
0587 1863 3187 5023 6309 7903 9571
0920 1979 3221 5147 6443 8054 9738
0988 2000 3267 5216 6556 8095 9792
1003 2271 3615 5244 6564 8103 9903
1043 2437 3629 5398 6575 8219
1107 2575 3654 5400 6646 8374
1222 2585 4093 5401 6751 8533
1278 2597 4350 5641 6942 8558
1463 2700 4435 5724 7066 8681

ROSA DEER PLATINUM THURSDAY
Draw No:112 DrawDate on:03/08/17

ROSA SERIES
1st Prize Rs.10,000/- R 767698
2nd Prize Rs.7,000/- 30077
3rd Prize Rs.3,500/-
09622 14167 15605 17295 37709
52102 75810 94432 97529 98468
4th Prize Rs.200/-
0003 0591 1999 2008 5111 5120 5374
6758 8498 9995
5th Prize Rs.100/-
0088 0547 2130 3774 4495 5574 5598
8537 9301 9997
6th Prize Rs.50/-
0069 1214 2803 5004 6313 7257 8492
0311 1401 2952 5051 6393 7323 8757
0346 1465 3113 5141 6526 7527 8922
0420 1570 3249 5159 6767 7571 8933
0606 1703 3448 5206 6790 7572 9112
0728 1766 3780 5245 6817 7619 9164
0797 1858 3982 5246 6821 7635 9457
0816 2037 4088 5329 6996 7681 9559
0863 2193 4089 5354 7022 8065 9769
0864 2338 4219 5389 7095 8094 9844
0946 2519 4332 5576 7158 8130
0948 2566 4443 5753 7159 8240
1101 2644 4598 5807 7171 8339
1102 2742 4731 6137 7232 8392
1191 2783 4880 6202 7255 8454

DEER SERIES
1st Prize Rs.10,000/- D 173933
2nd Prize Rs.7,000/- 25352
3rd Prize Rs.3,500/-
06229 07136 19102 20729 33499
48297 51612 70588 85344 99172
4th Prize Rs.200/-
0146 1770 3798 4893 5672 7157 8140
8403 8622 8763
5th Prize Rs.100/-
0867 1142 1422 1872 3244 3464 5421
6724 7305 7580
6th Prize Rs.50/-
0119 1379 2647 3784 5403 7068 9103
0269 1405 2808 3913 5558 7188 9268
0345 1523 2822 3943 5678 7270 9329
0353 1604 2971 4032 5798 7836 9573
0373 1630 3042 4144 5893 7849 9651
0384 1643 3225 4236 5908 7887 9787
0452 1763 3266 4447 6009 8111 9847
0529 1772 3298 4518 6253 8179 9898
0621 1937 3316 4541 6297 8211 9956
0762 2013 3335 4737 6388 8368 9978
0781 2049 3349 4780 6614 8489
0784 2230 3509 4887 6695 8608
0901 2516 3603 4923 6850 8755
1011 2552 3663 5172 7033 8860
1127 2620 3672 5320 7060 9008

THANGAM NALLANERAM GAME THURSDAY
Draw No:112 DrawDate on:03/08/17

THANGAM SERIES
1st Prize Rs.10,000/- T 737421
2nd Prize Rs.7,000/- 48206
3rd Prize Rs.3,500/-
03081 06220 08352 10338 24560
33977 41017 76347 92022 96943
4th Prize Rs.200/-
0046 0360 2979 3950 4531 5195 5463
7275 8517 9870
5th Prize Rs.100/-
3287 4272 4426 4973 5087 6072 6713
9303 9535 9675
6th Prize Rs.50/-
0032 1334 2565 3935 5399 7064 9216
0050 1339 2699 4172 5527 7788 9348
0341 1491 2813 4210 5529 7850 9355
0616 1561 3004 4251 5635 7926 9370
0672 1670 3078 4334 5661 8097 9548
0726 1961 3122 4402 5929 8201 9667
1015 1981 3216 4406 5958 8358 9730
1065 2042 3224 4646 5968 8437 9861
1115 2105 3233 4648 5970 8527 9890
1116 2118 3261 4721 6108 8676 9915
1263 2199 3297 4728 6130 8719
1282 2212 3393 5010 6307 8812
1284 2343 3528 5204 6519 8924
1322 2368 3545 5240 6797 8955
1330 2492 3881 5286 6864 9177

NALLANERAM SERIES
1st prize Rs.10,000/- N 954975
2nd Prize Rs.7,000/- 96103
3rd Prize Rs.3,500/-
09137 12237 24771 29122 35150
38817 51754 83995 88448 92763
4th Prize Rs.200/-
0010 1162 1488 4247 5078 5482 6427
8964 9075 9435
5th Prize Rs.100/-
0674 2198 3202 3620 3878 3999 6266
6984 7638 7728
6th Prize Rs.50/-
0053 1751 3071 4851 6590 7969 8896
0204 1783 3077 4899 6665 8001 9058
0268 1982 3238 4918 6708 8139 9104
0558 2062 3262 4985 6720 8170 9141
0657 2229 3319 5265 6857 8214 9264
0727 2335 3673 5274 6955 8230 9322
0755 2346 3790 5310 7092 8477 9606
0834 2693 3829 5424 7122 8510 9618
0981 2723 3864 5633 7520 8556 9633
1308 2780 3996 5747 7542 8593 9704
1354 2817 4140 5791 7778 8629
1414 2864 4469 6011 7828 8782
1530 2915 4487 6056 7829 8790
1538 3054 4532 6133 7851 8805
1544 3067 4609 6403 7922 8862

KUMARAN VISHNU FIRE THURSDAY
Draw No:112 DrawDate on:03/08/17

KUMARAN SERIES
1st prize Rs.10,000/- K 847252
2nd Prize Rs.7,000/- 59613
3rd Prize Rs.3,500/-
12000 36606 43956 44273 47820
53006 57193 67982 72664 99605
4th Prize Rs.200/-
0858 1053 1099 2758 2925 3522 8337
9020 9184 9276
5th Prize Rs.100/-
1911 3168 4112 4129 4296 5170 6212
7332 7663 9881
6th Prize Rs.50/-
0023 0900 1997 3747 5333 7333 9142
0067 0929 2086 3980 5586 7488 9295
0208 0965 2145 4033 5681 7521 9464
0242 1019 2195 4081 5768 7750 9551
0251 1029 2518 4159 5820 7935 9563
0350 1048 2554 4170 5876 7989 9611
0354 1096 2756 4395 5899 8022 9664
0429 1134 2765 4502 6136 8144 9828
0437 1251 2850 4552 6158 8513 9859
0462 1266 2860 4612 6179 8536 9998
0493 1382 3100 4821 6299 8717
0510 1453 3274 5055 6450 8766
0675 1542 3518 5175 6500 8774
0704 1709 3592 5211 6954 8820
0748 1768 3684 5331 7023 8856

VISHNU SERIES
1st prize Rs.10,000/- V 212908
2nd Prize Rs.7,000/- 95096
3rd Prize Rs.3,500/-
19251 22320 24999 30245 48324
72319 73655 74254 85566 88574
4th Prize Rs.200/-
1319 2047 3396 4400 4619 4700 5883
7405 9732 9865
5th Prize Rs.100/-
1227 2223 5670 5699 5765 7027 8460
8662 8687 9587
6th Prize Rs.50/-
0118 1726 3820 5267 6459 7869 9240
0121 1762 3901 5284 6657 8004 9249
0152 1793 3929 5325 6667 8084 9336
0226 1827 3934 5443 6772 8355 9540
0282 1865 4079 5468 6843 8366 9631
0369 2290 4230 5476 6848 8474 9694
0391 2381 4442 5559 6979 8543 9920
0589 2451 4515 5638 6980 8617 9935
0619 2512 4585 5682 7185 8861 9966
0968 2661 4711 5783 7304 8956 9986
1057 3109 4793 5843 7326 8965
1270 3314 4795 5870 7418 8973
1406 3419 4838 6219 7562 8978
1482 3611 4909 6225 7568 9138
1597 3752 5039 6243 7827 9160

క్రమబద్ధీకరణ

గోలు చేసిన సరుకును తీసుకువెళ్లేందుకు కాలవ్యవధిని పొడిగిస్తూ మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది.

పలుశాఖల్లో ఉద్యోగాలు భర్తీ..

రాష్ట్ర వ్యాప్తంగా పలు శాఖలో ఉద్యోగాలు భర్తీకి మంత్రిమండలి ఆమోదం తెలిపింది. తిరుపతిలోని ఏపీ హెచ్‌ఆర్‌డీఐ రీజనల్ సెంటర్ పరిధిలోని శ్రీకాళహస్తి ఎక్స్‌టెన్షన్ ట్రైనింగ్ సెంటర్ కోసం కొత్తగా 6పోస్టులు మంజూరు చేసింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పశ్చిమగోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో మత్స్యకారుల చిన్నారుల కోసం బీసీ గురుకుల పాఠశాల్లో 13టీచింగ్ పోస్టులను మంజూరు చేస్తూ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. కొత్తగా ఏర్పాటైన 10రెవిన్యూ డివి జన్లలో ఉన్న సబ్ ట్రెజరీ ఆఫీసులను అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసులుగా అప్ గ్రేడ్ చేసేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. విశాఖ, తిరుపతి, విజయవాడలలోని ఆంధ్రప్రదేశ్ భూసేకరణ, పునరావాసం, రీసెటిల్‌మెంట్ ఆథారిటీ ప్రిసైడింగ్ ఆఫీసర్ కార్యాలయాలో ఒక్కొక్క యూనిట్‌లో 13పోస్టుల చొప్పు 39 పోస్టుల మంజూరు చేసింది. గుంతకల్లు మున్సి పాలిటీ చేపట్టిన 3800ఎంఎల్ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌కు నిర్మాణ వ్యయంతో పెరగటంతో మెస్సర్స్ ఇంజనీరింగ్ ప్రాజెక్ట్సు సంస్థలకు 2007- 08 ఎస్ఎస్ఆర్ రేటుకు బదులు 2008-09 ఎస్ఎస్ఆర్ రేటును అనుమతించాలని గుంటురూ పబ్లిక్ హెల్త్ ఛీఫ్ఇంజనీర్ చేసిన సిపారసులను మంత్రిమండలి ఆమోదించింది. కేంద్ర పభుత్వ భాగస్వామ్యంతో తిరుపతిలో ఏర్పాటు చేస్తున్న సైన్స్ మ్యూజియం కోసం టీటీడీకి చెందిన భూమిని లీజుకు ఇచ్చేందుకు మంత్రిమండలి ఆమోదించి.

శ్రీకాకుళం జిల్లా పైడిభీమవరం ఐడీఏలోని మెస్సర్స్ అనూస్ ల్యాబోరేటరీ లిమిటెడ్‌ను కోనుగోలు చేసిన హైదరాబాద్ జీడిమెట్లకు చెందిన ఆంధ్రా ఆర్గానిక్స్ లిమిటెడ్‌కు రూ.1,22,45,360మేర ఉన్న స్టాంప్ డ్యూటీ బకాయికి మినహాయింపు ఇస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. విశాఖపట్నంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన విజయవాడ మౌంట్ డియోస్ ఎడ్యుకేషనల్ సంస్థకు లీజ్ డీడ్ నిమిత్తం రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్‌డ్యూటీ మినహాయింపు ఇవ్వాలని కేబినెట్ ఆమోదం తెలిపింది. వాటర్ యూజర్స్ అసోయిసేషన్లను బలోపేతం చేయ డమే లక్ష్యంగా ఏపీఎఫ్ఎంఐఎస్ చట్టం 1997కు తెచ్చిన అమెండ్‌మెంట్ ఆర్డినెన్స్ 2017స్థానంలో బిల్లు ప్రవేశపెట్టడానికి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

వివిధ సంస్థలకు భూసేటాయింపులు

విశాఖజిల్లా పూడి గ్రామంలో గల 21.89ఎకరాలను సెజ్ విస్తరణకుగాను ఎపిఐఐసికి చితంగా బదలాయింపు. విశాఖజిల్లా పెంటగ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ఎపిఐఐసికి ఉచితంగా 200ఎకరాలు కేటాయింపు. కృష్ణాజిల్లా జి.కొండూరు గ్రామంలో 43.50ఎకరాల భూమిని ఏపీఐఐసీకి ఉచితంగా కేటాయించారు. ప్రకాశం జిల్లా మామిడిపాలె గ్రామంలో ఏసీబీ కార్యాలయ భవననిర్మాణానికి 14సెంట్లభూమి కేటాయిస్తూ కెబినెట్ ఆమోదం. కృష్ణాజిలాల బీమవరం గ్రామంలో 10 ఎకరాల భూమిని ఇండస్ట్రియల్ పార్కు కోసం ఏపీఐఐసీకి ఉచితంగా కేటాయింపు. అలాగే గుడిమెట్ట గ్రామంలో 50ఎకరాల భూమిని ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ఎపిఐఐసికి ఉచితంగాకేటాయించింది. ప్రకాశం జిల్లా కోవిలంపాడు గ్రామంలో 5ఎకరాల భూమిని ఎపి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు ఉచితంగా కేటాయించింది. కృష్ణాజిల్లా మచిలీపట్నం టౌన్‌లో 41సెంట్ల బూమిని ఇంటిగ్రేటెడ్ ఫైనాన్స్ భవన నిర్మాణానికి ఉచితంగా కేటాయించింది. ప్రకాశం జిల్లా పెళ్లూరు గ్రామంలో గిరిజన భవన్, ఏటీడబ్ల్యూఓ ఆఫీసు, గోదాము నిర్మాణానికి 50సెంట్ల భూమిని ముందస్తు స్వాధీనానికి కలెక్టర్‌కు అనుమతిస్తూ మంత్రిమండలి తీర్మానం తెలిపింది. అలాగే దర్శి గ్రామంలో 1.03ఎకరాలు, అలాగే మరో 53సెంట్ల పోరంబోకు భూమిని సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ కార్యాలయం భవన నిర్మాణానికి కేటాయించింది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఎల్ఎ సాగరం గ్రామంలో కంప్యూటర్ ట్రైనింగ్ సెంటర్ నెలకొల్పుకునేందుకు నెలవల రాజేష్ అనే యువకునికి 15సెంట్ల భూమి మంత్రిమండలి కేటాయించింది. చిత్తూరు జిల్లా వెంకటాపురం గ్రామంలో 98.37ఎకరాల భూమిని ఇండస్ట్రియల్ పార్కు కోసం ఎపిఐఐసికి బదలాయించే ప్రతిపాదనకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది.

ముద్రగడను అడ్డుకున్న పోలీసులు



గరిటెలతో కంచాలు కొడుతూ నిరసన తెలుపుతున్న ముద్రగడ, కాపు నాయకులు

లిఖిత పూర్వక లేఖల ద్వారా గత కొంత కాలంగా కాపులను బిసిల్లో చేర్చి రిజర్వేషన్ కల్పించాలని సిఎం చంద్రబాబునాయుడిని వేడుకుంటూనే ఉన్నానని, అయినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు గతంలో పాదయాత్ర చేసినప్పుడే ఏ విధమైన అనుమతులు తీసుకున్నారో, ఆ అనుమతులను చూపిస్తే అదే తరహాలో తాను కూడా పాదయాత్ర కోసం అనుమతి తీసుకుంటానని ఎన్నో సార్లు ప్రభుత్వానికి, పోలీసులకు చెప్పడం జరిగిందని ముద్రగడ పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం నుండి ఇప్పటి వరకు ఎటువంటి సమాదానం రాలేదన్నారు. జాతీయ రహదారి అంచున గుంటలు కొట్టించి మెత్తటి గ్రావెల్‌ను వేసుకొని చంద్రబాబు నాయుడు పాదయాత్రను కొనసాగించారని, దానికి ఎటువంటి అనుమతి తీసుకున్నారో చెప్పమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని పదేపదే కోరడం జరిగిందని ఆయన చెప్పారు. పాదయాత్రకు మాత్రమే అనుమతి లేదని, స్వంత పనులకు వెళ్ళేందుకు ఏ విధమైన అభ్యంతరం లేదని డిజిపి, ఎస్పీ చెబుతున్నారని, కాపు జాతి కోసం రోడ్డుపై ఉండి పోరాటం చేస్తుంటే తాను శుభకార్యాలకు వెళ్లే ప్రసక్తే లేదని ముద్రగడ చెప్పారు.

రాష్ట్రంలో ఎల్లప్పుడూ ఇదే ప్రభుత్వం ఉండదని, ఆమావాస్య తరువాత పౌర్ణమి వస్తుందన్నారు. అప్పుడు మీకు కూడా చికటి రాత్రులు వస్తాయని ముద్రగడ చంద్రబాబును హెచ్చరించారు. రెండునెలల క్రితం ఛలో అమరావతి పాదయాత్రను చేస్తున్నట్లు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాయడం జరిగిందని, పాదయాత్ర చేసేమార్గాన్ని నేనే స్వయంగా పరిశీలించి రూట్ మ్యాప్‌ను తయారుచేసి ముఖ్యమంత్రికి పంపించడం జరిగిందని ముద్రగడ చెప్పారు. అనుమతులకు అది సరిపోదా? లేకపోతే వారి పాదాల దగ్గర రూట్ మ్యాప్‌ను పెట్టాలా? వారి పాదాలు కడిగి అనుమతులు కోరాలా? అని ముద్రగడ పద్మనాభం ప్రశ్నించారు. పాదయాత్ర చేయలేకపోతే ఉద్యమం నుండి తప్పుకుంటాను, ఒక వేళ చేస్తే మీరు మీ పదవి నుండి తప్పుకుంటారా అని చంద్రబాబునాయుడికి ముద్రగడ సవాల్ విసిరారు. నేను ప్రశ్నించే వాటికి ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాదానం రావడం లేదు కాని, ఉద్యమం చేస్తుంటే ఎదురుదాడి చేయటానికి సిద్దంగా ఉండటమే వారి పనిగా మారిపోయిందని విమర్శించారు. కాపులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పాదయాత్ర చేస్తుంటే మీ ఉధ్యమం వెనుక జగన్ ఉన్నాడు అని విమర్శించడం ఎంత వరకూ సమంజసమని ఆయన అన్నారు. గతంలోకూడా నేనుకాంగ్రెస్ పార్టీలోఉంటూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉధ్యమం చేయడం జరిగిందని ముద్రగడ గుర్తు చేశారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న మీరునాకు ఎన్నికోట్లు ఇచ్చారు అని చంద్రబాబు నాయుడుని ముద్రగడ ప్రశ్నించారు. మంజునాథ కమిషన్ వేసి 18నెలలు గడించిందని, ఆ కమీషన్ ఏమైంది అని ప్రశ్నిస్తే కాల యాపన చేస్తూ కాపుజాతిని మోసంచేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు ఇచ్చిన హామీలు నమ్మి కాపు జాతిమాత్రమేకాదు ఇతర జాతులు కూడా మోసపోయాయని, కాపుజాతి హక్కులను అణిచివేస్తే మిగతా జాతులు భయపడి పోతాయని చంద్రబాబుభావిస్తున్నారని, ఇతర జాతులుకూడా తిరగబడే రోజులు త్వరలోనే ఉన్నాయని చంద్రబాబును ముద్రగడ హెచ్చరించారు. నేను రోజూ ఉదయం 9గంటల సమయం తరువాత పాదయాత్రకు రావడం జరుగుతుందని, పోలీసులుఅనుమతిస్తే శాంతియుతంగా పాద యాత్ర చేస్తానని, అంతే తప్ప ఉద్యమం నుండి వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ముద్రగడ స్పష్టం చేశారు.

మారుమ్రోగిన కంచాల మోత:

కిర్లంపూడిలో కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం స్వగృహంలో కంచాల మోత మారుమ్రోగిపోయింది. ముద్రగడ పద్మనాభం పాదయాత్రకు అనుమతి ఇవ్వకుండా పోలీసులు వ్యవహరిస్తున్న తీరు, విధానాలకు వ్యతిరేకంగా వేలాదిమంది కాపు యువకులు ముద్రగడ నివాసం వద్ద పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. గురువారం ముద్రగడకు మద్దతుగా జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున కాపుయువకులు, మహిళలు కిర్లంపూడి తరలివచ్చారు. ముద్రగడ పద్మనాభం, వారి కుటుంభ సభ్యులు, కాపు జేఏసి నాయకులు, కాపునాయకులు గరిటెలతో కంచాలను కొడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ధర్మయుద్ధానికి నాంది

మోసపూరిత జిఓలు ఇస్తూ నంద్యాల ప్రజలను మరోసారి మోసం చేసేందుకు బాబు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పోటీలోకి అభ్యర్థిని దింపింది కనుకే ఇలా కుట్రలు, కుతంత్రాలు, కుయుక్తులు చేస్తున్నారన్నారు. ఒకవేళ నంద్యాల ఎన్నికల ఏక్రగీవం అని అంటే చంద్రబాబు ఇక్కడికి ఒక్క రూపాయి కూడా ఇచ్చేవాడు కాదన్నారు. ఉప ఎన్నికల్లో ఎప్పుడు వైఎస్ఆర్‌సి పోటీ పెడితే చంద్రబాబు అప్పుడు నిద్రలేస్తారన్నారు. ఇవి విశ్వసనీయ రాజకీయాలకు, వంచన రాజకీయాలకు మధ్య జరుగుతున్న యుద్ధమన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా చంద్రబాబు చేసిన మోసాలు, అవినీతి, కుట్ర, అసమర్థత పాలనపై ప్రజలు ఇచ్చే తీర్పుగా ఈ ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. మూడున్నర ఏళ్ల పాలనలో చంద్రబాబు దొచుకున్న మూడున్నర లక్షల కోట్లలో కొంత డబ్బు వెదజల్లి అధికారం, పోలీసులను నమ్ముకొని అధికార దుర్వినియోగంతో మనుష్యుల్ని కొనుగోలు చేస్తూ చంద్రబాబు చేస్తున్న అసమర్థత పాలన మీద చేస్తున్న యుద్ధమే ఈ ఉప ఎన్నికలన్నారు. 2019లో జరగబోయే కురుక్షేత్రం సంగ్రామానికి నాంది ఈ ఎన్నికలుగా ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలది శ్రీకృష్ణుడు పాత్ర అన్నారు. ఇందులో ప్రజలు అఆయుధం పట్టనక్కర్లలేదని, యుద్ధం అంతకన్నా చేయనక్కర్లేదని, తమ చూపుడు వేలితో ఈవిఎం అనే విష్ణుచక్రం తిప్పుతూ చంద్రబాబు కౌరవ సామ్రాజ్యాన్ని కూకటి వేళ్లతో పెకలిస్తారన్నారు. భగవద్గీత, బైబిల్, కురాన్ వంటివి చదివితే వెన్నుపోటు పొడిచి, దొంగ దెబ్బతీసేవారు ధర్మం ముందు తలవంచాల్సిందేనని చెప్పారన్నారు. తప్పుడు వాగ్ధానాలది తాత్కాలిక విజయం కావచ్చుని, కాని సత్యవంతులదే చివరకు విజయం పొందుతారని ఖురాన్ చెబుతుందన్నారు. సీతమ్మను దొంగతనంగా ఎత్తుకపోయిన రావణుడిని రాక్షసుడు అంటారని, మన పొలం పంటను, ఆస్తిని ఎత్తకు పోయిన వారిని దొంగ అంటామని, మన పిల్లల్ని ఎత్తుకపోయే వాడిని బూచాడని అంటాం, మరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో గెలిచి వేరే పార్టీలోకి వెళ్లిన వారిని ఏమనాలని, దొంగ అంటామా, సిఎం అంటామా అని ప్రశ్నించారు. ఇది దొంగలపాలనా, మరి ప్రజల పాలనో మీరే చెప్పాలన్నారు. సొంతమామనే వెన్నుపోటు పొడిచి ఆయనకష్టం, పదవి, పార్టీ గుర్తునులాగేసుకున్న వ్యక్తిని ఏ మంటామన్నారు. మొన్నటి వరకు మైనార్టీలను దెబ్బకొట్టాడు. ఎన్నికలు రాగానే మళ్లీ అదే మైనార్టీలపై లేని ప్రేమను చూపిస్తున్నాడన్నారు. చంద్రబాబు కేబినెట్‌లో ఒక్క మైనార్టీకి చోటివ్వని ముఖ్యమంత్రి చంద్రబాబే అన్నారు. 2014 ఎన్నికల్లో ముస్లి ంలకు ఒకే సీటును ఇచ్చారన్నారు. అదికూడ గెలవడని తెలిసే ఆ సీటు ఇవ్వడం జరిగిందన్నారు. మైనార్టీనేత అబ్దుల్ గని సేవలందించినా హిందూపురం సీటును తన బావమరిది బాలకృష్ణకు ఇవ్వడం జరిగిందన్నారు. అ తర్వాత అబ్దుల్ గనికి కనీసం అపాయిమెంట్ కూడ చంద్రబాబు ఇచ్చింది లేదన్నారు. గుంటూరు కేంద్రంగా మహ్మద్ జాని చేసిన సేవలను చంద్రబాబు విస్మరించడం జరిగిందన్నారు. తన కుమారుడు ఎంఎల్‌సిగా గెలిపించుకొని కేవలం మూడురోజుల్లోనే మంత్రి వర్గంలో చోటిచ్చారు కాని ఏ ఒక్క ముస్లింకు మంత్రి వర్గంలో చోటివ్వలేదంటే ఆయనకు ముస్లింలపై ఉన్న విలువ ఏంటో గుర్తించాలన్నారు. యోగి ఆదిత్యానాథ్ మంత్రి వర్గంలో కూడ ఓ మైనార్టీ నేతకు మంత్రి పదవి ఇవ్వగా చంద్రబాబు మాత్రం కమ్మటి మాటలతో మరోమారు ముస్లి ంలను వంచించేందుకు యత్నిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికలంటేనే చంద్రబాబుకు ముస్లింలు గుర్తుకు వస్తారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ముస్లింలకు 4శాతం రిజర్వేషన్, ఫీజులు కట్టలేని వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలతో పేదల భవిష్యత్‌కు బాటలు వేసినవ్యక్తి ఒక్క వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మాత్రమే అన్నారు. 2018లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఎంఎల్‌సి సీటును మైనార్టీ పౌరుడికే ఇస్తామన్నారు.

పసుపు కుంకుమ పేరిట మహిళలను వచించే మరో పథకంకు చంద్రబాబు రూపకల్పన చేశారన్నారు. ఇందుకు రూ.500 కోట్లు కేటాయించి ఇప్పటికే రూ.490 కోట్లు ఖర్చు చేసినట్లు బోర్డులో చూపుతున్నారని ఇంత కన్నా మోసం మరొకటి ఉండదన్నారు. డ్వాక్ర మహిళలకు జీరో వడ్డీపై ఇచ్చే సొమ్మును పై పథకం పేరిట బ్యాంకులకుఇచ్చి, ఆ సొమ్మును తిరిగి మహిళలకు ఇచ్చి వారిని వంచించడమే ఈ పథకం ఉద్దేశంగా జగన్ పేర్కొన్నారు. చంద్రబాబు ప్రభుత్వం ఉద్యోగులకు అరవై ఏళ్లకు రిటైర్మెంట్ వయస్సు పెంచుతున్నట్లు నటించి, 50 ఏళ్లకే ప్రభుత్వ ఉద్యోగులను ఇంటికి పంపేలా జిఓలు విడుదల చేస్తున్నారన్నారు. తన సొంత నియోజక వర్గమైన కుప్పంకు ఏమిచేయని చంద్రబాబు నంద్యాలలో ఏదేదో చేసేస్తానని హామీ లిస్తున్నారన్నారు. జీవితంలో ఒక అబద్ధం ఆడని వ్యక్తిని సత్యహరిచంద్రుడన్నారు. కాని ఒక్క నిజం మాట్లాడని వ్యక్తి అంటే చంద్రబాబే అన్నారు. కనుక జడ్జి స్థానంలో ఉన్న నంద్యాల ప్రజలు ఆయనకు ఏం శిక్ష విధిస్తారో మీరే నిర్ణయించుకోవాలన్నారు. గడిచిన మూడేళ్లలో చంద్రబాబు ప్రభుత్వం 35వేల ఇళ్లు కట్టించగా, ఉప ఎన్నికల నేపథ్యంలో నంద్యాల్లోనే 13వేల ఇళ్లు కట్టిస్తామని చెప్పడం వెనుక స్కామ్ ఉందన్నారు. అడుగుకు రూ.వెయ్యి, రూ.1200 విలువ చేసే వాటిని బినామీ కాంట్రాక్టర్‌కు రూ.2వేలకు అందిస్తూ లబ్ధిదారుల నడ్డివిరిచే యత్నం చేస్తున్నారన్నారు. వీటివల్ల లబ్దిదారులు 20 ఏళ్లపాటు నరకం చవిచూడాల్సి వస్తుందన్నారు. ఇదంతా చంద్రబాబు కుమారుడు లోకేశ్ డైరెక్షన్‌లోనే జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి హోదాలో మొట్టమెదట కర్నూలులో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో చంద్రబాబు ఇచ్చిన హామిలకు నేటి వరకు దిక్కులేదన్నారు. ఇందులో కర్నూలు స్మార్ట్‌సిటీ, ఆదోనిలో టెక్స్‌టైల్స్, ట్రిపుల్ ఐటి, న్యూక్లియర్ ఫ్యుయల్ కాంప్లెక్స్, స్విమ్స్ తరహాలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, మైనింగ్ స్కూల్, ఫుడ్‌పార్కు ఉన్నాయన్నారు. మాటమీద నిలబడాలని ప్రశ్నించిన వారిపై కేసులు మీద కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. నేడు నంద్యాల ఉపఎన్నిక వాగ్ధానాల్లో హామీలకు కూడ గ్యారంటీ లేదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. కాపులు రిజర్వేషన్లు అడుగుతూ కంచాలు మోగించినా కేసులు పెడతారని, కాని ఆయన లంచాలు మింగినా కేసులు ఉండవన్నారు. ఇటువంటి వ్యక్తిని ముఖ్యమంత్రి అనాలో, ముఖ్యకంత్రి అనాలో ప్రజలే తేల్చుకోవాలన్నారు. డిపాజిట్ల పేరుతో ప్రజలను మోసగించిన కేశవరెడ్డి రూ.850 కోట్లతో ప్రజలకు టోపి పెట్టగా, తమ డిపాజిట్లను తిరిగి ఇమ్మని అడిగితే ప్రజల గోడును పట్టించుకోని చంద్రబాబు కేశవరెడ్డి వియ్యంకుడైన ఆదినారాయణ రెడ్డిని మాత్రం తన బినామీగా చేసుకొని క్యాబినెట్‌లో పెట్టుకోవడమే కాకుండా సిఐడితో కేసు పెట్టించి రూ.800 కోట్లను రూ.280 కోట్లుగా డిపాజిట్లు చూపించడం దుర్మార్గమైందిగా పేర్కొన్నారు. కేశవరెడ్డి స్కూళ్లను నారాయణ, చైతన్యకు అప్పగించే యత్నం చేస్తున్నారన్నారు. ఏడాదిన్నరలో ఎన్నికలు వస్తాయని, నంద్యాల ఓటే తొలివవుతుందని, ఈ ఓటే 2019లో రాష్ట్రంలో జరగబోయే మార్పుకు నాంది అవుతుందన్నారు. నంద్యాల అభివృద్ధిని తనకు వదిలేయాలని, ఈ ప్రాంతంను విత్తన వ్యవసాయ కేంద్రంతో పాటు, వ్యవసాయ యూనివర్శిటీ తెస్తామన్నారు. నంద్యాల టౌన్‌ను మోడల్‌గాచేస్తామని, పార్టీ ప్లీనరీలో నవరత్నాలను ప్రకటించామని, నవరత్నాల అమలు నంద్యాల కేంద్రం కాగా అవి రాష్ట్రచరిత్రను మార్చగలవన్నారు. ఈ క్రమంలోనే నంద్యాలను జిల్లాగా మార్చడంతో పాటు రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల స్థానాల్లో 25 జిల్లాలను తీసుకొస్తామన్నారు. ఆర్యవైశ్యులు కోరిన విధంగా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. వారు ఎవరి వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు. స్పీకర్ పార్మట్‌లో రాజీనామ చేసిన శిల్పా చక్రపాణిరెడ్డిని ఆయన సింహంలా కొనియాడారు. ఈ కార్యక్రమంలో నంద్యాల బరిలో నిలిచిన శిల్పా మోహన్‌రెడ్డి, శిల్పా చక్రపాణిరెడ్డి, మల్కిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, రెహ్మాన్, అనంత వెంకట్ రామిరెడ్డి, రోజా తదితరులు ప్రసంగించారు.

తెలంగాణలో పోలీసుశాఖ బలోపేతం

- సకల సదుపాయాలతో పోలీసుస్టేషన్ల నిర్మాణం: పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దామోదర్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: తెలంగాణ సాధించిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ పోలీసుశాఖపై ప్రత్యేకదృష్టి సారించి దేశంలో ఎక్కడా లేనివిధంగా పోలీసుశాఖను ఆధునీకరించడం జరిగిందని తెలంగాణ పోలీసు గృహనిర్మాణ సంస్థ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. ముఖ్యమంత్రి బంగారు తెలంగాణ కలను సాకారంచేసే దిశగా తెలంగాణ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ తనవంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తూ ప్రగతిపథంలో ముందుకుపోతోందన్నారు. గురువారం డిజిపి కార్యాలయ ప్రాంగణంలోని తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చైర్మన్ కె.దామోదర్ మాట్లాడారు. పోలీసు శాఖలో కొత్త వాహనాల కొనుగోలు, ఆధునీకరణకోసం ముఖ్యమంత్రి రూ.375 కోట్లు ఇవ్వడమేగాకుండా పోలీసుస్టేషన్ల నిర్వహణకు నగరాలు, మున్సిపాలిటీలు, మండలాల్లో రూ.75 వేలు, రూ.50 వేలు, రూ. 25 వేలు నిర్వహణ ఖర్చులు ఇస్తున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పోలీసు గృహనిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పోలీసుస్టేషన్ల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు. తెలంగాణ వచ్చిన తర్వాత కార్పొరేట్‌స్థాయిలో పోలీసుస్టేషన్ల నిర్మాణం జరుగుతోందని సకల సదుపాయాలను కల్పించడంద్వారా ఫ్రెండ్లీ పోలీసు విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పోలీసు, జైళ్ళు, అగ్నిమాపక, విపత్తు నివారణ శాఖల ప్రయోజనాలకోసం పోలీస్‌స్టేషన్ల భవనాలు, కమిషనరేట్లు, బారక్స్, పోలీసు ఉద్యోగులు, అధికారుల నివాస క్వార్టర్స్, బహుళ అంతస్తుల భవనాల నిర్మాణ కార్యక్రమాలేగాకుండా ఇతర ప్రభుత్వ శాఖలకు, విశ్వవిద్యాలయాలకు సంబంధించిన భవన నిర్మాణాలను కూడా తమ సంస్థ చేపట్టిందన్నారు. పోలీసు అకాడమీ నిర్మాణం, సెంట్రల్ ప్రిజన్స్, ఒక్కొక్కటి వంద ఎకరాల్లో 14 పోలీసు బెటాలియన్ కాంప్లెక్సులు, ఆక్టోపస్‌కు 600 ఎకరాల్లో శిక్షణా కేంద్రాలు, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో 30 వేల పోలీసు నివాసగృహాలు, డిజిపి, ఇంటెలిజెన్స్, సిబిసిఐడి, ఎసిబి, డిజి ప్రిజన్స్ భవనాలతోపాటు సిఆర్‌పిఎఫ్, సెంటర్ ఫర్ గవర్నెన్స్ భవన నిర్మాణాలు చేపట్టినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో 116 చోట్ల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పోలీస్‌స్టేషన్ భవనాలును, క్వార్టర్లను నిర్మించడానికి ప్రభుత్వం 93.07 కోట్లు మంజూరుచేసిందని, ప్రస్తుత సంవత్సరంలో రూ.43 కోట్లు బడ్జెట్ కేటాయించిందని తెలిపారు. ఈ డబ్బుతో కార్పొరేషన్ 74 పనులను చేపట్టిందని, రూ.60.65 కోట్లు ఖర్చుకాగల 42 పనులు, 13 కొత్త జిల్లాల్లో పోలీసు కార్యాలయాలు, రెండు కమిషనరేట్ల నిర్మాణానికి రూ. 375 కోట్లు మంజూరు చేసినట్లు.. ఈ పనులు టెండర్లు పిలిచేదశలో ఉన్నట్లు తెలిపారు. ఐఆర్ బెటాలియన్స్ నిర్మాణానికి రూ.20 కోట్లు, గ్రేహౌండ్స్ దళాలకు సంబంధించిన పనులకు రూ.68 కోట్లు, జైళ్ళశాఖకు సంబంధించి 31 పనులకు రూ. 4.44 కోట్లు, అగ్నిమాపకదళానికి సంబంధించిన 137 పనులకుగాను రూ. 23.15 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. కార్పొరేషన్ చేతిలో 30 కోట్ల వ్యయం కాగల ఆఫీసుల నిర్మాణం, రూ. 46.98 కోట్ల వ్యయం కాగల శిక్షణా సంస్థల స్థాయిపెంపు, రూ.20 కోట్ల వ్యయం కాగల పోలీసు అకాడమీ పనులు 30 కోట్లు వ్యయంకాగల వరంగల్ కమిషనరేట్ పనులు పురోగతిలో ఉన్నట్లు తెలిపారు. ఆబ్కారీశాఖకు సంబంధించిన 9 స్టేషన్ భవనాల పనుల్లో 8 పూర్తయ్యాయని మిగిలినవి పురోగతిలో ఉన్నాయన్నారు. వీటికి రూ.358.25 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.300 కోట్ల టర్నోవర్ సాధించటం లక్ష్యంగా సంస్థ ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు.

కాపులకు న్యాయం జరగాల్సిందే:

కాపునాడు సదస్సులో వీహెచ్, గద్దర్



హైదరాబాద్ (పంజాగుట్ట), ఆగస్టు 3, ప్రభాతవార్త: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో నిరంకుశ పాలన కొనసాగుతున్నదని ఎంపి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు అన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిరంకుశ పాలనను నిరసిస్తూ కాపు ఉద్యమ నాయకుడు, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం ఉద్యమానికి, పాదయాత్రకు సంఘీభావంగా తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ కాపునాడు ఆధ్వర్యంలో సంఘీభావ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథులుగా ఎంపి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి.హనుమంతరావు, ప్రజా గాయకుడు గద్దర్, సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ విజయ్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీహెచ్ మాట్లాడుతూ పదుల సంవత్సరాలుగా ఉన్నటువంటి న్యాయపరమైన డిమాండ్ మాత్రమే కాపులు అడుగుతున్నారని అన్నారు. ఎపి సిఎం చంద్రబాబు ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన వాగ్దానాన్ని అమలు చేయాలని అడిగితే.. పోలీసులతో కాపులను అణగదొక్కాలని చూస్తున్నారని ఆరోపించారు. బ్రిటీష్ కాలంలో బీసీలుగా ఉన్న కాపులు కొందరు రాజకీయ నాయకులు రాజకీయ లబ్ధికోసం కాపులను బీసీల నుంచి తొలగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీగా చెప్పిన హామీని నెరవేర్చమని అడిగితే.. గృహనిర్బంధం చేసి హింసిస్తారా? అని ప్రశ్నించారు. మంజునాథ కమిషన్ ఇప్పటివరకూ నివేదిక ఇవ్వకపోవడంలో చంద్రబాబు కుట్ర కనబడుతుందని, చంద్రబాబు ఓ పెద్ద డ్రామా ఆర్టిస్టు అని ఎద్దేవా చేశారు. ముద్రగడ శాంతియుతంగా నిర్వహించ తలపెట్టిన పాదయాత్రను పోలీసు రక్షణలో నిర్వహించుకునేలా చూడాలని ఈ సందర్భంగా గద్దర్ డిమాండ్ చేశారు. జిఒ నం.30 ప్రకారం రిజర్వేషన్లు అందించాలని, ముద్రగడ పాదయాత్రకు అనుమతి ఇవ్వాలని బిజెపి నాయకులు అద్దేపల్లి శ్రీధర్, కాపునాడు నాయకులు సుబ్బారావు, శేషాద్రినాయుడు, ప్రభాకర్‌రావు, కాపుల చరిత్ర గ్రంథ రచయిత శ్రీకాంత్‌కుమార్, అడ్వకేట్ శివప్రసాద్ డిమాండ్ చేశారు.

హోర్డింగ్ అక్రమాలపై విచారణ జరపాలి

తెలంగాణ జెఎసి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్



హైదరాబాద్ (పంజాగుట్ట), ఆగస్టు 3, ప్రభాతవార్త: నగరంలోని జీహెచ్‌ఎంసీ హోర్డింగ్ ఏర్పాట్లలో అంతులేని అక్రమాలు జరుగుతున్నాయని తెలంగాణ జెఎసి చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ ఆరోపించారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు శ్యాంసుందర్‌గౌడ్‌తో కలిసి ఆయన మాట్లాడారు. నగరంలో అక్రమ హోర్డింగ్‌లు ఎక్కువగా ఉన్నాయని, వాటిపై విచారణ జరిపించాలని కోరారు. యాడ్ ఏజెన్సీలు నిర్దేశించిన సైజుకంటే అధికంగా ఏర్పాటుచేస్తూ ప్రభుత్వ ఆదాయానికి కోట్లాది రూపాయలు గండికొడుతున్నారని అన్నారు. 14చోట్ల అనుమతి తీసుకుని 17చోట్ల ఏర్పాటుచేస్తున్నారని దీంతో ప్రతి యేటా ప్రభుత్వం సుమారు 150 కోట్ల నష్టపోతున్నదన్నారు. వెంటనే దీనిపై విచారణ జరిపి బాధ్యులపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కమిటీ సభ్యులు హరిత్ రూడా తదితరులు పాల్గొన్నారు.

సిఎం కెసిఆర్ సవాల్‌ను స్వీకరించిన సిపిఎం

- సాక్ష్యాలను ఆధారాలతో నిరూపిస్తాం
- ప్రభుత్వం ఏ తేదీని నిర్ణయించినా మేము సిద్ధమే
- ప్రజా ఉద్యమాలు, తెలంగాణను అవమానించేలా సిఎం వ్యాఖ్యలు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: ప్రజా ఉద్యమాలను ఎగతాళి చేసేలా, తెలంగాణ సమాజాన్ని అవమానపర్చేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు వ్యాఖ్యలు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మండిపడ్డారు. కన్నంలో దొంగలా దొరికిన కొడుకును కాపాడుకుకోవడానికి సీఎం కేసీఆర్ బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పడరాన్ని పాట్లు పడ్డారని ఎద్దేవా చేశారు. పుత్రవాత్సల్యంతో సీఎం తన స్థాయికి కూడా మర్చి మాట్లాడారని ఆరోపించారు. కొంతకాలంగా సీఎంతో పాటు సీఎం కుమారుడిపై వామపక్షాలతో పాటు సీపీఎం చేస్తున్న అభియోగాలకు తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు. కేటీఆర్‌పై చేసిన ఆరోపణలను ఆధారాలతో సహా నిరూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఇందుకు సీఎం కేసీఆర్ చేసిన సవాల్ స్వీకరిస్తున్నామని తమ్మినేని ప్రకటించారు. 1951 ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 9 ప్రకారం కేటీఆర్ అనర్హుడిగా ప్రకటించడానికి ఆధారాలన్నీ తమ వద్ద ఉన్నాయన్నారు. దీనిపై ఎప్పుడు, ఎక్కడ చర్చ జరిపినా తాము వస్తామని ప్రకటించారు. సిరిసిల్ల జిల్లాలోని నేరెళ్ళ ఘటన అనుకోనిది కాదన్నారు. ప్రభుత్వం లారీల యాజమానులు, ఇసుక కాంట్రాక్టర్లతో లాలుచీ పడడం వల్లనే 5గురు మృతి చెందారని ఆరోపిం చారు. బుధవారం మరోకరు చనిపోయారని తెలిపారు. 8 మందిని బందిపోట్లలా బాదారని ఆరోపించారు. ప్రభుత్వ ప్రత్యక్ష, పరోక్ష అండతోనే ఇసుక మాఫియా బరితెగించిందన్నారు. వీటిని నిరూపించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఇసుక క్వారీలో సీఎం సమీప బంధువులకే అత్యధిక లారీలున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ అండతోనే ఇసుకలో వేల కోట్ల అవినీతి జరుగుతుందని చెప్పారు. ప్రాజెక్టుల పేరుతో రైతుల భూములను కారుచౌక గా కాజేయడానికి కంపెనీలు, ప్రభుత్వం భూ దందాకి పాల్పడుతున్నాయని ఆరోపించారు. 123 జీవో తెచ్చింది ఇందులో భాగమేనన్నారు. 2013 చట్టాన్ని సవరించి తలలేని మొండెంలా 2017 సవరణలు చేశారని విమర్శించా రు. వీటిపై రైతులు, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు రాజకీయాలతో సంబంధం లేకుండా కోర్టులను ఆశ్రయించారని తెలిపారు. భూ సేకరణ జరుగుతున్న కేంద్రాలపై కూడా చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మల్లన్నసాగర్‌లో ఏడాది కాలంగా రైతులతో పాటు వ్యవసాయ కార్మికులంతా పోరాటాలు చేస్తున్నారు. కానీ ఇంత వరకు ఆ ప్రాంతాన్ని ముఖ్యమంత్రిగానీ సంబంధిత మంత్రిగానీ సందర్శిచిన పాపాన పోలేదన్నారు. వీటిపై చర్చ లకు ప్రభుత్వం ఏ తేదీని నిర్ణయించానా తమకు అభ్యంతరం లేదని తమ్మినేని వివరించారు.

జాతీయ సంస్థలతో దర్యాప్తునకు జంకుతున్న ప్రభుత్వం

డ్రగ్స్ కేసులో రాష్ట్రపతి, ప్రధానికి రేవంత్‌రెడ్డి ఫిర్యాదు



హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: హైదరాబాద్‌లో వెలుగుచూసిన డ్రగ్స్ భాగోతంలో జాతీయస్థాయి సంస్థలతో దర్యాప్తు చేయిస్తే అసలు వ్యక్తులు బయటపడతారన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జాతీయ సంస్థలతో దర్యాప్తుకు జంకుతోందని టి.టిడిపి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. రేవంత్‌రెడ్డి విమర్శించారు. డ్రగ్స్ వ్యవహారంలో జోక్యం చేసుకుని జాతీయ సంస్థలతో దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ప్రధాని నరేంద్ర మోడీకి గురువారం ఆయన ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేశారు. రాష్ట్రపతి, ప్రధానులతోపాటు.. కేంద్ర హోం, ఆర్థికశాఖ మంత్రులకు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సిబి), డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ), ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి), సిబిఐ ఉన్నతాధికారులకుకూడా ఫిర్యాదు చేసినట్లు ఈ సందర్భంగా రేవంత్ తెలిపారు. డ్రగ్స్‌కు సంబంధించిన మూలాలను వెలికితీయడానికి, ఇతర రాష్ట్రాలు, దేశాల్లో జరిగిన లావాదేవీలను పరిశోధించడానికి విదేశీ బ్యాంకుల ఖాతాలను స్తంభింపజేయడానికి ప్రస్తుతం డ్రగ్స్ కేసులను దర్యాప్తు చేస్తున్న రాష్ట్ర ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెట్ పరిధి సరిపోదని తాము రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే సూచించామని ఆయన గుర్తు చేశారు. ఈ కారణంగానే జాతీయస్థాయి సంస్థలతో ఈ డ్రగ్స్ కేసును దర్యాప్తు చేయించాల్సిన ఆవశ్యకత గురించి కూడా చెప్పడం జరిందన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర సంస్థలతో దర్యాప్తు చేయించే అంశాన్ని విస్మరిస్తోందని రేవంత్‌రెడ్డి విమర్శించారు.

కెసిఆర్ వ్యాఖ్యలు కుసంస్కారానికి దర్పణం

- అధికారమదంతో మాట్లాడుతున్నారు
- ప్రజలు బుద్ధిచెప్పే రోజులు దగ్గరపడ్డాయి
- సిపిఐ తెలంగాణ కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: ప్రజాస్వామ్య వ్యవస్థలో విమర్శలకు ఏ రాజకీయ అతీతం కాదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. ఇందుకు అధికార పార్టీది కూడా అంతేనన్నారు. అధికార పార్టీపై ప్రతిపక్షాలు విమర్శలు చేసినప్పుడు వాటిని ఖండించడం లేదా తిరిగి విమర్శించే హక్కు ముఖ్యమంత్రికి ఉంటుంది. కానీ తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు బుధవారం నాటి మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలు సంస్కారహీన ంగా ఉన్నాయని మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదా, హుందాతనాన్ని కేసీఆర్ దిగజార్చారని ఆగ్రహించారు. నోటికి అడ్డు అదుపు లేకుండా కుసంస్కారంగా అధికార అహన్ని, దర్పాన్ని ప్రదర్శించారే తప్ప నిజాయితీ గల రాజకీయవేత్త సీఎం కేసీఆర్ వ్యవహా రించలేదని ధ్వజమెత్తారు. తెలంగాణ భాష, యాస, సంస్కృతికి అపఖ్యాతి తెచ్చివిగా ఈ వ్యాఖ్యాలున్నాయన్నారు. సీఎం విమర్శల తాకిడికి రాష్ట్రమంతా భిన్నులయ్యారని ఆరోపించారు. అధికారం మదంతో కళ్లు మూసుకపోయి కమ్యూనిస్టులపై, శ్రమజీవులపై ప్రత్యక్షంగా, పరోక్షంగా దిగజారిన విమర్శలు చేయడం చేశారని ధ్వజమెత్తారు. ఇందుకు కేసీఆర్ మొదటివాడు కాదు చివరివాడు కూడా కాదన్నారు. ఎందుకు ఇంత దిగజారుడు తనానికి దిగారనే ది అందరికీ ఆశ్యర్యాన్ని కలిగిస్తున్న అంశమన్నారు. మానసిక, ఆరోగ్య సమస్యలుంటే ముఖ్యమంత్రిగా ఆయనను రక్షించుకోవాల్సి న బాధ్యత రాష్ట్ర ప్రజలకుందన్నారు. చికిత్స కోసం ఎక్కడికైనా వెళ్ళాలని సూచించారు. ప్రతిపక్షా లు లేవనెత్తే ప్రశ్నలకు రాజకీయంగా సమాధానం ఇచ్చే ధైర్యాన్ని తెచ్చుకోవాలన్నారు. మరీ ముఖ్యంగా సంస్కారం నేర్చుకోవాలన్నారు. వ్యక్తిగతదాడులు రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శమన్నారు. మానవాళికే వెలుగునిచ్చే సి ద్ధాంతాన్ని కరదీపికగా చేసుకొని ప్రజల కోసం త్యాగాల కత్తిమొన మీద నడుస్తున్న వీర చరిత కమ్యూనిస్టులదని, అధికారం కోసం ఏ గడ్డినైనా కరవాలన్నది కేసీఆర్ సిద్ధాంతమని విమర్శించారు. దశాబ్ధాల పాటు పదవులను అనుభ వించి తానే పదవులను త్యజించానని గొప్పలు చెప్పుకునే కేసీఆర్ ప్రాణత్యాగాలను చేసిన వారిని విస్మరించారని ఆరోపించారు. ప్రజల కోసం నిరంకుశ పాలకులను ఎదురించి పోరాడుతున్న కమ్యూనిస్టుల త్యాగాల ముందు తన త్యాగమెంతాని నిలదీశారు. అధికారం ఎవరబ్బా సొత్తు కాదని, తనది రాచరిక వ్యవస్థనే భ్రమను సీఎం కేసీఆర్ విడనాడనలన్నారు. మాటలు తప్పడం, మార్చే కేసీఆర్ కమ్యూనిస్టులకు హితవు చెప్పే స్థాయాని ప్రశ్నించారు. ప్ర జలు కన్నెర చేసే రోజులు దగ్గర పడ్డాయని. చేస్తున్న తప్పులను సవరించుకోకపోతే కేసీఆర్‌కు ఇదే తొలిమెట్టు అవుతుందని హెచ్చరించారు. కమ్యూనిస్టులకే సీట్లు మాత్రమే రాలేదని. ఎన్నికల్లో ఎడితే టీఆర్‌ఎస్‌కు టీకానే ఉండద నే విషయాన్ని గ్రహించాలని చాడ మండిపడ్డారు.

భూమికి రాయాల్సి వస్తే.. కెసిఆర్ ముక్కు మిగలదు

తెలంగాణకు పట్టిన శనని సిఎంపై జీవన్‌రెడ్డి ఆగ్రహం



గురువారం కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతున్న జీవన్‌రెడ్డి

కరీంనగర్, ఆగస్టు 3, ప్రభాతవార్త ప్రతినిధి: కెసిఆర్ అబద్దాలతో ప్రజలను మోసం చేస్తున్నాడు. చెప్పే అబద్దాలకుచేసే మోసాలకు ముక్కు నేలకు రాయాల్సి వస్తే ముక్కుకూడా మిగలదని ఆయన తెలంగాణకు పట్టిన శని అని సిఎంపై సిఎల్పీ నేత టి.జీవన్‌రెడ్డి విరుచుకుపడ్డారు. గురువారం మధ్యాహ్నం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ బొగ్గు కార్మిక సంఘంలో అంతర్గత విభేదాలు తలెత్తి వారసత్వ ఉద్యోగాలపై కోర్టుకు వెళ్లారని ముఖ్యంగా ప్రకటించిన తర్వాత కెసిఆర్ జాప్యం చేయడంవల్లే ఇదంతా జరిగితే అందుకు కాంగ్రెస్‌ను బాద్యులను చేస్తున్నారని ఆయనేమీ చట్టానికి అతీతులు కారని కెసిఆర్ పిచ్చిపట్టినట్లు మాట్లాడుతున్నారని వివరించారు. ప్రజల మనోభావాలను నిరుద్యోగుల త్యాగాలకు ముగింపు పలకాలనే భావనతో రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దని ఇవాళ నీకు కాంగ్రెస్ పిశాచిలా కనబడుతోందా నీవే రాష్ట్రానికి పట్టిన శని అని నిప్పులు చెరిగారు. న్యాయవ్యవస్థను కించపరిచే విధంగా వ్యవహారిస్తున్నారని రాజ్యాంగంలో శాసనసభ చట్టాలు రూపొందిస్తే పాలనయంత్రాంగం దానిని అమలు చేస్తుంది. అందులో లోపాలను సమీక్షించే అధికారాలు న్యాయస్థానాలకు ఉంటాయని ఇది రాజ్యాంగ ప్రక్రియ. ఏ పౌరుడైనా కోర్టుకు వెళ్లే అధికారం ఉందని సిఎం గుర్తెరిగి మాట్లాడాలన్నారు. ఆయన రాజ్యాంగానికి అతీతుడేమీ కాదని ఉల్లంఘించకుండా పరిపాలన సాగిస్తే ఇబ్బందులు రావన్నారు. సమాజంలో టిఆర్‌ఎస్, కాంగ్రెస్ మాత్రమే లేవు బాధితులెవరైనా కోర్టును ఆశ్రయించే అవకాశం ఉందన్నారు. 2013 చట్టం రూపొందించిన సమయంలో కేంద్రంలో కెసిఆర్ భాగస్వామి కాదా అని ప్రశ్నించారు. మంత్రి హోదాలో ఉన్నప్పటికి తిరిగి 123 జీవో తెరపైకి తెచ్చి కోర్టు అభ్యంతరం తెలిపితే లెంపలేసుకుని నూతన చట్టాన్ని తీసుకువచ్చారని జాప్యం కావడానికి ఎవరని ప్రశ్నించారు. కాళేశ్వరం జాతీయ హోదా కోసం కేంద్రానికి నేటికి డిపిఆర్ సమర్పించలేదు. ఎంతకాలం ప్రజలను మోసం చేస్తావని ప్రాజెక్టులకు అడ్డుపడేది ఎవరని ప్రశ్నించారు. కాళేశ్వరం జాప్యానికి కెసిఆర్ బాద్యుడు కాదా అని ప్రశ్నించారు. ఇసుక అక్రమ రవాణాలో తప్పుచేస్తే శిక్ష ఉండదా... చట్టపరిధిలో శిక్షించే బాద్యత నీదికాదా అని ప్రశ్నించారు. ఆ క్వారీలో ఎవరి బంధువులు ఉన్నారని ప్రశ్నించారు. వాస్తవాలను వక్రీకరించడం కాదు అనేక తప్పిదాలు చేస్తున్నది కెసిఆర్ అంటూ ఆరోపించారు. రాజకీయ జన్మనిచ్చిన కరీంనగర్‌కు ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటులో జాప్యం ఎందుకని ప్రశ్నించారు. నిరుపేద వర్గాలకు వైద్యసేవలందించేందుకు వెంటనే ఏర్పాటుచేయాలని కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో సైతం ఈ అంశాన్ని జోడించారని గుర్తుచేసారు. ఆయన వెంట మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, మాజీ మేయర్ డి.శంకర్, నాయకులు కర్ర రాజశేఖర్, గందె మాదవి, మధు తదితరులు పాల్గొన్నారు.

ఎపి భవన్ కమిషనర్‌గా ప్రవీణ్ బాధ్యతల స్వీకరణ



గురువారం న్యూఢిల్లీలోని ఎపిభవన్ రెసిడెంట్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రవీణ్‌ప్రకాష్

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ రెసిడెంట్ కమిషనర్‌గా ప్రవీణ్ ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. రెసిడెంట్ కమిషనర్ అదనపుబాధ్యతలను నిర్వహిస్తున్న ఎపిభవన్ అడిషనల్ కమిషనర్ డాక్టర్ అర్జా శ్రీకాంత్ నుండి ప్రవీణ్ బాధ్యతను స్వీకరించారు. 1994 బ్యాచ్ అంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెందిన ప్రవీణ్‌ప్రకాష్ 1971వ తేదీన ఉత్తరప్రదేశ్‌లో జన్మించారు. ఐఐటి కాన్పూర్ నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో పట్టభద్రులయ్యారు. 1994లో ఐఎఎస్ ఉత్తీర్ణతసాధించి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించబడ్డారు. 1996లో సహాయకలెక్టర్‌గా కర్నూలులో ఉద్యోగబాధ్యతలుచేపట్టినతదుపరి గిరిజన సంక్షేమశాఖ ప్రాజెక్టు డైరెక్టరుగా పనిచేశారు. అనంతరం గుంటూరు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్లకు కమిషనర్‌గాను, తదుపరి విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల కలెక్టర్‌గాను పనిచేశారు. విశాఖపట్నం కేంద్రంగా ఉన్న 5 జిల్లాలకు చెందిన ఈస్టర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ సిఇఒగా పనిచేశారు. ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టరుగా పనిచేశారు. అలాగే ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు, జాయింట్ సెక్రటరీగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజారోగ్యం, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్‌గా పనిచేశారు. అనంతరం 2013 జనవరిలో కేంద్ర సర్వీసులకు బదిలీ అయ్యి కమ్యూనికేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రికి ప్రైవేటు సెక్రటరీగా, కేంద్ర మానవ వనరుల అభివృద్ధి, ఉన్నత విద్య మంత్రిత్వశాఖలో జాయింట్‌సెక్రటరీగా, కేంద్ర గృహనిర్మాణ, పట్టణాభివృద్ధిసంస్థ మంత్రిత్వశాఖలో జాయింట్ సెక్రటరీగా, స్వచ్ఛ భారత్ మిషన్ నేషనల్ డైరెక్టరుగా పనిచేశారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్కులను పంపిణీ చేసిన హోంమంత్రి నాయిని



గురువారం ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తున్న హోంమంత్రి నాయిని

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: హైదరాబాద్‌లోని ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తెలంగాణ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి ఉచితంగా నోట్ బుక్కులను పంపణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను ప్రతిష్టంగా తయారు చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రైవేటు దీటుగా ప్రభుత్వ పాఠశాలతీరును మార్చేదిశగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు సైతం మంచి విద్యాబుద్దులు నేర్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకుకూడా సిద్ధంగా ఉందన్నారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థులు ఉత్తమ పౌరులుగా తీర్చిద్దిద్దాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పలువురు స్థానిక విద్యాశాఖ అధికారులతో పాటు నేతలు పాల్గొన్నారు.

గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో సర్టిఫికేట్ కోర్సు

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: తెలంగాణ గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో 'లైబ్రరీస్, ఇన్‌ఫర్మేషన్ సైన్స్ 'సర్టిఫికేట్ కోర్సు నిర్వహణ చర్యలు తీసుకుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని గ్రంథాలయశాఖ డైరెక్టర్ రమణకుమార్ తెలిపారు. 5 నెలలపాటు సాగే ఈ కోర్సు ఆగస్టులో మొదలై డిసెంబర్‌లో ముగుస్తుందని చెప్పారు. ఈ కోర్సులను ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థల్లోనే నిర్వహించనున్నట్లు తెలిపా రు. ఇందులో భాగంగానే హైదరాబాద్ జిల్లా కాచిగూడ లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లైబ్రరీస్, దిల్‌సుఖ్‌నగర్‌లోని మెగా థియేటర్ పక్కనున్న నవీన వివేకానంద కాలేజ్ ఆఫ్ లైబ్రరీస్, మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని జ్ఞానసాయి లైబ్రరీ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ సాగుతుందన్నారు. మొత్తం 240 సీట్లు ఉండగా ఇందులో 120 ఇంగ్లీష్ మీడియం కాగా మరో 120 తెలుగు మీడియం సీట్లని తెలిపారు. ప్రతి ఇన్‌స్టిట్యూ ట్‌కు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో 40 సీట్ల చొప్పున కేటాయించారు. దరఖాస్తుదారులు తప్పని సరిగా ఇంటర్మీడియేట్ పాసై ఉండాలన్నారు. మార్కుల మెరిట్ ఆధారం సెలక్షన్లు జరుగుతాయని చెప్పారు. ఇంటర్‌లో ఒకేషనల్ కోర్సులు చేసిన వారు ఇందుకు అర్హులు కాదన్నారు. క్వాలిఫై అయినవారిలో డిగ్రీ చేసినవారికి ఐ, పీజీ చేసినవారికి 10 మార్కులు కలుపుతామని డైరెక్టర్ వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చట్టపరంగా అన్నిరకాల రిజర్వేషన్లు ఇందులో అమలు అవుతాయని చెప్పారు. పోస్టల్ ద్వారా దరఖాస్తు చేసుకునే వారు 9వ తేదీ వరకు దరఖాస్తు ఫారాలను పొందవచ్చని తెలిపారు. అదేరోజు 5 గంటలకు దరఖాస్తులను అందజేయాలన్నారు. పోస్టల్‌ద్వారా దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టల్ స్టాంపులతో అంటించాలని డైరెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వాన్ని, పోలీస్ యంత్రంగాన్ని నడిపిస్తున్నది ఇసుక మాఫియానే

అమాయకులపై పోలీసుల దాష్టీకం కిరాతకం: మురళీధర్‌రావు

వేములవాడ (రాజన్న సిరిసిల్ల), ఆగస్టు 3, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వాన్ని, పోలీస్ యంత్రాగాన్ని నడిపిస్తున్నది ఇసుక మాఫీయే అని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు ఆరోపించారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా సహజ సంపదను దోచుకుంటున్న మాఫీయాకు ప్రభుత్వం అండదండలు అందిస్తుందే తప్ప అక్రమాలను అరికట్టడం లేదని విమర్శించారు. గురువారం నేరెళ్ల ఘటనలో బలైన అమాయక బాధితులను గురువారం ఆయన పట్టణ బిజెపి కార్యాలయంలో పరామర్శించారు. సంఘటనకు సంబంధించిన విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామిక వాతావరణం దెబ్బతింటున్నదనీ, పోలీసుల ఆగడాలు మితీమీరుతునా ్నయని అందుకు సజీవసాక్ష్యం నేరెళ్ల ఘటననే అన్నారు. ఎలాంటి కేసుకు సంబంధం లేని అమాయకులైన దళితులను, బలహీన బడుగువర్గాలను, వ్యవసాయ కూలీలను నాలుగు రోజులుగా పోలీసులు చిత్రహింసలు చేస్తూ థర్డ్ డిగ్రీ ఉపయోగించడం కిరాతకమని, రాజ్యాంగ విరుద్దమన్నారు. ఇలాంటి సంఘటనలకు పాల్పడిన, బాధ్యులైన ఎస్పీ, సిబ్బందిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో రైతులకు బేడీలు వేయడం నిరంకుశ పాలనకు అద్దం పడుతుందని వ్యాఖ్యానించారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని, ఏ గడపైనా తొక్కుతామని స్పష్టం చేశారు. నేరెళ్ల ఘటనపై గవర్నర్, జాతీయ మానవ హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన చెప్పారు. అమాయకులపై పోలీసులు జరిపిన దాష్టికాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెనుకేసుకురావడం శోచనీయమని, అందుకు సిరిసిల్ల నుండి ప్రాతినిథ్యం వహిస్తున్న కీలక మంత్రి అయిన కెటిఆర్ బహిరంగంగా బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమాయకులపై పోలీసులు పెట్టిన చిత్రహింసలు జీవితాంతం ఉంటాయని అందుకు ప్రభుత్వం బాధ్యత వహించి వారికి మెరుగైన వైద్య చికిత్స అందించి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు బిజెపి తన పోరాటాన్ని ఆపదని, తెలంగాణ సమాజంలోని ప్రతి ఇంటికి అమాయలకుపై పోలీసులు చేసిన దాష్టికానికి సంబంధించిన ఫోటోలను పంపించి బంగారు తెలంగాణ ఇదేనా..? ప్రశ్నిస్తామని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, సీనియర్ నాయకులు ఆది శ్రీనివాస్, నాయకులు మల్లిఖార్జున్, బండ మల్లేశం యాదవ్, జంగం రాజేందర్‌తో పాటు తదితరులున్నారు.

వార్త

దేనినైనా అసహ్యించుకోవడం తేలిక. సంస్కరించుకోవడం చాలా కష్టం.
-బర్ట్రండ్ రస్సెల్

'రెపోరేటు' ఆర్థికవృద్ధికి రూటు!

అందరూ ఊహించినట్లుగానే రిజర్వుబ్యాంకు గవర్నర్ ఉర్జిత్‌పటేల్ పావుశాతం వడ్డీరేట్లు తగ్గించి ఆర్థిక వ్యవస్థకు ఊతం ఇస్తున్నామని ప్రకటించారు. దీనివల్ల ప్రైవేటు పెట్టుబడులు ఇబ్బడిముబ్బడిగా వస్తాయని అంచనావేసారు. ఇందుకు కీలకం ముందు రుతుపవనాలు సాధారణస్థాయికంటే ఎక్కువగా దేశవ్యాప్తంగా విస్తరించడం, జిఎస్‌టి అమలు వంటివేకాకుండా రిటైల్, టోకుధరల ద్రవ్యోల్బణం అనుకున్న స్థాయికంటే దిగిరావడంతో మండుతున్న నిత్యావసరాల ధరలు తగ్గుముఖం పట్టాయని అయితే ఉత్పత్తిరంగంలో నెలకొన్న క్షీణత కారణంగా కార్పొరేట్‌రంగానికి ప్రస్తుత తరుణంలో తోడ్పాటు అనివార్యమని ఉత్పత్తి, పారిశ్రామిక రంగంభావిస్తున్న తరుణంలో పావుశాతం వడ్డీరేట్లు కొంత ఊరట ఇచ్చాయనే చెప్పాలి. అయితే ఈప్రభావం క్షేత్రస్థాయికి వెళ్లాలి. రుణలబ్ధిదారులకు ఈ వడ్డీరేట్ల తగ్గింపుప్రభావం చేరితేనే సార్థకత చేకూరుతుంది. గతంలో కూడా బ్యాంకులు అనుసరించిన నిర్లిప్తవైఖరిని దుయ్యబడుతూ అప్పటి గవర్నర్ రఘురామ్‌రాజన్ క్షేత్రస్థాయికి తీసుకెళ్లాల్సిందేనని బ్యాంకర్లను అదిలించారు. అప్పటికి కాని బ్యాంకులు తమ వడ్డీరేట్లలో మార్పులు సవరణలు చేసేందుకు ముందుకురాలేదు. ఇపుడు కూడా అదేపరిస్థితి ఎదురవుతుందని అంచనా. రెపోరేట్లు తగ్గించగానే సాధారణంగా బ్యాంకర్లు ఫిక్సెడ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను తగ్గించేందుకు ఉత్సాహం చూపుతాయి. రుణాలపై వడ్డీరేట్ల విషయానికి వచ్చేసరికి వేచిచూసే ధోరణిఅనుసరిస్తాయి. ఇది జగమెరిగిన సత్యం.

ఇక దీర్ఘకాలిక రుణాలైన గృహరుణ వడ్డీరేట్ల పరంగా చూస్తే స్వల్పకాలానికి బ్యాంకర్లు సాధించుకునే రుణాలపై వడ్డీరేట్లను 6.25శాతంనుంచి 6శాతానికి తగ్గించడమైంది. దీనివల్ల బ్యాంకులకు తక్కువ వడ్డీరేట్లకే నగదు లభ్యత అనేది సులువవుతున్నది. గృహరుణాలు తీసుకునేవారికి ఈప్రయోజనాలను విధిగా బ్యాంకులు బదిలీచేయాలి. కానీ వాస్తవంలో అలా జరగడంలేదు. ఇపుడు బ్యాంకర్లు వడ్డీరేట్లను తగ్గించేందుకు ఎంసిఎల్ఆర్-(మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటు)నుప్రామాణికంగా పరిగణిస్తున్నాయి. కొన్నిబ్యాంకుల్లోఅయితే 8-8.4శాతం మధ్యలో ఉంది. అదే సమయంలో ఈ బ్యాంకులు గృహరుణ వడ్డీరేటును 8.6శాతం వరకూ వసూలుచేస్తాయి. అదే ఎస్‌బిఐలోనే ఎనిమిది శాతంగా ఉంది. వీటిపై అదనంగా 40బేసిస్ పాయింట్లు వసూలు చేస్తారు. దీన్ని బట్టి కస్టమర్లకు ఏమాత్రం ప్రయోజనాలు అందడం లేదని తెలుస్తోంది. ఆర్‌బిఐ ద్రవ్యవిధాన సమీక్ష నిర్ణయాలు, మానిటరీ పాలసీ కమిటీ నిర్ణయాలను అమలుచేయాలంటే నిర్ణయాలు క్షేత్రస్థాయిలో అమలయితేనే సార్థకత చేకూరుతుందని చెప్పవచ్చు. దేశంలో విదేశీ మారకద్రవ్య నిల్వలకు లోటులేదు. గతనెల చివరినాటికి విదేశీ కరెన్సీ నిల్వలు 393 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ప్రస్తుత రేట్ కోతలవల్ల గృహ, వాహన రుణాలు తీసుకున్నవారికి ఆర్‌బిఐ నిర్ణయం తీపికబురులాంటిదే. వాయిదాల భారాన్ని కొంతవరకూ తగ్గించుకోవచ్చు. రానున్న పండుగల సీజన్‌లో బ్యాంకులుఆఫర్లతో ముందుకురావడానికి దోహదం చేస్తుందని విశ్లేషకులు గట్టిగా చెపుతున్నారు. కేంద్ర ప్రభుత్వంపెంచిన భత్యాలకారణంగా ఉద్యోగులకు జరిపే చెల్లింపులతో మళ్లీద్రవ్యోల్బణం పెరుగుతుందన్న వాదన కూడా ఉంది. వ్యవసాయ వేతనాలు, వ్యవసాయ రంగంలో వ్యయాలు, వ్యవసాయానికి బ్యాంకరు రుణాలుఅన్నీ పెరుగుతున్న నేపథ్యంలో ఆహారద్రవ్యోల్బణం ఎలా ఉంటుందోనని అనుమానాలు కూడా లేకపోలేదు. ప్రత్యేకించి 2022నాటికి అందరికీ పక్కాఇళ్లు అన్న ఎన్‌డిఎ ప్రభుత్వ నినాదాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్లేలక్ష్యం కనిపిస్తున్నదన్న భావన వ్యక్తం అవుతున్నది.


ఆర్‌బిఐ ప్రస్తుత సమీక్షలో ఎక్కువభాగం వర్షాలు భారీగా ఉంటాయన్నఅంచనాలతో పంటదిగుబడి పెరుగుతుందని, దీనివల్ల గ్రామీణఆర్థికవ్యవస్థ పుంజుకుంటుందని అంచనావేసింది. గత ఏడాది సాధించిన రికార్డు ఉత్పత్తి లక్ష్యాలు చేరేందుకు వర్షాలు ఊతం ఇస్తాయని భావిస్తోంది. దేశంలో ఇప్పటికే 84శాతం ప్రాంతం సాధారణ స్థాయికంటే అధిక వర్షపాతం నమోదు కావడం వల్ల సాగుబడి పెరిగి దిగుబడులు రావడంవల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుంది. వ్యవసాయరంగానికి తక్కువ వడ్డీరేట్ రుణాలు అందించాల్సిన బాధ్యత బ్యాంకర్లపైనే ఉంటుందని ఆర్‌బిఐ విశ్వసించింది. ఇకపోతేప్రతి ఒక్కరికీ స్థిరనివాసం ఏర్పాటుచేసేలక్ష్యం కొనసాగితేచౌకవడ్డీరేట్లకే ఇళ్లరుణాలు లభించాలి. అలాగే స్తంభించినప్రాజెక్టులకు కార్పొరేట్ రుణపరపతి కూడా అనివార్యం. నిర్మాణరంగం, మౌలికవసరుల రంగాలపై ప్రస్తుతం బ్యాంకర్లు రాని బాకీల భయంతో ఆవైపు కన్నెత్తి చూడటంలేదు. మధ్య చిన్నతరహా పరిశ్రమలు, రిటైల్ రంగాలకే ఎక్కువ ఆసక్తి చూపిస్తున్న తరుణంలో ఆర్‌బిఐ పావుశాతం వడ్డీరేట్ల కోత ఎంతమేర ప్రయోజనం కలిగిస్తుందన్నది క్షేత్రస్థాయికి ఈ తగ్గింపుచేరుకుంటే తప్ప వాస్తవాలు తెలియవు. ఇప్పటికే పారిశ్రామిక సంఘాలు ఈ వడ్డీరేట్ తగ్గింపుపై భిన్నస్వరాలు వ్యక్తంచేస్తున్నాయి. అరశాతం అంటే 50 బేసిస్ పాయింట్లు తగ్గిస్తే సరిపోయేదని కొందరంటున్నారు. ఈ నేపథ్యంలో పావుశాతం కోత కార్పొరేట్లకు ఎంత మాత్రం ప్రయోజనకరం కాబోదని, గుడ్డిలో మెల్ల అన్న చందంగా మాత్రమే ఉంటుందని ఆర్థికవేత్తల అంచనా. ఏది ఎలా ఉన్నా ప్రస్తుత రెపో కుదింపువల్ల రుణాలకు డిమాండ్ పెరుగుతుంది. ఇన్వెస్టర్ల సెంటిమెంట్ కూడా మెరుగుపడి మరిన్ని పెట్టుబడులు వస్తాయి. అంతర్జాతీయ ఇన్వెస్టర్లలో సెంట్రల్ బ్యాంకు వడ్డీరేట్ల నిర్ణయం ధీమాను పెంచగలుగుతుందని చెప్పవచ్చు.

"స్వాతంత్ర్య సమరయోధుల కలలు కొన్ని ఇంకా నెరవేరలేదు. వీటిని సాధించడం మనందరి కర్తవ్యం."



■ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ

"సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, గవర్నర్ కార్యాలయాలు సమాచార హక్కు (స.హ) చట్టం పరిధిలోకి రావు."



■ కేంద్ర సిబ్బంది వ్యవహారాల సహాయ మంత్రి జితేంద్రసింగ్

ప్రాంతీయ పార్టీలను కబళించే రాజ్యాధిపత్యం

జయసూర్య

డెబ్భై సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో, ప్రజాస్వామ్యపాలనా యుతంగా వివిధ రాజకీయపార్టీల పాలనా, ప్రతిపక్ష బాధ్యతలతో దేశం అడుగులు వేస్తోంది. సుమారుగా నాడు అఖండ భారతంలో వుండే 40కోట్ల జనాభా ప్రస్తుత ఇండియాలో 130 కోట్లకు చేరింది. 21వ శతాబ్దంలోని ప్రపంచ సాంకేతిక, ఆర్థిక ఇతర రంగాల స్థితిగతుల ప్రభావం మనదేశాన్ని ఆకట్టుకొంటోంది. స్వాతంత్ర్యానికి పూర్వం, తదనంతరం శతాబ్ది సంవత్సరాల చరిత్ర కలిగిన భారత జాతీయ కాంగ్రెస్ నేడు 37 సంవత్సరాల ఆవిర్భావ చరిత్ర కలిగిన భారతీయ జనతాపార్టీ యుపిఎ, ఎన్‌డిఎ కూటమిగా పాలనాధిపత్యం కోసం పోటీపడుతున్నాయి. భారతీయ జనతాపార్టీ ఎన్‌డిఎ కూటమికి సారథ్యం వహిస్తున్నా దేశ ప్రధానిగా నరేంద్రమోడీ అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ యుపిఎ కూటమికి సారథ్యం వహిస్తున్నా దేశంలోని ఏడు జాతీయ హోదా కలిగిన పార్టీలు, రాష్ట్రాలలోని ఇతర ప్రాంతీయ పార్టీల ప్రాధాన్యత దేశాన్ని నడిపిస్తున్నాయి. ప్రస్తుత దేశ పాలనా బాధ్యతలు నిర్వర్తిస్తున్న భారతీయ జనతాపార్టీ భారత జాతీయ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ అధికార శక్తిగా దేశాన్ని పాలిస్తుందని నాటి జాతి నేతలు ఊహించారని నాడు ఆస్కారం లేదు.

1952 ప్రథమ లోక్‌సభలో 489 సీట్లకు 364 కాంగ్రెస్ స్థానం చేసుకొంది. కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా 16 సీట్లు, ఆ పార్టీకి అనుబంధ పార్టీగా పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంట్‌కు ఏడు సీట్లు, సోషలిస్టు పార్టీకి 12 సీట్లు, ప్రస్తుత బిజెపిగా రూపాంతరం చెందిన భారతీయ జనసంఘ్‌కు మూడు సీట్లులభించాయి. తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కేబినెట్‌లో మంత్రి, శ్యామ ప్రసాద్ ముఖర్జీ ప్రధాని నెహ్రూ పాకిస్థాన్‌తో ఏర్పరచుకొన్న సంబంధ బాంధవ్యాల రాజకీయ వైఖరి నచ్చకపోవడంతో మంత్రిపదవికి రాజీనామా చేసారు. 1950 ఏప్రిల్‌లో రాజీనామా అనంతరం ఆయనే భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులయ్యారు. దాదాపు మూడు దశాబ్దాల కాలంలో ఎన్నో రాజకీయ అనుకూల ప్రతి కూల పరిణామాలు చోటు చేసుకున్నాయి. 1980లో భారతీయ జన సంఘ్, భారతీయ జనతాపార్టీగా ఆవిర్భవించింది. 2014, 16వ లోక్‌సభకు 543 సీట్లలో 282 గెలిచి ప్రథమ కాంగ్రెసేతర పార్టీగా కాంగ్రెస్‌ను మట్టి కరిపించింది.

జాతీయవాదంలో హిందుత్వం

అఖండ భారత్‌గా హిందూ రాజ్యసంస్థాపనను హిందూ మహాసభ, జనసంఘ్ అనుబంధ సంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, ఆర్యసమాజ్, సనాతన ధర్మ సభ వంటి సంస్థలు ప్రాచీన హిందూ వైభవాన్ని దేశంగా ప్రతిష్ఠించాలని అభిలషించాయి. కానీ దేశ విభజన అనివార్య అశనిపాతమైంది. తొలితరం జాతీయ నేతలలో పండిత మదనమోహన మాలావ్యావంటి మహామాన్యులకు హిందూ మహాసభ, ఆర్యసమాజ్ వంటి సంస్థలతో అనుబంధం ఉండేది. హిందూ జాతీయవాదం, భారతజాతీయ కాంగ్రెస్‌సంస్థలో అంతర్భాగంగా 1915 నుంచి ఇంచుమించు 1937 వరకు సాంవత్సరిక సమావేశాలు నిర్వహించేవారు. నాలుగుసార్లు కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉన్న మాలవ్యా హిందూ జాతీయవాదిగా, ఆయన మరణించిన 69 సంవత్సరాల తరువాత ప్రస్తుత మోడీ ప్రభుత్వం భారతరత్న ప్రదానం చేసింది. 1947నుంచి 1977 వరకు జవహర్‌లాల్‌నెహ్రూ నుంచి ఇందిరాగాంధీ ప్రధానిగా కాంగ్రెస్‌పార్టీ ఆధిపత్యం తిరుగులేనిదై దేశాన్ని నడిపించింది. లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్, ద్వితీయ స్వాతంత్ర్య సమరసారధిగా ప్రతిపక్షపార్టీల ఐక్యతతో సారధ్యం వహించి ఆవిర్భవింప చేసిన జనతాపార్టీ ప్రతిపక్షపార్టీలు దేశాధికారం చేపట్టడానికి ఊపిరి అందించింది. సంపూర్ణ విప్లవ లక్ష్యం అదే. చంద్రశేఖర్ ప్రధానిగా ఉండగా అటల్ బిహారీ వాజ్‌పాయ్, లాల్‌కృష్ణ అద్వానీ వంటి జనతా పార్టీనేతలు జనసంఘ్‌లో కూడా సభ్యత్వం కలిగివుండే ద్వంద్వ విధానంపై విమర్శలు వెల్లువెత్తాయి. అదే అదునుగా 1980 ఏప్రిల్ 6న వాజ్‌పాయ్, అద్వానీ, జోషి, మల్హోత్రా, సికందర్‌భక్త్ రామ్ జెత్మలానీ వంటి నేత లెందరో జనతా వదిలి, భారతీయ జనతాపార్టీని ఆవిష్కరింపచేసారు. పార్టీ చీఫ్‌గా అద్వానీ 1990 రామ్ రథయాత్ర పార్టీని జాతీయస్థాయిలో సుప్రతిష్టవంతం చేసింది. శ్యాంప్రసాద్ ముఖర్జీ, దీన్‌దయాల్ ఉపాధ్యాయ, అటల్ బిహారీ వాజ్‌పాయ్, లాల్‌కృష్ణఅద్వానీ, వంటి నేతలు భారతీయ జనసంఘ్, భారతీయ జనతాపార్టీలుగా నాడు, నేడూ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ ప్రతిపక్ష రాజకీయశక్తి ఆవిర్భవించి, మున్ముందు విలసిల్లడానికి బిజెపికి ప్రాణంపోసారు. ఒకప్పటి యువ ప్రతిపక్షనేతగా శేముషీ దురంధరుడైన వాజ్‌పాయ్, బిజెపి తొలి అధ్యక్షుడు, అనంతరం తొలి దేశ ప్రధాని బాధ్యతలు చేపట్టగలగటం భారతీయ ప్రజాస్వామ్య విజయం.

21వ శతాబ్దపు రెండవ దశాబ్దంలో ప్రధాని నరేంద్రమోడీ సారథ్యంలో రాష్ట్రపతిగా రామ్‌నాథ్‌కోవింద్, చరిత్ర మలుపు తిప్పారు. భిన్నత్వంలో ఏకత్వం, భారతజాతి నిర్మాణంలో సాంస్కృతిక, సంప్రదాయ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని ప్రారంభోపన్యాసంలో ప్రకటించడం సమంజసమే. కాని నవభారత నిర్మాతగా, ప్రజాస్వామ్య సోషలిజం నిర్దేశకుడిగా, గుర్తించి భారతదేశ భవిష్యత్తుకు మార్గదర్శకుడైన జవహర్‌లాల్‌నెహ్రూను స్మరించకపోవడం, రామ్‌నాథ్‌కోవింద్‌ను తప్పుపట్టవలసిన పనిలేదు. 17సంవత్సరాలు జవహర్‌లాల్‌నెహ్రూ సుమారు 16సంవత్సరాలు ఇందిరాగాంధీ, మరో ఐదుసంవత్సరాలు రాజీవ్‌గాంధీ, అనంతరం మరో దశాబ్దంపైగా సోనియాపరోక్షపాలన, దశాబ్దాల తరబడి పాతుకుపోయిన కాంగ్రెస్‌పార్టీ వారసత్వ మూలాలను పెకలించడానికి బాధ్యత ప్రస్తుత ప్రధాని నరేంద్రమోడీ భుజస్కంధాలపైఉంది. నాటి జాతినేతలు సర్దార్‌పటేల్, అంబేద్కర్‌లను గుర్తించటమే కాకుండా మహాత్ముణ్ణిసైతం ప్రశంసాయుతమైన ఆరాధనాభావాన్ని ప్రస్తుత ప్రధాని ఆత్మగత రాజనీతి విజ్ఞతతో ప్రదర్శిస్తున్నారు. కాని దేశాధ్యక్షుని బాధ్యత చేపట్టిన కోవింద్, రాజకీయ అభిప్రాయాలకు విభిన్నంగా వ్యవహరించవలసిన హోదాను గుర్తెరిగి ఉండకపోవడం ఆయన వ్యక్తిత్వాన్ని చిన్నతనంగా రాజకీయ విశ్లేషకులు భావించవలసివచ్చింది. కాంగ్రెస్, బిజెపి, బియస్‌పి, ఎన్.సి.పి, సి.పి.ఐ, సి.పి.ఐ.ఎమ్, తృణమూల్ కాంగ్రెస్ ప్రస్తుత జాతీయ హోదా కలిగిన ఏడు రాజకీయ పార్టీలలో కాంగ్రెస్, బిజెపి రెండింటికే కేంద్రాధికారం పొందే అవకాశాలున్నాయి. ప్రాంతీయ పార్టీలను కబళించే స్థాయిలో కాంగ్రెస్ కంటే బిజెపి ముందువరుసలో ప్రధాని మోడీ, పార్టీ అధ్యక్షుడు అమిత్‌షా ఇరువురి సారథ్యం ఏమాత్రం బలహీనంగాఉన్నా ప్రాంతీయపార్టీలను కేంద్రాధికారంలో లొంగదీసుకునే రాజకీయ నీతి స్పష్టమవుతోంది. అదే సంకల్ప యాత్ర పిలుపులో అంతరార్థం. 2022 నాటికి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భం ప్లాటినం వేడుకలు చేయనుంది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రస్తుత రాజకీయ స్థితిగతుల విభజన కారణంగా, కేంద్రాధికారానికి కాల్మొక్కే ధోరణిలో వ్యవహరిస్తున్నాయి.

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

నవజాత శిశువుల దత్తతకు ప్రత్యేక అథారిటీ

రవికాంత్

నవజాత శిశువుల దత్తతకు స్టేట్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నది. ఈ విధానం అమలయితే నవజాత శిశువుల దత్తత ప్రక్రియ పకడ్బందీగా ఉంటుంది. ప్రైవేట్ చైల్డ్‌కేర్ సెంటర్లు పిల్లల దత్తత విషయంలో అక్రమాలకు పాల్పడుతున్నట్టు ఫిర్యాదులు రావ డంతో ప్రభుత్వం స్పందించింది. ఆన్‌లైన్‌లో దత్తత ప్రక్రియకు అనేక ఆటంకాలుఎదురవుతున్నట్టు. దాదాపు20వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్టుప్రభుత్వం దృష్టికివచ్చింది. ఈ సమస్యలను పరిష్కరించాలన్న నిర్ణయానికి ప్రభుత్వంవచ్చింది. దీని కోసం ప్రత్యేకంగా టాస్క్ ఫోర్సును నియమించి చైల్డ్‌కేర్ సెంటర్లలో తనిఖీలు నిర్వహిస్తారు.

పిల్లల దత్తతపై కేంద్ర ప్రభుత్వం మే1న కొత్త నిబంధన అమలులోకితెచ్చింది. దత్తత కోరుకున్నవారికి ఇది ప్రతిబంధకమే. ఇప్పటివరకు ఉన్న నిబంధనల ప్రకారం దత్తత తీసుకోవాలనుకుంటే ఆ తల్లిదండ్రులు 'కేరింగ్' వెబ్‌సైట్ ద్వారా తమపేర్లు నమోదు చేసుకున్నతరువాత తమకు అవకాశం వచ్చే వరకు నిరీక్షించాలి. అవకాశం వచ్చినప్పుడు వారికి ముగ్గురు పిల్లలను చూపిస్తారు. ఆ ముగ్గురిలో ఎవరునచ్చితే వారినే దంపతులు దత్తత తీసుకోవచ్చు. అయితే కొత్త నిబంధనతో ఈ ప్రక్రియ మారింది. ఇక నుంచి ముగ్గురికి బదులు ఒకే ఒక్క చిన్నారిని 'కారా' (పిల్లల దత్తత రీసోర్స్ ఆథారిటీ) సూచిస్తుంది. ఆ బిడ్డనుమాత్రమే తీసుకోవాల్సి ఉంటుంది. ఆ బిడ్డ నచ్చకపోతే 90రోజుల తర్వాత మరోసారి మరో బిడ్డను చూపిస్తారు. ఈ విధంగా 90రోజుల విరామంతో ముగ్గురు బిడ్డలను చూడవచ్చు. ఆ ముగ్గురు నచ్చకుంటే ఆ దంపతులు వెయిటింగ్ లిస్టులో ఆఖరి వరుసలో చేరతారు. ఈ విధంగా ముగ్గురిని చూపించడం, వారిలో ఒక్కరినే ఎంపిక చేసుకోవడం, 90రోజులవ్యవధి ప్రతిసారి పాటించవలసిరావడం ఇలా ఈ దత్తత బిడ్డల ఎంపిక స్వీకార ప్రక్రియలు సుదీర్ఘకాలంసాగే పరిస్థితి ఏర్పడుతోంది. చట్టపరంగా దత్తత పొందాలంటే ఇవన్నీపాటించడానికి సుదీర్ఘకాలంనిరీక్షణ తప్పదేమో!

సంతాన వైఫల్యంతో వేదనపడే వారి సంఖ్య ప్రపంచంలో రానురానూ పెరుగుతోంది. సంతాన సాఫల్యత కేంద్రాల ద్వారా వీరు చేస్తున్న యత్నాలకు హద్దు ఉండడం లేదు. ఆరోగ్య లోపం, ఆలస్యంగా పెళ్లికావడం, ఉద్యోగంలో ఒత్తిడి, ఆహార అలవాట్లు, ఇలా ఎన్నెన్నో కారణాలు సంతాన వైఫల్యానికి దారితీస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో సరోగసీ శరణ్యమవుతోంది. అండకణాలు, వీర్యకణాలతో ఫలధీకరణం చెందిన తరువాత ఆ అండాలను వేరే తల్లి గర్భంలో ప్రవేశపెట్టి సంతానాన్ని పొందడమే 'సరోగసీ'. అంటే అద్దె తల్లుల గర్భాల ద్వారా బిడ్డలను ప్రసవింప చేసే విధానం. ఇది రానురానూ భారీ వాణిజ్యంగా విస్తరించడంతో ప్రభుత్వం కొన్ని నిబంధనలను ప్రవేశపెట్టింది. చట్టపరమైన ఆంక్షలు కూడా విధించింది. చట్టబద్ధంగా పిల్లలను దత్తతతీసుకునే విధానాన్ని ప్రోత్సహించింది. అయినాసరే చట్టం మాటున నిబంధనలను పక్కనపెట్టి పిల్లలను దత్తత తీసుకోవడం విచ్చలవిడిగా సాగుతోంది. పిల్లలను కోరుకునే వారికి పసిబిడ్డలను విక్రయించి లక్షలకు లక్షలు సొమ్ము చేసుకునే 'మాఫియా' ముఠాల ప్రభావం చట్టబద్ధ దత్తతపై విపరీత ప్రభావం చూపిస్తోంది. మరోవైపు కటిక దారిద్ర్యంతో అలమటిస్తున్న కుటుంబాలు తమ పసిబిడ్డలను పెంచి పోషించేశక్తి సామర్థ్యాలు లేక చట్టానికి తెలియకుండా ఎంతో కొంతకు అమ్మడానికి సిద్ధమవుతున్నారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని మహిళా శిశుసంక్షేమ మంత్రిత్వశాఖ చట్టబద్ధతను అమలులోకి తేగలిగింది. ఈ నిబంధనల ప్రకారం నిజంగా పిల్లలు దత్తత కావాలని ఆశపడే దంపతులు మొదట రూ. 6వేలు రిజిస్ట్రేషన్‌చార్జి చెల్లించవలసి వస్తుంది.

పరిశోధన లేకుంటే ప్రగతి సాధ్యమా?

కనుకుల యాదగిరి రెడ్డి

డిగ్రీలు పుచ్చుకుని ఉద్యోగాలకోసం వేటాడటం తప్ప మరింత బాగా చదవాలని, విజ్ఞానం పెంపొందించుకుని పరిశోధనలు సాగించాలని, కొత్త ఆవిష్కరణలతో ఒక మార్పు తీసుకురావాలన్న శ్రద్ధ రానురానూ విద్యార్థుల్లో సన్నగిల్లుతోంది. దీనికి అనుగుణంగా విద్యాసంస్థలు వాణిజ్యసంస్థలుగా రూపాంతరం చెందుతున్నాయి. ప్రభుత్వపరంగా పరిశోధనలకు తగిన ప్రోత్సాహం కూడా ఉండటం లేదు. విశ్వవిద్యాలయాలు పిహెచ్‌డి ప్రవేశాలు కల్పించడంలో దృష్టి కేంద్రీకరించడం లేదన్నది వాస్తవం. ఉస్మానియా యూనివర్శిటీని ఉదాహరణగా తీసుకుంటే గత కొన్నేళ్లుగా ఇక్కడ పరిశోధనలు జరగడం లేదు. ఏటా ప్రవేశాలకు వీలుగా ప్రకటనలు రాకపోయేసరికి విద్యార్థుల్లో కూడా ఉత్సాహం తగ్గిపోతోంది. 2009లో ఒకసారి మళ్లీ 2014లో మరోసారి ప్రకటనలు వచ్చాయి. అంటే ఒక ప్రకటనకు మరో ప్రకటనకు మధ్య ఏడేళ్ల సమయం పట్టిందంటే ఎంత శ్రద్ధ నిర్వాహకుల్లో ఉందో తెలుస్తుంది. ఇంజినీరింగ్ కళాశాలల్లో పిహెచ్‌డి అధ్యాపకులను తప్పనిసరిగా నియమించాలని యూనివర్శిటీ నుంచి ఆదేశాలు వెలువడ్డాయి. అలాగే విద్యార్థుల సంఖ్యకు తగినట్టు పిహెచ్‌డి చేసిన వారి సంఖ్య ఉండాలన్న నిబంధనకూడా నిర్ణయించారు. ఇది యూనివర్శిటీ అనుబంధ కళాశాలలకు అభ్యంతరంగా తయారయింది. చాలా ప్రైవేట్ కాలేజీల్లో అర్హులయిన బోధకులే లేనప్పుడు పిహెచ్‌డి అధ్యాపకులు ఎలా ఉంటారో హాస్యాస్పదం. ఇక విద్యార్థులను పరిశీలిస్తే కానిస్టేబుల్, సెక్యూరిటీ గార్డు ఉద్యోగాలకు కూడా ఉన్నత చదువులు చదువుకున్న విద్యార్థులే పోటీపడుతున్నారు. ఈ కారణాలన్నింటి దృష్ట్యా గత పదేళ్లలో పిహెచ్‌డి చేసిన అభ్యర్థుల సంఖ్య బాగా తగ్గిపోయింది. ఇతర దేశాల కన్నా మనదేశంలో పరిశోధనలకు ఖర్చు చేస్తున్నది చాలా తక్కువ. దీనివల్ల యువతలో దాగి ఉన్న ప్రతిభ వెలికిరాకుండా అణగారిపోతోంది.

పరిశోధనల్లో ప్రగతి సాధించలేమా?

'భవిష్యత్తులో యుద్ధాలు ఆయుధాలతో కాదు. మానవ మెదళ్లతో జరుగుతాయి. ఎవరైతే మేధో నైపుణ్యాలు పెంపొందించుకుంటారో వారే అత్యధిక ప్రయోజనాలు పొంది చివరికి విజేతలుగా నిలుస్తాయి'-అని మాజీ ప్రధాని పివి. నరసింహారావు అన్న మాటలు పదేపదే గుర్తు చేసుకోవడం అవసరం. 1995 నవంబర్ 18న కేరళలోని తిరువనంతపురంలో దేశంలోనే మొదటిసారిగా ఎలక్ట్రానిక్ టెక్నో పార్కును ప్రారంభించిన సందర్భంగా ఈ మాటలు అన్నారు. ఇది ముమ్మాటికి వాస్తవం. మనదేశంలో డిగ్రీ పట్టాలు పుచ్చుకున్న విద్యార్థులు లక్షల్లో ఉన్నారు. కానీ వీరిలో ఎంత మందికి నైపుణ్యం ఉందని పరిశీలిస్తే చాలా తక్కువ శాతం కనిపిస్తారు. దీనికి ఉదాహరణగా 2007లో ఐసిఐసిఐ బ్యాంకు సిబ్బంది నియామకాలను ప్రస్తావించవచ్చు. దరఖాస్తుదారులు సుమారు 7.5 లక్షల మందిలో కేవలం 17,500 మంది నైపుణ్యం ఉన్న యువత మాత్రమే ఎంపికయ్యారు. అలాగే బయోటెక్నాలజీ రంగానికి సంబంధించి నైపుణ్యం లేని యువతే డిగ్రీ పట్టాలు అధికంగా పొందుతున్నారు. మనదేశ సాఫ్ట్‌వేర ,హార్డ్‌వేర్ పరిశ్రమ కూడానైపుణ్యం తక్కువగానే ఉంటోంది. ఇవన్నీ పరిశీలించి 2010-2020 దశాబ్దాన్ని మనదేశం ఆవిష్కరణల దశాబ్దంగా ప్రకటించింది. యువతీయువకులు సైన్స్, టెక్నాలజీరంగంలో ఆసక్తితో పరిశోధనలు సాగించేందుకు వీలుగా 2010లో క్యూరీ (కన్సాలిడేషన్ ఆఫ్ యూనివర్శిటీ రీసెర్చి ఇన్నోవేషన్ అండ్ ఎక్స్‌ప్రెస్) అన్న పేరుతో పథకం ప్రారంభించారు. అయినా నేటి యువత కొద్దిపాటి ధైర్యం కూడా లేక సైన్స్ అండ్ టెక్నాలజీల అభివృద్ధికిపరిశోధనలు చేయడంలో వెనుకాడుతుండడం విచారకం. ముఖ్యంగా మన భారతదేశం యువతలో మార్పు మరింత రావాలి. ఆనాటి యువత కూడా భయపడి ఉంటే ఈ న్యూక్లియర్, స్పేస్ టెక్నాలజీని ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, కెమికల్ అండ్ మెడికల్ టెక్నాలజీపరంగా పురోభివృద్ధి ఉండేదికాదు. ఆనాటి యువత శాస్త్రవేత్తలుగా సాధించిన పరిశోధనల కృషిని గమనిద్దాం. జర్మనీకి చెందిన మార్టిన్ క్లాప్రోత్ 1798 యురేనియం మూలకాన్ని కనుగొన్నాడు. జర్మనీకి చెందిన విల్‌హెల్మ్ కొన్రాడ్ రాంటెజెన్ 1895లో ఎక్సరే కనుగొన్నాడు. ఫ్రాన్స్‌కు చెందిన ఆంటోనీ హెన్రీ బెక్వెరెల్ 1896లో యురేనియం మూలకంలో రేడియో ఏక్టివిటీని కనుగొన్నాడు. పోలాండ్ దేశస్థులు క్యూరీ దంపతులు 1898 డిసెంబర్ 26న రేడియం కనుగొన్నాడు. వీరిద్దరూ హెన్రి బెక్వెరల్‌తో కలిసి నేచురల్ రేడియో యాక్టివిటీని కనుగొన్నందుకు 1903లో ఫిజిక్స్‌లో నోబెల్ బహుమతి పొందగలిగారు. మేరీక్యూరీ తన భర్త చనిపోయినా అధైర్యపడక పరిశోధనలు కొనసాగించి పోలోనియం, థోరియం కనుగొన్నారు. దీని ద్వారా ఆమెకు 1911లో కెమిస్ట్రీలో నోబెల్ బహుమతి లభించింది. ఈ విధంగా ఆమె చిన్న వయస్సులోనే 29 సంవత్సరంలో, అలాగే 44వ సంవత్సరంలో కొత్త మూలకాలను పరిశోధించడం, మరికొన్నిపదార్థాలను ఆవిష్కరించి ఆదర్శమూర్తిగా నిలిచారు. 1932లో బ్రిటన్ శాస్త్రవేత్త జేమ్స్ చార్విక్ న్యూట్రాన్‌లను కనుగొన్నారు. 1934లో మేరీక్యూరీ కుమార్తె ఐరెన్‌క్యూరీ, అల్లుడు ఫ్రెడరిక్ క్యూరీ ఆర్టిఫిషియల్ న్యూక్లియర్ ఐసోటోప్‌లను రూపొందించారు. ఈ విధంగా వీరు ఆర్టిఫిషియల్ రేడియో యాక్టివిటీని కనుగొన్నందుకు 1935లో కెమిస్ట్రీలో నోబెల్ బహుమతి లభించింది. ఎన్రికోఫెర్మి అనే శాస్త్రవేత్త1942 డిసెంబర్ 2న చికాగో యూనివర్శిటీలో న్యూక్లియర్ రియాక్టర్‌ను డిజైన్ చేసి చైన్‌రియాక్షన్‌తో సుమారు 30 నిమిషాలురియాక్టర్‌ను పనిచేయించారు. ఈ సంఘటన న్యూక్లియర్ టెక్నాలజీ అభివృద్ధికి గొప్ప మలుపుగా చరిత్రలో నిలిచింది. ఇలా ఎందరో శాస్త్రవేత్తలు తమ పరిశోధనలతో రేపటి తరానికి ఆదర్శంగా నిలిచారు. నేటి యువత కూడా ధైర్యసాహసాలతో పరిశోధనలు సాగించడానికి ముందడుగు వేయడం అవసరం.

ఇతర దేశాల కన్నా మనదేశంలో పరిశోధనలకు ప్రోత్సాహం చాలా తక్కువ. ఎందరో శాస్త్రవేత్తలు తమ పరిశోధనల ద్వారా కొత్త ఆవిష్కరణలు గతంలో వెలుగులోకి తెచ్చి దేశానికి ఎంతో పేరు సంపాదించి పెట్టారు. కానీ ప్రభుత్వాల నిర్వాకంతో పరిశోధనలకు తగిన ప్రోత్సాహం లభించకుండా పోతోంది. అమెరికాలో 13603174 మంది శాస్త్రవేత్తలు తమ పరిశోధనలకు సంబంధించి 72078 పేటెంట్ హక్కులు పొందగలిగారు. దీనికి 281 బిలియన్ డాలర్లు 2003-04లో అమెరికా వెచ్చించింది. అదే సంవత్సరం చైనాలో 926064 మంది శాస్త్రవేత్తలు 20928 పేటెంట్ హక్కులుపొందారు. 80బిలియన్ డాలర్లుఖర్చయింది. జపాన్‌లో 676207 మంది శాస్త్రవేత్తలు 109610 పేటెంట్ హక్కులు పొందారు. 110 బిలియన్ డాలర్లు ఖర్చుపెట్టారు. రష్యాలో477604 మంది శాస్త్రవేత్తలు 19427 పేటెంట్ హక్కులు పొందారు. 16 బిలియన్ డాలర్లు వెచ్చించారు. ఫ్రాన్సులో 193744మంది శాస్త్రవేత్తలు 9347 పేటెంట్ హక్కులు పొందారు. 34 బిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. దక్షిణ కొరియాలో 151701 మంది శాస్త్రవేత్తలు 52979 పేటెంట్ హక్కులు పొందగలిగారు. 24 బిలియన్ డాలర్లు వెచ్చించారు. భారత్‌లో 129365 శాస్త్రవేత్తలు1087 పేటెంట్ హక్కులు పొందారు. 21.28 బిలియన్ డాలర్లు వెచ్చించారు. దీన్ని బట్టి మన భారతదేశంలో శాస్త్రవేత్తలు పరిశోధనలు, వాటికి వెచ్చిస్తున్న ఆర్థిక అవసరాలు ఏవిధంగా ఉన్నాయో స్పష్టమవుతుంది. పరిశ్రమలకు, విశ్వవిద్యాలయాలకు మధ్య అనుసంధానం, పరిశోధనలపై విద్యార్థి దశ నుంచే ఆసక్తి కొనసాగడం ఎంతో అవసరం. అలా అయితేనే బహుళజాతి కంపెనీలు మనదేశంలో తమ పరిశోధన, అభివృద్ధి (ఆర్‌అండ్‌డి) కేంద్రాలను నెలకొల్పడానికి ముందుకువస్తాయి. 2009 నాటికి సుమారు 110సంస్థలు ఈ విధంగా మనదేశంలో వచ్చాయి. అయితే చైనాతో పోల్చుకుంటే మనం ఎంత కిందిస్థాయిలో ఉన్నామో తెలుస్తుంది. చైనాలో 750 సంస్థలు వచ్చాయి. పేటెంట్స్ (మేధోసంపత్తి హక్కులు) విషయానికి వస్తే 2002లో మనదేశం 9000 పేటెంట్స్ దరఖాస్తులను ధాఖలు చేయగా వాటిలో కేవలం 2000 పేటెంట్స్‌కే అంగీకారం లభించింది. అదే చైనాలో 1,80,000పేటెంట్స్ దరఖాస్తుల్లో ఒక లక్ష పేటెంట్స్ అంగీకారం పొందడం గమనించదగ్గ విషయం.

ఇక శాస్త్ర పరిశోధన పత్రాల విషయంలో 1997-2007 మధ్య అంటే పదేళ్ల కాలంలో భారతదేశంలో పరిశోధన పత్రాల సంఖ్య 11,177నుంచి 19,448కిపెరిగింది. అదేకాలంలో చైనాలో 10,557 నుంచి 53513కు సంఖ్య పెరిగింది. 2001లో మనదేశం 179 పేటెంట్ హక్కులను పొందగా, చైనా 266 పేటెంట్ హక్కులను పొందగలిగింది. జర్మనీ 11,894, జపాన్ 34,891, అమెరికా 98594 పేటెంట్ హక్కులను పొందాయి. ఇక ఆ తరువాత కాలంలో ఈ దేశాలు భారీగా విద్యుత్ ఉత్పత్తితోపాటు ఇతర మౌలిక సదుపాయాలను పెద్దమొత్తంలో ఏర్పాటు చేసుకున్నాయి. విద్యార్థులను, శాస్త్రవేత్తలను ప్రోత్సహించాయి. 2006-07 లో అమెరికా 4,38,576 పేటెంట్ దరఖాస్తులను సమర్పించి 160308 పత్రాలకు ఆమోదం పొందింది జపాన్ 408674 దరఖాస్తుల్లో 1,29,071కి చైనా 210490 దరఖాస్తుల్లో 57786 దరఖాస్తులకు భారత్ 28,882 దరఖాస్తుల్లో 7539 దరఖాస్తులకు ఆమోదం అంటే పేటెంట్ హక్కులను పొందగలిగాయి. ఇవన్నీ గమనించే 2025నాటికి మనదేశం ప్రపంచ శాస్త్రపరిశోధనారంగంలో అగ్రస్థాయికి ఎదగాలన్న లక్ష్యంతో 2011లో సైంటిఫిక్ అడ్వయిజరీ కౌన్సిల్ ఆఫ్ ప్రైమ్ మినిస్టర్‌ను ఏర్పాటు చేసింది. 2011లో మనదేశం వెలువరించిన లక్ష్యాల శ్వేతపత్రాన్ని పరిశీలిస్తే15లక్షల గ్రాడ్యుయేట్లను, మూడు లక్షల పోస్ట్‌గ్రాడ్యుయేట్లను ఏటా మూడువేల పిహెచ్‌డి విద్యార్థులను తయారు చేయాలన్న సంకల్పాన్ని వెల్లడించింది. అయితే 2005-2006లో పిహెచ్‌డికి సంబంధించి సైన్స్ విభాగంలో కేవలం 8420 మంది మాత్రమే పట్టాలు పొందగలిగారు. అదే అమెరికా, చైనాలో మనకన్నా ఎనిమిదిరెట్లు అధికంగా పొందుతున్నారు. ఇక కంప్యూటర్ సైన్స్ విభాగంలో మనదేశంలో కేవలం 25 కంటే అధికంగా పిహెచ్‌డి పట్టాలు పొందలేకపోవడం విచారకరం. 2010లో విడుదలయిన ఒక నివేదికను పరిశీలిస్తే అత్యంత ఆధునిక కంపెనీల జాబితాలో అమెరికాకు చెందిన కంపెనీలు 24, యూరోపియన్ యూనియన్‌కు చెందినవి 11 కంపెనీలు, జపాన్‌కు చెందినవి ఐదు కంపెనీలు, చైనా తైవాన్ కలిపి ఐదు కంపెనీలు, దక్షిణ కొరియాకు చెందిన మూడు కంపెనీలు ఉండగా మన భారత దేశానికి చెందిన కంపెనీలు కేవలం రెండు మాత్రమే ఉన్నాయి. 2010కి సంబంధించి అగ్రస్థాన కంపెనీలు అమెరికాకు చెందినవి 515, జపాన్‌కు చెందినవి 210, కెనడాకు చెందినవి 61, చైనాకు చెందినవి 113 కంపెనీలు ఉండగా, మన భారతదేశానికి చెందినవి కేవలం 56 కంపెనీలే ఉన్నాయి. 2011 ఏప్రిల్ నాటికి చైనా 121 కంపెనీలు, భారత్ 57 కంపెనీలకు పెరిగాయి. ఇక టాప్-100 కంపెనీల్లో మనదేశానికి సంబంధించి ఒక్క కంపెనీ కూడా లేకపోవడం శోచనీయం. చైనాకు ఏడు, జపాన్‌కు నాలుగు కంపెనీలు ఉన్నాయి. అందుకే ఆ దేశాలకు చెందిన ఉత్పాదకరంగం ఎంతో అభివృద్ధి చెంది ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోగలిగాయి. ఉన్నత విద్య, పరిశోధన రంగంలో యువతను ప్రోత్సహిస్తూ ప్రగతి పథంలో నడుస్తున్నాయి.

ప్రజావాక్కు



హరితహారంపై శ్రద్ధ చూపండి

హరితహారం కార్యక్రమాన్ని తెలంగాణ సర్కారుగత మూడేళ్ల నుండి నిర్వహిస్తోంది. దీని కోసం ప్రభుత్వం ప్రచారం కూడా బాగా నిర్వహిస్తోంది. నాటిన మొక్కల్లో కొన్ని మాత్రమే బతికి ఉంటున్నాయి. ప్రభుత్వ ఉపాధ్యాయులను, అంగన్‌వాడి కార్యకర్తలను, ప్రజాప్రతినిధులను కొంత వరకు బాధ్యులను చేసి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. అయితే ఏయే స్థలాల్లో ఎలాంటి మొక్కలు నాటాలి అన్న విషయాన్ని గాలికి వదిలేస్తున్నారు. సంప్రదాయ బద్ధమైన రావి, మర్రి, చింత, మామిడి, విప్ప, అల్లనేరేడులాంటి వృక్షాల జోలికి వెళ్లడం లేదు. పండ్లనిచ్చే నీడనిచ్చే వృక్షాలను ఎంపిక చేస్తున్నారు కాని ఇలాంటి చెట్లను దేవాలయాల్లో, పాఠశాల, కళాశాల ప్రాంగణాల్లో నాటించాలి. భారీవృక్షాలను అటవీ ప్రాంతాల్లో, రోడ్లకిరువైపుల, స్మశానవాటికల్లో నాటించాలి. గుల్‌మోర్ లాంటి సంకరజాతి మొక్కలనే ఎక్కువగా నాటుతున్నారు. ఎక్కువకాలం బతికేమొక్కలను ఎంపిక చేస్తే బాగుంటుంది. హరితహారం నుండి దీర్ఘకాలిక ప్రయోజనాలను రాబట్టాలి. తెలంగాణ రాష్ట్ర వృక్షం జమ్మి మొక్కలను ఎక్కడా నాటడం లేదు. అది మన సంప్రదాయంలో ఉన్నందున వాటిని దేవాలయ ప్రాంగణాల్లో గ్రామ కూడళ్లల్లో నాటించాలి. నేలను శాస్త్రవేత్తల చే పరిశోధనలు చేయించాలి.

● జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

ప్రభుత్వ క్వార్టర్ల తీరు ఇంతేనా?

అమరావతిలో అధికారులకు, ఉద్యోగులకు ప్రభుత్వ క్వార్టర్ల నిర్మాణం చేయడం అభినందించదగ్గదే! అయితే కొన్ని దశాబ్దాల క్రితం ఉద్యోగుల నివాస యోగ్యంగా ఆయా ప్రాంతాల్లో వందలాది క్వార్టర్లు నిర్మించడం జరిగింది. అప్పట్లో మూలవేతనంతో అదనంగా పదిశాతం ఉద్యోగుల వేతనం నుండి అద్దెగా మినహాయింపు చేసేవారు. ఉదా. ఐదువందల మూలవేతనం, పది శాతం అదనంగా పది శాతం వెరసి వెయ్యి రూపాయలు జమయ్యేది. ఇటీవల వేతన సవరణలో మూలవేతనం నలభైవేల పైమాటే. అలాగే ఇంటి అద్దె ఇరవై శాతం అదనం, పదిశాతం వెరసి పన్నెండు వేలు చెల్లించాల్సి రావడంతో ప్రభుత్వ క్వార్టర్ల అద్దె అధికమవటంతో దాదాపు అన్ని ఖాళీగా ఉంటున్నాయి. గుమ్మాలు, కిటికీలు చోరీకి గురవ్వడం, అందులో నివాసం లేకపోవడంతో చెదలు పట్టి పోతున్నాయి. ఎంతో ఖర్చుతో నిర్మించిన ఈ క్వార్టర్లు వృధాగా పోతున్నాయి.

● యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి

మొక్కలు నాటడమే కాదు అడవులు, వనాలు పరిరక్షించాలి. ప్రకృతిని ఆరాధించాలి. నాటిన ప్రతి మొక్కకి ప్రతిరోజూ నీరు అందివ్వాలి. ఎన్ని నాటాము అన్నది ప్రధాన అంశం కాదు. ఎన్ని మొక్కలు అభివృద్ధిపథంలోకి వచ్చాయన్నదే ముఖ్యం. వనం-మనం కార్యక్రమాలు ముమ్మరం చేయాలి. గ్రామ, పట్టణాల్లో పచ్చదనం పర్యావరణ పరిరక్షణ ఉద్యమంలా చేపట్టాలి. అన్ని రంగాల వారు కృషి చేయాలి.

● ఆమంచర్ల ఉష, తిరుపతి

క్రీడాకారులకేనా నజరానాలు?

నజరానాలు ఇవ్వడం సరికాదు. ప్రజల డబ్బు ఇలా ఇవ్వవచ్చా? ఇటీవల అంతర్జాతీయ పోటీల్లో ప్రతిభ చూపిన పి.వి సింధుకి, శ్రీకాంత్‌లకు ఏ.పి ప్రభుత్వం భారీగా నగదు పారితోషికాలను ఇచ్చింది. నచ్చిన చోట ఇంటి స్థలం ఇచ్చారు. వయసు విద్యార్హతలతో సంబంధం లేకుండా ఉన్నత ఉద్యోగాలు ఇస్తున్నారు. బ్యాడ్మింటన్‌కోచ్ గోపీచంద్‌కు కూడా భారీగాఇచ్చారు. ఈ బహుమతులు, ప్రోత్సహకాలు కేవలంక్రీడాకారులకేనా? మిగతా రంగాల్లో నైపుణ్యం చూపిన వారిని ప్రభుత్వం గుర్తించదా? ప్రభుత్వ సొమ్మును ఇలా ఉదారంగా దానం చేయడం సబబేనా? మరోవైపు శంకుస్థాపన పనులు ప్రారంభోత్సవాల సందర్భంగా ప్రభుత్వ నిధులను వృధాగా ఖర్చు చేస్తున్నారు. ఎమ్మెల్యేలకు జీతభత్యాలు పెంచడం వారికి ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందచేయడంతో ప్రభుత్వఖజానాపై భారంపడుతోంది. ఇలాంటి ఖర్చులను నియంత్రించి ప్రజలకు సౌకర్యాలు కల్పించేందుకు పాలకులు దృష్టి పెట్టాలి.

● వులాపు బాలకేశవులు, గిద్దలూరు, ప్రకాశంజిల్లా

ప్రయోజనం లేని ప్రభుత్వ ఆస్పత్రులు

ప్రభుత్వ ఆస్పత్రులలో అరకొర సిబ్బందితో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. డాక్టర్లు చేయాల్సిన పనులు సిబ్బందే చేసేస్తున్నారు. చాలా చోట్ల డాక్టర్లుతక్కువగా ఉన్నారు. ఉన్న డాక్టర్లు సమయానికి రావడం లేదు. వచ్చిన కొంత మందిని మాత్రమే పరీక్షించి తర్వాత వారిని రేపు రమ్మంటున్నారు. ఇలా కాలాన్ని వృధా చేస్తూ రోగుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారు. ఒకవేళ డాక్టర్లు సమయానికి వచ్చినా ఉచితంగా ఇవ్వాల్సిన మందులను ఇవ్వకుండా బయటి నుంచి తెచ్చుకోమనీ చీటీ రాసి ఇస్తున్నారు. ఇది సామాన్య ప్రజలకు భారంగా మారుతుంది. ప్రభుత్వ ఆస్పత్రులు ఉండి కూడా లేనట్లుగా ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సివస్తోంది. ఇక ప్రభుత్వం ఉన్నా ఒకటే లేకున్నా ఒకటే అన్నట్లుగా ప్రజల పరిస్థితి. పాలకులు ఈ విషయంలో తక్షణం స్పందించిచర్యలు తీసుకోవాలి.

● మిస్సుల శివరామకృష్ణ, హైదరాబాద్

ప్రజలపై పన్నుభారం

నిరుపేదల సొంత ఇంటికల నెలవేర్చే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో ఆధునిక టెక్నాలజీ పేరిట రాష్ట్ర ప్రభుత్వం పేదలపై భారం మోపడం ఎంత మాత్రం తగదు. తెలంగాణలో కాంట్రాక్టుల కేటాయింపులో స్థానికులకు ప్రాధాన్యత ఇస్తుండగా ఆంధ్రాలో మాత్రం టెండర్లు విదేశీ కంపెనీలకే కట్టబెడుతున్నారు. ఒక పథకంలో తెలంగాణ ప్రభుత్వం ఇళ్ల నిర్మాణంలో చదరపు అడుగుకురూ.1200 చెల్లిస్తుండగాఆంధ్రాలో రూ.1700 చెల్లించడం ఎంతవరకు సమంజసమో అర్థంకావడం లేదు. బహుళజాతి సంస్థల కోసంటెండరు నిబంధనలనే మార్చేస్తుండడం విడ్డూరం. ఈ విధానం వలన ఇంటిని కొనుగోలు చేసే వారిపై ఆంధ్రాలో లక్ష రూపాయల వరకు అధిక భారం పడుతోంది. తెలంగాణ ప్రభుత్వంరుణాలు తీసుకోనిపేదలపై నయాపైసా భారం పడకుండా చేస్తే ఆంధ్రా ప్రభుత్వం బిల్డ్ అండ్ ట్రాన్స్‌ఫర్ పాలసీ అనుసరిస్తున్న కారణంగా అధిక భారం పేదలపై పడుతోంది.

● సి.ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ బాదన్న దారుణహత్య

మార్నింగ్ వాక్‌కువెళుతుండగా.. దారికాచి వేట కొడవళ్లతో దాడి

కళ్యాణదుర్గం, అగస్టు 3, ప్రభాతవార్త: అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం గోళ్ల గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం నాయకుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, రాష్ట్ర వాల్మీకి పెడరేషన్ డైరెక్టర్ గోళ్ల బాదన్న గురువారం తెల్లవారు జామున మార్నింగ్ వాకింగ్‌కోసం నడుచుకుంటూ వెళుతుండగా దారికాచిన దుండగులు వేటకొడవళ్లతో దాడి చేసి దారుణంగా హత్య చేసారు. ఈ సంఘటన కళ్యాణదుర్గం ప్రాంతంలో తీవ్రసంచలనం సృష్టించింది. తెలుగుదేశం పార్టీలో ఒక మంచి నాయకుడుని కోల్పోయినట్లుగా పార్టీవర్గాల్లో తీవ్ర అవేదనలు వ్యక్తం అవుతున్నాయి. తెలుగుదేశం పార్టీ అవిర్భావం నుండి పార్టీలో కీలకమైన నాయకుడుగా సర్పంచిస్థాయి నుండి అంచలంచెలుగా ఎదిగి తనకంటూ ప్రత్యేకతను చాటిచెప్పుకున్న బిసినేతగా గుర్తింపు ఉంది. అంతేకాకుండా జడ్‌పిటిసిగాను, కళ్యాణదుర్గం మండల పరిషత్ ఉపాధ్యక్షులుగానూ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌గానూ పదవులు నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. కళ్యాణదుర్గం మండలంలోని గోళ్ల గ్రామంలో నివాసం ఉంటున్న బాదన్న గోళ్ల బాదన్నగా ప్రాచుర్యం పొందారు. గ్రామంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా స్పందించే నాయకుడుగానే కాకుండా నియోజకవర్గంలో పార్టీలో కూడా ఏ సమస్య వచ్చినా స్పందించే నాయకుడుగా అయనకు గుర్తింపు ఉంది. ఈ సంఘటనకు సంబందించి స్థానిక సిఐ విలేకరులతో మాట్లాడుతూ హత్య చేయడానికి బలమైన కారణాలు ఏవీ లేకపోయినా గ్రామంలో కొందరితో అయనకు విభేదాలు ఉన్నట్లు తెలిపారు. గ్రామంలోని సోమశేఖర్ అనే వ్యక్తి తాగుడుకు బానిసై అల్లరి చిల్లరగా తిరుగుతుండేవాడని తెలిపారు. సోమశేఖర్ తండ్రి నరసింహప్ప కొడుకు దుర్వసనాలకు ఉన్న 12 ఎకరాల భూమిని హారతి కర్పూరం చేస్తాడని భావించి అ భూమిని తన కూతుళ్లతోపాటు కొడుకు కూతుళ్ల పేరిట పట్టాదారు పాసు పుస్తకాలు చేయిండంలో గోళ్ల బాదన్న సహకరించాడని సోమశేఖర్ కసి పెంచుకున్నట్లు వివరించారు. ఇందులో భాగంగానే బాదన్నను హతమార్చేందుకు కర్నాటకలోని శిరివాలం, తిప్పారెడ్డి పల్లి, కళ్యాణదుర్గం ప్రాంతంలోని ముప్పులకుంట, జక్కిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లోని తన బందువులతో కలసి హత్యకు పథకం రచించాడు. ఇందులో భాగంగా రోజూ ఉదయాన్నే మార్నింగ్ వాకింగ్‌కు వెళ్లే అలవాటు ఉన్న బాదన్న యథావిధిగా గురువారం కూడా తెల్లవారుజామునే వెళుతుండగా దారికాచిన సోమశేఖర్ వర్గీయులు వేటకొడవళ్లతో వెనుకవైపు నుండి దాడిచేసి తల,మెడ, నడుము పైన నరికి పరారీ అయినట్లు తెలిపారు. దీంతో అక్కడికక్కడే కుప్పకూలి పోయారు. ఈ సమాచారం తెలుసుకున్న కుటుంభ సభ్యులు, గ్రామస్థులు కళ్యాణదుర్గం, అనంతపురంలోని అసుపత్రులకు తరలించినా ప్రయోజనం లేకపోయింది. అనంతపురంలోనే పోస్టుమార్టం నిర్వహించి సాయంత్రం గోళ్ల గ్రామానికి తీసుకువచ్చారు. బాదన్నను దారుణంగా హత్య చేసిన సంఘటన సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, రాష్ట్ర గృహనిర్మాణశాఖ మంత్రి కాలువ శ్రీనివాసులు, స్థానిక ఎంఎల్‌ఏ హనుమంతరాయచౌదరిలు బాదన్న మృతదేహాన్ని సందర్శించి ప్రగాఢ సానుబూతిని ప్రకటించారు. అంతేకాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అధికారులు పెద్దఎత్తున గోళ్ల గ్రామానికి తరలిరావడంతో గ్రామమంతా విషాదఛాయలు అలుముకున్నాయి. తెలుగుదేశం పార్టీలో కూడా నైరాశ్యం నెలకొంది.


మృతదేహం వద్ద శ్రద్దాంజలి ఘటిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి - (ఇన్‌సెట్లో) బాదన్న (ఫైల్)


ఢిల్లీలో ఎయు పూర్వవిద్యార్థుల ప్రాంతీయశాఖ


వెంకయ్యనాయుడుతో ఎయు విసి ఆచార్య నాగేశ్వరరావు, ఇతర అధికారులు

విశాఖపట్నం (ఎయు క్యాంపస్), ఆగస్టు 3, ప్రభాతవార్త: ఆంధ్రవిశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థుల సంఘం ప్రాంతీయ శాఖను ఢిల్లీలో ప్రారంభించేందుకు గాను వర్శిటీ ఉన్నతాధికారులు, అలుమ్ని అసోసియేషన్ సభ్యులు గురువారం ఢిల్లీలో సమావేశమయ్యారు. వచ్చేనెలలో పూరి_స్థాయిలో ఢిల్లీ శాఖను ప్రారంభించేందుకు గురువారం నాటి సమావేశంలో చర్చి ంచారు. ఈ సందర్భంగా ఏయూ పూర్వ విద్యార్థి, ఎన్‌డిఏ ఉపరాష్ట్ర అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడు మర్యాద పూర వ్రకంగా కలిసి పూర్వ విద్యార్థుల ప్రాంతీయ శాఖ ఏర్పాటుకు సంబంధించి విషయాలు చర్చించారు. అనంతరం ఏయూ ఉపకులపతి ఆచార్య జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ వెంకయ్యనాయుడు సహా ఏయూ పూర్వ విద్యార్డులు పలువురు దేశం గర్వించదగ్గ ఉన్నత స్థానాలలో నిలవడం గర్వకారణమన్నారు. ఏయూ వీసీగా సేవలందించి, దేశ రాష్ట్రపతిగా పనిచేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. కార్యక్రమంలో ఏయూ ఇంటర్నేషనల్ అఫైర్స్ డీన్ ఆచార్య బి.మోహనవెంకటరామ్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతి లేకుండా గ్లూకోజ్‌ను ప్యాక్‌చేస్తున్న కేంద్రంపై టాస్క్‌ఫోర్సు దాడులు

- బెజవాడలో కలకలం
- నిందితుడు తుకారాంపై కేసు నమోదు
- ఫోరెన్సిక్ సైన్స్ నివేదిక అందిన తర్వాతే నకిలీదా, కాదా? అనేది నిర్ధారణ



నకిలీ గ్లూకోజ్‌ను నింపడానికిపెట్టిన ఖాళీపెట్టె, నకిలీ ఆముదం, తయారీకి ఉపయోగిస్తున్న యంత్రసామాగ్రి

విజయవాడ క్రైం, ఆగస్టు 3, ప్రభాతవార్త: విజయవాడలోని టు టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో,దూది ఫ్యాక్టరీ రోడ్డులో నకిలీ గ్లూకోజ్ తయారీ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. టాస్క్‌ఫోర్సు పోలీసులకు వచ్చిన పక్కా సమాచారం ప్రకారం వారు దాడులు నిర్వహించగా వారికి 27 బస్తాల నకిలీ గ్లూకోజ్ పొడి లభ్యమయింది.ఒక్కొక్క దానిలో 50 కిలోల వరకు గ్లూకోజ్ పొడి ఉంది.వాటిని ప్యాకింగ్ చేయడానికి గాను ఖాళీ గ్లూకోజ్ ప్యాకెట్లను కూడ రెడీగా ఉంచడంతో వాటిని కూడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రముఖ గ్లూకోజ్ కంపెనీల లేబుళ్ళను డూప్లికేట్ చేసి వాటిలో నకిలీ గ్లూకోజ్ పొడిని నింపి ఒరిజినల్ గ్లూకోజ్ కంపెనీల సరుకుగా వినియోగదారులను నమ్మిస్తూ తక్కువ ధరలకే కిరాణా దుకాణాలకు సప్లై చేస్తున్నట్లు టాస్క్‌ఫోర్సు పోలీసులు భావిస్తున్నారు.టాస్క్‌ఫోర్సు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆ ప్రదేశంలో అనుమతి లేకుండా తయారు చేస్తున్న మందులు, కాలం చెల్లిన తేదీతో వున్న మందుల్ని కూడా పెద్ద మొత్తం స్వాధీనం చేసుకున్నారు. ఆముదం కూడా తయారు చేస్తున్నట్లు గుర్తించి ఆ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్సు అధికారులతో పాటు ఆహార భద్రతా అధికారులు కూడా ఈ దాడుల్లో పాల్గొన్నారు. కొంత కాలంగా ఈ కేంద్రాల్లో మందులు, శక్తినిచ్చే పొడర్లు, గ్లూకోజ్, ఆముదం తదితర నకిలీ వస్తువులను తయారుచేసి ఈ వ్యాపారులు నకిలీ దందాలో పెద్ద మొత్తంలో వ్యాపారం నిర్వహిస్తున్నట్లు కనుగొన్నారు. తయారీదారుడైన తాడేపల్లి తుకారంను అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు కేసును టు టౌన్ పోలీసులకు అప్పగించారు. కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని, ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీస్‌కు పరీక్ష నిమిత్తం దొరికిన గ్లూకోజ్ ఫాదరును పంపామని,నివేదిక అందిన తర్వాత చర్యలు తీసుకుంటామని, ప్రస్తుతానికి అనుమతి లేకుండా ఆముదం తయారీ,గ్లూకోజ్‌ను ప్యాకింగ్ చేస్తున్నందుకు గాను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని విజయవాడ,టు టౌన్ సిఐ దుర్గారావు తెలిపారు.ఈ దాడులలో టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శ్రీనివాసరావు,కానిస్టేబుల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ధూళి కమ్ముకుని కలుషితమౌతున్న కృష్ణా జలాలు


నందిగామ, ఆగస్టు 3, ప్రభాతవార్త: నవ్యాంధ్ర రాజధాని అభివృద్ధిసంస్థ(సిఆర్‌డిఏ) పరిధిలోని ప్రధాన ప్రాంతాలకు మంచినీటి అవసరాలను తీర్చే కృష్ణానది కాలుష్యానికి గురవుతుంది. ఈ నదిలో అత్యంత ప్రాణాంతక రసాయనాలు కలుస్తున్నాయి. వ్యవసాయాధారిత మద్యాన్ని తయారుచేసే పరిశ్రమల నుంచి నేరుగా కృష్ణానదిలో పరిశ్రమ వ్యర్థాలను వదిలేస్తున్నారు.దాంతో ప్రాంతంలో అత్యంత ప్రాణాంతక వ్యాధులకు కృష్ణా జలాలు, ఆ నది ఉప జలాలు కారణమవుతున్నాయి. ఈ విషయం బహిరంగమైనా, ఆయా ఫ్యాక్టరీలు ఖచ్చితంగా లిక్కరును తయారిలో ప్రధానంగా ఉపయోగించే రసాయనాన్ని తయారుచేసిన అననంతరం వ్యర్థాలను ఫ్యాక్టరీ పరిధిలోనే ప్రత్యేక యంత్రాలతో ఇంకించి వేయాల్సి ఉంది. నిజానికి ఈ యంత్రాలున్నా, అయ్యే వ్యయం ఇతర కారణాలను దృష్టిలో ఉంచుకుని ఫ్యాక్టరీలు వ్యర్థరసాయనాలను కృష్ణానదిలోకే వదులుతున్నాయి. ఈ పరిస్థితి సిఆర్‌డిఏ పరిధిలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధిచేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించిన నందిగామ, ఆ ప్రాంతాల్లో ఉంది. ఈ ప్రాంతాల్లో ఫ్యాక్టరీ వదిలే వ్యర్థరసాయనాలతోపాటుగా ప్రజలకు ధూళికాలుష్యం పెనుభూతంగా పరిణమించింది. ప్రాణాంతక వ్యాధుల సృష్టికర్తగా మారింది. కాలుష్యం కారణంగా ఈ ప్రాంతంలో అనేకమంది శ్వాసకోశ వ్యాధుల బారిన పడి ప్రాణాలను కోల్పోతున్నారు. తాజాగా కేవలం ధూళి కాలుష్యం, పరిశ్రమలనుంచి వస్తున్న కాలుష్యం కారణంగా భయంకరమైన శ్వాసకోశ కేన్సరుకు గురైన కేసులు అధికమవుతున్నాయి. జాతీయ రహదారిని ఆవరించివున్న నందిగామపై ట్రాఫిక్ రద్దీ అధికంగా వుంది. దీనికి తోడు ఈ ప్రాంతంలో పేరు తారు రోడ్లున్నా అన్నీ మట్టిరోడ్లు కావటం ఇసుక, సిమెంటు లారీలతాకిడి జాతీయ రహదారిపై అధికంగా వుంటే, గ్రామీణ దారుల్లో ఇసుక లారీల జోరు అధికంగా వుంది. వీటిద్వారా తీసుకుని వెళ్ళే ఇసుకపై పరదాలు లేకపోవటం, దాంతో పొగ మాదిరిగా వాహనాలు వచ్చిన ప్రతిసారి లేచే దుమ్ము, దూళి ప్రజల పాలిటిశాపంగా మారింది. ఈ దూళి కాలుష్యం జనానికి తీరని నష్టం చేకూరుస్తుంది. నందిగామ -చందర్లపాడు, రామన్నపేట - చందర్లపాడు, కీసర - గండేపల్లి వయా వీరులపాడు, వేదాద్రి- పెద్దవరం, కాండ్రపాడు - పెద్దవరం, కంచికచర్ల గ్రామాల్లో ఏ ఇళ్ళు చూసినా, ఏ మిద్దె కప్పు, రోడ్లు చూసినా దుమ్ము భారీగా పేరుకునిపోయి దుమ్మ ఉంటోంది. కంకర క్రషింగ్ క్వారీలవలన ఈ ఇబ్బంది ఏర్పడుతుందంటున్నారు. దీంతో శ్వాసకోశ సమస్యలు అధికమవుతున్నాయి. ఇటీవల కాలంలో గ్రామానికి నెలకు సగటున 10 మంది తక్కువగా కాకుండా శ్వాసకోశ సమస్యలతో ఇబ్బందిపడుతున్నారు. దీనికితోడు కాలుష్య నియంత్రణ బోర్డు నుంచి అనుమతులులేకుండానే ఏర్పాటవుతున్న రసాయనిక పరిశ్రమల కాలుష్యం ఇబ్బందికరంగా మారింది. కొన్ని ప్యాక్టరీలకు కాలుష్య నియంత్రణమండలి అనుమతివున్నా నిబంధనలను బేఖాతరుచేస్తూ వీరు కాలుష్యాన్ని వెదజల్లుతున్నారు. మున్నేరు కలుషితమవుతుంది. దీనికి కారణం జాతీయరహదారి అతిసమీపంలో వున్న ఓ వ్యవసాయాధారిత మద్యం తయారీ ఫ్యాక్టరీ కావటం విశేషం. ఈ ఫ్యాక్టరీ కారణంగా కలుషితమైన నీరు ఎగువన ఆరు కిలో మీటర్లులోపలే కృష్ణానదిలో కలుస్తుంది. ఈ విషయమై కంచికచర్ల ప్రాంత గ్రామాల రైతులు ఎన్ని పర్యాయాలు మొంపెట్టుకున్నా, అధికారులు రావటం విచారణ జరపటం, కొద్దిరోజులు పరిస్థితుల్లో మార్పురావటం తరువాత షరామాములే కావటం పరిపాటిగా మారింది. నందిగామ మండల శివారు పెద్దవరంలో నిర్మించిన వ్యవసాయాధారిత మద్యం తయారీ ఫ్యాక్టరీనుంచి వ్యర్థరసాయనాలను రాత్రి సమయాల్లో కృష్ణానదిలో కలిపివేస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనివలన నీరు కలుషితమయి ఇబ్బందిగా మారుతుందంటున్నారు. ఈ ఫ్యాక్టరీకి ఈ తరహాలో నిర్మిస్తున్న ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా నిర్మాణ సమయంలో తాము వ్యతిరేకత వ్యక్తంచేసినా, అందుకు విరుద్ధంగా కాలుష్య నియంత్రణ మండలి అనుమతినిచ్చిందని వారు ఆరోపిస్తున్నారు. మరో పక్కప్రత్యేకించిమరో పక్క కాలుష్యం నియంత్రణమండలి అనుమతి లేకుండానే ఈ ప్రాంతంలో పలు పరిశ్రమలు స్థాపించేందుకు భారీగా భూములు కొనుగోలు చేసారు. ఇక్కడ ప్రస్తుతం కేంద్రమంత్రి సుజనా చౌదరికి చెందిన వ్యాపార సంస్థ టైటానియం ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రయత్నించినా తరువాత విరమించుకుంది. అయితే ఈ పరిస్థితులు ఇలా వుంటే కేవలం దూళికారణంగా ఏర్పడిన కాలుష్యం ప్రభావంతో శ్వాసవ్యాధులకు గురయిన వారి సంఖ్య ఈ ప్రాంతంలో గత మూడు నెలల కాలంలో రామన్నపేట సర్పంచి కన్నెగంటి వెంకటేశ్వరరావుతోసహా 27 వరకు ఉంది. వీరిలో అత్యధికులు నందిగామ మండలం, చందర్లపాడు మండల గ్రామాలకు చెందిన వారే! ఏడు శ్వాసకోశ క్యాన్సర్ వ్యాధులతో బాధపడుతున్నారు. ఈ ప్రాంతంలో దూళి కాలుష్యం సృష్టిస్తున్న ప్రమాదాన్ని గ్రహించి ఇక్కడ ఇసుక క్వారీల నిర్వాహణను, కాలుష్య నియంత్రణ మండలి అనుమతి లేకుండా పరిశ్రమలు అనుమతినివ్వ వద్దని ప్రజలు కోరుతున్నారు.


కలుషితమవుతున్న కృష్ణా జలాలు

శరవేగంగా కియో పరిశ్రమ పనులు

- వచ్చే నెలలో భూమిపూజకు సన్నాహాలు
- రెండవ దశలో 5 వేల ఎకరాల సేకరణకు సన్నాహాలు
- పెనుకొండలోనే కియో పరిశ్రమ ముఖ్యులు మకాం
- భూమి చదును పనుల్లో భారీ అవినీతి జరిగిందని అనుమానాలు

అనంతపురం, ఆగస్టు 3, ప్రభాతవార్త ప్రతినిధి: అనంతపురం జిల్లా పెనుకొండ సమీపంలో 13వేల కోట్లతో ఏర్పాటు చేస్తున్న కియో కార్ల పరిశ్రమకు సంబంధించి భూమి చదును పనులు అత్యంత వేగంగా జరుగుతున్నాయి. రేయింబవళ్లు పనులు నిర్వహిస్తున్నారు. దాదాపు 30 హిటాచీలు, 100-150 టిప్పర్లు భూమి చదును చేసే పనుల్లో పాల్గొంటున్నాయి. కియో పరిశ్రమ ముఖ్యులు కూడా దగ్గరుండి ఈపనులను పర్యవేక్షిస్తున్నారు. జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్, పెనుకొండ ఎమ్మెల్యే బికె పార్థసారథి, తదితర అధికారులు, అనధికారుల పర్యవేక్షణలో పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి భూమి చదును పనులు చురుగ్గా సాగుతున్నాయి. పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి 600 ఎకరాల్లో భూమి చదును పనులు జరుగుతున్నాయి. రెండవ దశలో 5వేల ఎకరాలు సేకరించి పనులు చేపట్టాలని ప్రతిపాదనలు వున్నాయి. పెనుకొండకు 6కిలోమీటర్ల దూరంలో ఎలమంచి, గుట్టూరు, అమ్మవారుపల్లి, దిద్దేబండ, వెంకటగిరి పాళ్యం, ముక్కాజిపల్లి తాండా, గొందిపల్లి తదితర గ్రామాల్లో కియో పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి ఆప్రాంత రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. అదే సమయంలో భూములు కోల్పోయిన వారికే కియో పరిశ్రమలో ఉద్యోగాలు ఇవ్వాలని గట్టిగా కోరుతున్నారు. రెండవ దశలో 5వేల ఎకరాలను సేకరించాలని, పరిశ్రమ ముఖ్యులు యోచిస్తున్నారు. ఇందుకు మాత్రం ఆప్రాంత పల్లెల్లో వ్యతిరేకత వస్తోంది. హంద్రీనీవా సుజల స్రవంతి పథకంలో భాగంగా ఆపరిశ్రమకు సమీపంలో గొల్లపల్లి రిజర్వాయర్ వుంది. ఈఏడాదే గొల్లపల్లి రిజర్వాయర్‌కు నీళ్లు వచ్చాయి. రాబోయే రోజుల్లో గొల్లపల్లి రిజర్వాయర్ మీదుగానే పెనుకొండ, హిందూపురం, మడకశిర తదితర ప్రాంతాలతో పాటు చిత్తూరు జిల్లాకు కూడా హంద్రీనీవా నీళ్లు వెళ్లాల్సి వుంటుంది. ఈపరిస్థితిలో గొల్లపల్లి రిజర్వాయర్ రాబోయే రెండుమూడేళ్లలో నీటితో ఎక్కువ రోజులు కళకళలాడే అవకాశం వుంది. ఈపరిస్థితిలో గొల్లపల్లి రిజర్వాయర్ క్రింద వున్న ఆయకట్టు రైతులు తమ భవిష్యత్ బాగుంటుందని, సాగునీటి క్రింద మంచి పంటలు పండించుకోవచ్చునని ఆప్రాంత రైతుల్లో ఆశ వుంది. అయితే పరిశ్రమ కోసం మరో 5వేల ఎకరాలు సేకరించాలని అధికారులు యోచిస్తుండటంతో ఆప్రాంత రైతులు నిరాశ నిస్పృహల్లో వున్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా ఎకరాకు 10.5 లక్షల రూపాయలు నష్టపరిహారం క్రింద రైతులకు చెల్లిస్తున్నారు. తద్వారా రైతుల్లో సంతోషం వ్యక్తమవుతున్నప్పటికి ఒక్కసారి భూములు అమ్ముకుంటే ప్రతిఏటా ఎలా బ్రతకాలని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈవిషయంలో ప్రభుత్వం, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకుని ఆప్రాంత రైతులకు న్యాయం జరిగే విధంగా ఉద్యోగాలు, ఉపాధి విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.



అనుమానాలెన్నో..

కియో పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి భూమి చదును చేసే విషయంలో భారీ ఎత్తున అవినీతి చోటు చేసుకుందని, నిధులు చేతులు మారాయని ఆరోపణలు వున్నాయి. భూసేకరణలో భాగంగా రైతులకు నష్టపరిహారం క్రింద దాదాపు 65 కోట్లు వెచ్చిస్తే, భూముల చదునుకే 177 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలియవచ్చింది. ఆప్రాంత భూములు చాలా వరకు చదునుగానే వున్నాయి. చదును కోసం అంత మొత్తం అవసరం లేదని, ఈవిషయంలో కియో కార్ల పరిశ్రమ నుండి కొంతమంది ముఖ్యులకు కోట్లాది రూపాయలు నజరానా అందిందని ఆరోపణలు వున్నాయి. భూమి చదును చేసే పనులు ప్రారంభించిన సమయంలో వైకాపా జిల్లా కన్వీనర్ శంకరనారాయణ, సిపిఐ జిల్లా కార్యదర్శి జగదీష్ తదితరులు ఆప్రాంతానికి వెళ్లి భూమి చదును చేసే విషయంలో భారీ అవినీతి చోటు చేసుకుందని, ఆప్రాంత రైతులకు న్యాయం జరిగేవిధంగా ఉద్యోగాల విషయంలో చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. భూమి చదును చేసే విషయంలో మాత్రం ప్రస్తుతం పనులు చురుగ్గా సాగుతున్నాయి. జిల్లా అధికారులతో పాటు స్థానిక అధికారులు కూడా పనులు పర్యవేక్షిస్తున్నారు. 2019 సంవత్సరంలో కియో పరిశ్రమను ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో పనులు వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు, భూమి చదును చేసే పనులు దాదాపు 60శాతం పూర్తి అయినట్లు సమాచారం. వచ్చే నెలలో కియో పరిశ్రమ ఏర్పాటుకు సంబంధించి భూమి పూజ చేయాలని, ఇందుకు సిఎం చంద్రబాబునాయుడు తదితర ముఖ్యులు వచ్చే అవకాశం కనిపిస్తోంది. గురువారం జిల్లా కలెక్టర్ వీరపాండ్యన్ కియో పరిశ్రమ ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పరిశీలించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. సాధ్యమైనంత త్వరగా భూమి చదును చేసే పనులను పూర్తి చేసి కంపెనీకి అప్పగించాలని అధికారులు కృషి చేస్తున్నారు. పెనుకొండ సమీపంలో దిద్దేబండ వద్ద పరిశ్రమలో పనిచేసే ఉద్యోగులు, కార్మికుల కోసం టౌన్‌షిప్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదిస్తున్నారు. టౌన్‌షిప్ నుండి పరిశ్రమ వద్దకు రావాలంటే జాతీయ రహదారి, రైల్వేలైన్ అడ్డం వస్తుంది. ఈపరిస్థితిలో టౌన్‌షిప్ నుండి రైల్వే గేట్, హైవే రోడ్డు మీదుగా పరిశ్రమకు ఫ్లైఓవర్ ఏర్పాటు చేయాలని అధికారులు ప్రతిపాదిస్తున్నారు. దక్షిణ కొరియా దేశానికి సంబంధించిన కియో పరిశ్రమ పెనుకొండ ప్రాంతానికి తరలిరావడం విశేషం. కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలు ఈపరిశ్రమ కోసం గట్టిగా ప్రయత్నించినప్పటికి అంతర్జాతీయ విమానాశ్రయం బెంగళూరు దగ్గరగా వుండటం, భూములు అనువుగా వుండటం, సిఎం చంద్రబాబునాయుడు ఐటికి ప్రాధాన్యత ఇవ్వడం తదితర కారణాల వల్ల అనంతపురం జిల్లాలో పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు కియో యాజమాన్యం ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. కియో కార్ల పరిశ్రమలో 50 సెకెన్లకు ఒక కారు ఉత్పత్తి అవుతుందని సమాచారం. ఇప్పటికే కియో పరిశ్రమకు సంబంధించి దక్షిణ కొరియాకు చెందిన ఉద్యోగులు, ముఖ్యులు ఇక్కడే మకాం వేశారు. పెనుకొండలోని టూరిజం గెస్ట్‌హౌస్‌ను ఆఫీసుగా చేసుకుని కార్యకలాపాలు చేస్తున్నారు. కొంతమంది అనంతపురం, బెంగళూరు నుండి పరిశ్రమ వద్దకు తిరుగుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా కియో పరిశ్రమ ఏర్పాటులో భాగంగా స్థానికులకు ఉద్యోగ, ఉపాధి విషయంలో ప్రభుత్వం, సంస్థ ఏమేరకు చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

జల వనరులకు జీవగడ్డ పోలవరం

పనులపై సంతృప్తి వ్యక్తంచేసిన సిపిఐ రామకృష్ణ, జయప్రకాష్


పోలవరం ప్రాజెక్టు పనులను చూస్తున్న లోక్‌సత్తా జయక్రాష్ నారాయణ , సిపిఐ నారాయణ

పోలవరం, ఆగస్టు 3, ప్రభాతవార్త: పోలవరం ప్రాజెక్టు పనులు తెలుగు రాష్ట్రాలకే కాకుండా దేశంలోని అనేక ప్రాంతాలకు ఎంతో అవసరమని జల వనరుల విభాగంలో పోలవరం ఎంతో ప్రత్యేకతను చాటుకున్నదని సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి కె.నారాయణ అన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులను రామకృష్ణ, లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ వేరువేరుగా పరిశీలించారు. ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు. ఇరిగేషన్ ఎస్.ఇ. రమేష్‌బాబు ప్రాజెక్టు నిర్మాణ వివరాలను అందించారు. వ్యూ పాయింట్‌నుండి జరుగుతున్న పనులను చూపించారు. ఈ సందర్భంగా రామకృష్ణ విలేఖర్లతో మాట్లాడుతూ పోలవరం ప్రస్థావన 1942లో మొదలైందన్నారు. అయితే అప్పటి పరిస్థితులను బట్టి శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం జరిగిందన్నారు. పోలవరం నిర్మాణం పట్ల సిపిఐ ముందునుండి మద్దత్తు ఇస్తూ డిమాండ్ చేసిందన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల ఉభయగోదావరితో పాటు కృష్ణా రాయలసీమ, తెలంగాణా కూడా సస్యశ్యామలం అవుతాయన్నారు. దేగా ప్రభాకర్, నెక్కంటి సుబ్బారావు, బండి వెంకటేశ్వరరావు, విద్యాధరరావు, జల్లేపల్లి వెంకట నరసింహారావు, వేణుగోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఐఎఎస్ అధికారి సోదరి సూర్యకుమారి అదృశ్యం

- పోలీసుల అదుపులో మాజీ ఎమ్మెల్యే కుమారుడు?
- మాచవరం పోలీస్ స్టేషన్లో హైడ్రామా

విజయవాడ క్రైం, ఆగస్టు 3, ప్రభాతవార్త: విజయవాడకు చెందిన కృష్ణాజిల్లా,విస్సన్నపేట పిహెచ్‌సిలో డాక్టర్‌గా పనిచేస్తున్న సూర్యకుమారి నగరంలో అదృశ్యమవటంపై నగరంలో సంచలనం కలిగించింది. ఈ మేరకు ఆమె తల్లిదండ్రులు మాచవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తమ కుమార్తెను మాజీ ఎమ్మెల్యే జయరాజు కుమారుడు మాయ మాటలతో మోసం చేసి అదృశ్యం చేశాడని వారు బాహాటంగానే మీడియా ప్రతినిధులతో పేర్కొంటున్నారు. అదృశ్యమైన డాక్టర్ సూర్యకుమారి సోదరి కర్నాటక రాష్ట్రంలో ఐఎఎస్ అధికారి కాగా ఆమె తండ్రివిజయ్ కుమార్ విజయవాడలో ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే కుమారుడు ఒకవైపు, ఐఎఎస్ అధికారి ఒకవైపు వుండడంతో కేసును లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. అదృశ్యమైన సూర్యకుమారి ఆచూకి కోసం ప్రత్యేక దర్యాప్తు బృందాలను పంపినట్లు మాచవరం సిఐ ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. జూలై 31న సూర్యకుమారి తమ ఇంటికి అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో వచ్చినట్లు మాజీ ఎమ్మెల్యే కుమారుడు విద్యాసాగర్ కుటుంబసభ్యులు బాహాటంగానే మీడియా ప్రతినిధులతో పేర్కొనడం విశేషం. ఈమేరకు సిసి టివిలో పరీక్షించుకోవచ్చుని, విద్యాసాగర్‌ను అదృశ్యమైన సూర్యకుమారి ప్రేమిస్తున్నాని చెపుతుండేదని, ఈ మేరకు విద్యాసాగర్‌కు ఒక ఫోన్ మెస్సేజ్ కూడా వచ్చిందని వారు తెలిపారు. విద్యాసాగర్ భార్య పుష్ప మాట్లాడుతూ తన భర్తకు ఎవరో మహిళతో సంబంధం ఉన్నట్లు అనుమానం వచ్చింది కానీ, ఆ స్త్రీ సూర్యకుమారి అని తెలియదని, గత నెల 31న తమ ఇంటికి వచ్చిందని, పదిహేను నిముషాలపాటు తమ ఇంట్లో గడిపిందని, తన భర్తతో ఏదో మాట్లాడిందని, ఆమె తన ఫోనును తమ ఇంట్లో వదిలేసి వెళ్లగా, తన భర్త ఫోను ఇచ్చి వస్తానని బయటకు వెళ్లాడని, ఇప్పటివరకు ఇంటికి రాలేదని ఆమె మీడియా ప్రతినిథుల ఎదుట వాపోతోంది.

పేదలకు ఉచితంగా అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు

మంత్రి డా. సి.లక్ష్మారెడ్డి

హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 3, ప్రభాతవార్త: అవయవ మార్పిడి అనేది ఎంతో ఖర్చుతో కూడుకొని కేవలం కార్పొరేట్ ఆస్పత్రుల్లోనే ధనికులకు అందుబాటులో ఉండేదని, కానీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకం కిందికి అవయవ మార్పిడి శస్త్రచికిత్సలను తీసుకురావడంతో ప్రభుత్వ ఆస్పత్రులైన ఉస్మానియా, గాంధీ, నిమ్స్‌ల ద్వారా పేదలు కూడా అవయవ మార్పిడి శస్త్రచికిత్సలు ఉచితంతో పొందే అవకాశం కలిగిందని మంత్రి డా. సి.లక్ష్మారెడ్డి అన్నారు. చనిపోయిన వారినుండి సేకరించిన అవయావాల మార్పిడి కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వ 'జీవన్‌ధాన్' కింద అవయవదాతల కుటుంబాల సభ్యులకు సత్కార కార్యక్రమం గురువారం ఉదయం రవీంద్రభారతిలో జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి డా. సి.లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ అవయవదాన విశిష్టతను, ఆవశ్యకతకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అవయవదాన విషయంలో జాతిని మేల్కొలుపుదాం, మనిషికి ప్రాణ దానం చేద్దామని మంత్రి పిలుపునిచ్చారు. ప్రభుత్వం గత మూడేళ్లుగా తగిన చర్యలు, జాగ్రత్తలు, శ్రద్ధవల్ల ఆరోగ్యశాఖ పరిస్థితి చాలా మెరుగుపడిందని చెప్పారు. ప్రభుత్వ ఆస్పత్రులను నవీకరించడంతోపాటు అత్యాధునిక కొత్త పరికరాలు ఏర్పాటు చేయడంతోపాటు ఆస్పత్రుల్లో అన్ని సౌకర్యాలు కలిపిస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఖాళీ పోస్టులను త్వరలో భర్తీచేస్తామని లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజేశ్వర్ తివారి మాట్లాడుతూ అవయవదానం చేసిన వారి కుటుంబాలను ఆదుకోవడం ఎంతో అభినందనీయమని, అదొక స్ఫూర్తిదాయకమైన విషయమన్నారు. 1989లో మొట్టమొదటి కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స జరిగిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. జీవన్‌దాన్ కార్యక్రమం పారదర్శకంగా నిర్వహించేందుకుగాను ఆన్‌లైన్‌లో జరుగుతుందన్నారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగిస్తామన్నారు. అవయవ దానంతో తోటి మనిషికి ప్రాణదానం చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిసిటి జీవన్‌దాన్ కార్యక్రమ ఛైర్మన్, డిఎంఇ డా. కె.రమేష్‌రెడ్డి, ఎపిసిటి జీవన్‌దాన్ కో-ఛైర్మన్, నిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. కె.మనోహర్, డా. జి.వి.ఎస్.మూర్తి, డా. పి.శ్రావణ్‌కుమార్, డా. మనిష సహాయ్, డా. జి.స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 147 మంది అవయవదాతల సభ్యులను అతిథుల చేతులమీదుగా ఘనంగా సత్కరించారు. ఇందులో నిమ్స్ ఆస్పత్రి నుండి ఇద్దరు, ఉస్మానియా ప్రభుత్వ ఆస్పత్రి నుండి అయిదుగురు, జూబ్లీహిల్స్ అపోలో ఆస్పత్రి నుండి 18మంది, అవేర్ గ్లోబల్ ఆస్పత్రి నుండి 27మంది, కేర్ ఆస్పత్రి బంజారాహిల్స్ నుండి ఏడుగురు, నాంపల్లినుండి నలుగురు, కాంటినెంటల్ ఆస్పత్రి నుండి నలుగురు, లకిడీ కాపూల్ గ్లోబల్ ఆస్పత్రి నుండి అయిదుగురు, కామినేని ఆస్పత్రి నుండి అయిదుగురు, కిమ్స్ ఆస్పత్రి నుండి 22మంది, మ్యాక్స్‌క్యూర్ ఆస్పత్రి నుండి ముగ్గురు, సాయివాణి ఆస్పత్రి నుండి ఇద్దరు, యశోద మలక్‌పేట ఆస్పత్రి నుండి 13మంది, సికిందరాబాద్ నుండి 22మంది, సోమాజిగూడ నుండి 9మంది ఉన్నారు. జీవన్‌దాన్ కార్యక్రమం 18 జూన్ 2012న 5 సంవత్సరాల క్రితం ప్రారంభమై జనవరి 2013 డొనేషన్లు ప్రారంభమైనట్లు తెలిపారు. సమీకరణల విషయంలో 2013లో 41, 2014లో 51, 2015లో 89, 2016లో 106, 2017లో ఇప్పటివరకు 85 మొత్తం 372 జీవన్‌దాన్ దాతలున్నారు. 2013 నుండి నేటివరకు అవయవదానం చేసిన అవయవాల్లో కిడ్నీ దాతలు 629, లివర్ 357, గుండె 47, గుండె కవాటాలు 166, కళ్లు 315, ఊపిరితిత్తులు 8, పాక్రియాస్ 7 మొత్తం 1529 అవయవాల దానం జరిగింది. ప్రభుత్వ ఆస్పత్రుల విషయానికొస్తే నిమ్స్‌లో మొత్తం 14మంది దాతలు 104 కిడ్నీలు, 6 లివర్, 4 గుండెలను, ఉస్మానియా ఆస్పత్రిలో 5గురు దాతలు 29 కిడ్నీలు, 6 లివర్, ఒక పాక్రియాస్, గాంధీ ఆస్పత్రిలో ఒక కిడ్నీ, ఒక గుండెను దాతలు దానం చేశారు.



గురువారం హైదరాబాద్‌లో దాతలను సత్కరిస్తున్న డా. మంత్రి లక్ష్మారెడ్డి, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాజేశ్వర్ తివారి రాజేశ్వర్ తివారీ

గాంధీ ఆసుపత్రి ప్రాంగణంలో ఆటోలో గర్భిణి ప్రసవం

సికింద్రాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త: గాంధీ ఆసుపత్రి ప్రాంగణంలో ఆటోలోనే ఓ గర్భిణి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తీ వ్ర మైన పురిటి నొప్పులు రావడంతో వార్డులోకి రాకముందే ప్రసవం జరిగింది. ప్రత్యక్ష సాక్షులు, గర్భిణి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఉష(23), నెహ్రూనాయక్‌లు సికింద్రాబాద్‌లోని అడ్డగుట్టలో నివాసముంటున్నారు. రెండవ సారి గర్భిణి అయిన ఉషకు వచ్చే నెలలో పురడుపుసుకుంటుందని వైద్యులు సమయమిచ్చారు. అయితే గురువారం నాడు హఠాత్తుగా కిందడిపన ఉషకు తీవ్రమైన కడుపు నొప్పి వచ్చింది. కుటుంబ సభ్యులు ఆమెను హుటాహుటిన సమీపంలోని ఓ ప్రైవేటు నర్సింగ్‌హోమ్‌కు తరలించారు. అయితే అక్కడి వైద్యులు ఆమెను పరీక్షించి గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నారు. దీంతో ఉషను ఓ ఆటోలో తీసుకొని గాంధీ ఆసుపత్రికి బయలుదేరారు. ఆసుపత్రి గేటులోనికి ఆటో ప్రవేశిస్తుండగానే నొప్పులు తీవ్రం కావడంతో గట్టిగా అరచింది. ఆసుపత్రి వార్డులోకి తీసుకెళ్లేలోపునే మగ శిశువును ప్రసవించింది. సమాచారం అందిన వెంటనే గాంధీ ఆసుపత్రి గైనకాలజీ వైద్యులు సిబ్బంది అక్కడికి వచ్చి వార్డులో వారిని చేర్పించారు. ఉష, మగ శిశువు క్షేమంగా ఉన్నారని కుటుంబ సభ్యులు తెలిపారు.

గాంధీ ఆసుపత్రిలో పీడియాట్రిక్ డెర్మటాలజీ ఒపి ప్రారంభం

సికింద్రాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త: నానాటికి జీవన విధానంలో వసు_్తన్న మార్పుల వల్ల చిన్నారులకు చర్మవ్యాధులు వస్తున్నాయని డిఎంఈ రమేశ్‌రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలోని ఓపి విభాగంలో గురువారం ఆయన పిడియాట్రిక్ డెర్మటాలజీ విభాగం, ఆపరేషన్ థియోటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక దశలో చర్మవ్యాధులను గుర్తిస్తే నివారణ సాధ్యమౌతుందన్నారు. గాంధీ ఆసుపత్రిలోని డెర్మటాలజీ విభాగం నిపుణులు, సిబ్బంది మెరుగైన వైద్యం అందిస్తున్నారని అన్నారు. అత్యాధునిక వైద ్య పరికరాలతో పాటుగా, లేజర్ చికిత్సను అందుబాటులో ఉంచామని, ప్రతి గురువారం చిన్నారుల డెర్మటాలజీ ఓపి పనిచేస్తుందని ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ నరసింహారావు నేత తెలిపారు. ఇదే విభాగంలో త్వరంలో హెయిర్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌ను కూడా ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందుకు అవసరమైన వైద్య పరికరాలను అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రవన్‌కుమార్, గాంధీ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మంజుల, ప్రభుత్వ వైద్యుల సంఘం అధ్యక్షుడు సిద్దిపేట రమేశ్, కార్యదర్శి భూపేష్ కుమార్‌లు, హెచ్ఓడిలు, ఇతర వైద్యులు పాల్గొన్నారు.

పూల్‌నాయక్ తండాకు ప్రత్యేక వైద్య బృందం

మంత్రి లక్ష్మారెడ్డి ఆదేశం

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: ఆసిఫాబాద్ జిల్లాలోని పూల్‌నాయక్ తండాలో కిడ్నీ వ్యాధులను అధ్యయనం చేసి వెంటనే నియంత్రించడానికి ప్రత్యేక వైద్యబృందాన్ని అక్కడకు పంపాలని మంత్రి లక్ష్మారెడ్డి ఆ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. తండాలో వ్యాధులు ఎందుకు ప్రబలుతున్నాయి ? ఆ సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు వ్యాధి బారిన పడిన వారికి హైదరాబాద్‌లో మంచి అందించాలని చెప్పారు. ఈమేరకు గురువారం ఆసిఫాబాద్ జిల్లా వైద్యాధికారులతో సమీక్ష సందర్భంగా జిల్లా వైద్యాధికారి డా.సుబ్బారాయుడిని పూల్‌నాయక్ తండా సమస్యపై ఆరా తీశారు. అక్కడే కిడ్నీ వ్యాధులు ఎందుకు ప్రబలుతున్నాయని ప్రశ్నించారు. ఆ ప్రాంతంలో నీటి సమస్య ఉందనీ, ఆ కారణంగానే సమస్యలు వస్తున్నట్లు వైద్యాధికారి మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వెంటనే అక్కడి ప్రజలు ఎదుర్కొంటున్న కిడ్నీ సమస్యపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని వైద్య, ఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజేశ్వర్ తివారీ, ఇతర అధికారులను ఆదేశించారు. ఆ నివేదిక ఆధారంగా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ లోగా ఆ తండాలో వ్యాధులతో బాధపడుతున్న బాధితులకు హైదరాబాద్‌లో అత్యుత్తమ వైద్య చికిత్సలు అందజేయాలని ఆదేశించారు.

బిసి బిల్లు సాధనే లక్ష్యం

పార్టీలన్నీ సహకరించాలన్న కృష్ణయ్య

హైదరాబాద్ (విద్యానగర్), అగస్టు 3, ప్రభాతవార్త: బలహీన వర్గాలకు రాజ్యాంగ హక్కులు కల్పించాల్సిన భాధ్యత కేంద్ర ప్రభు త్వానిదేనని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య వ్యాఖ్యానించారు. ఛలో డిల్లి ఆందోళనకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని కోరారు. బిసి యువజన సంఘం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటిల సంయుక్త సమావేశం గురువారం విద్యా నగర్‌లోని బిసి భవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతు జనాభాలో సగబాగమున్న బిసిలకు చట్ట సభల్లో 50 శాతంసీట్లు కేటాయించడంలో అలసత్య మెందుకన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమా వేశాల్లోనే బిసి బిల్లును ఆమోదించి బిసిలకు సరైనా వాటా ఇవ్వాలన్నారు. బిసి కమిషన్‌కు చట్ట బద్దత కల్పించడంతోపాటు బిసిల సంక్షేమం కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎర్ర సత్యా నారాయణ, ర్యాగ రమేష్, గుజ్జ కృష్ణ, వెంకట రమణ, నీల వెంకటేష్, ఫృద్వీ గౌడ్, రవీంద్ర, కోట్ల శ్రీనివాస్, రామలింగం సహ రెండు రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. సమా వేశంలో భాగంగా అంద్రప్రదేశ్ బిసియువజన సంఘం అధ్యక్షుడు కర్రి వేణు మాధవ్ రూపొం దించిన ఛలో ఢిల్లి పోస్టర్లను ఆర్. కృష్ణయ్య విడుదల చేశారు.

మీడియా ప్రతినిధులపై పంజాగుట్ట ఎసిపి దాడి

మహిళా జర్నలిస్ట్‌పై దురుసు ప్రవర్తన

పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

తీవ్రంగా ఖండించిన జర్నలిస్టులు,

జర్నలిస్ట్‌ల సంఘాలు, ప్రజా సంఘాల నేతలు

విచారణకు ఆదేశించిన రాష్ట్ర డిజిపి అనురాగ్‌శర్మ



గురువారం హైదరాబాద్‌లో ఎసిపిపై ఇన్‌స్పెక్టర్‌కు ఫిర్యాదుచేస్తున్న బాధితురాలు రాదిక, టియుడబ్ల్యూజె హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు యోగానంద్, తదితరులు

పంజాగుట్ట, ఆగస్టు 3, ప్రభాతవార్త: విధి నిర్వాహణలో ఉన్న మీడియా ప్రతినిధులపై పంజాగుట్ట ఎసిపి దాడి చేయడాన్ని జర్నలిస్ట్‌ల సంఘాలు తీవ్రంగా ఖండిచాయి. గురువారం ముఖ్యమంత్రి అధికారిక నివాసంవద్ద జరిగిన ఈ సంఘటన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. తమ ఉద్యోగాలను పర్మినెంట్ చెయ్యాలంటూ ఆరోగ్య శాఖలో పనిచేసే కొంతమంది కాంట్రాక్ట్ మహిళా ఉద్యోగులు సీఎం క్యాంప్ ఆఫీస్‌వద్ద ఆందోళనకు దిగారు. ఈ క్రమంలో ఒక మహిళా కాంట్రాక్ట్ ఉద్యోగి కిరోసిన్ డబ్బా తెచ్చుకొని ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించింది. దీంతో అక్కడున్న కొందరు చానెల్ ప్రతినిధులు ఈ సంఘటనను కవర్ చేసేందుకు ప్రయత్నించగా పంజాగుట్ట ఎసిపి వెంకటేశ్వర్లు అసహనంతో మీడియా ప్రతినిధులపై దాడిచేశారు. ఒక మహిళా జర్నలిస్ట్ పట్ల దురుసుగా ప్రవర్తించడమే కాకుండా అమెను అసభ్య పదజాలంతో తిడుతూ చేతులతో తోసివేశారు. అంతేకాకుండా పక్కనే ఉన్న మరో ఇద్దరు చానెల్ ప్రతినిధులను బూతులు తిడుతూ నెట్టివేశారు. ఈ సంఘటనను వీడియోలో చిత్రీకరించిన దృశ్యాలు సామాజికమాద్యామాలలో ప్రత్యక్షమవడంతో యావత్ తెలంగాణ జర్నలిస్ట్‌లు ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి క్రాంతికిరణ్, టీఎస్‌యూ(ఐజేయూ) ప్రధాన కార్యదర్శి విరాహత్ అలీ మీడియాపై దాడిని తీవ్రంగా ఖండించారు. వెంటనే పలు జర్నలిస్ట్‌ల సంఘాల ప్రతినిధులు డీజీపిని కలిసి మీడియా ప్రతినిధులపై దాడికి పాల్పడ్డ ఏసిపి వెంకటేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆ తరువాత టీయూడబ్ల్యూజే హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు యోగానంద్ నేతృత్వంలో ఏసిపి చేతిలో దాడికి గురైన మహిళా మీడియా ప్రతినిధి రాధిక పంజాగుట్ట పోలీసులకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఏసిపి ఒక మహిళనని చూడకుండా అసభ్యంగా దూషిస్తూ తనపై దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దాడికి పాల్పడ్డ ఏసిపిపై కేసు నమోదు చేయాలని కోరారు. మరోవైపు మీడియాపై దాడిపట్ల నిరసన వ్యక్తం చేస్తూ ప్రజా సంఘాల నేత ప్రొఫెసర్ విశ్వేశ్వరరావు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఏసిపిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇది ఇలా ఉండగా మీడియా ప్రతినిదులపై పోలీసుల దాడిని సీఎల్పీ నేత కే.జానారెడ్డి, టీడీఎల్పీ నేత రేవంత్‌రెడ్డి, ఎంఎల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి, విమలక్క, పలు ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించాయి. మరోవైపు జర్నలిస్ట్‌ల ఆందోళనలతో రాష్ట్ర డీజిపి అనురాగ్‌శర్మ జరిగిన సంఘటనపై విచారణ జరపాలని నగర కమీషనర్‌ను ఆదేశించారు. ఈ మేరకు పశ్చిమ మండలం డిసిపి వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఈ సంఘటనపై విచారణ జరపనున్నట్లు కమీషనర్ మహేందర్‌రెడ్డి మీడియాకు తెలిపారు.

కాంగ్రెస్‌పై కెసిఆర్ విమర్శల్లో తప్పలేదు!: ఎంపి బాల్క సుమన్

హైదరాబాద్, ఆగష్టు 3 ప్రభాతవార్త: కాంగ్రెస్‌పై కేసిఆర్ విమర్శల్లో తప్పులేదని ఎంపీ బాల్క సుమన్ అభిప్రాయపడ్డారు. సిఎం అనరాని మాటలు అన్నట్లు కాంగ్రెస్ నాయకులు ఉలిక్కి పడుతున్నారన్నారు. కా ంగ్రెస్ నేతలు సుద్దా పూసలైనట్లు సిఎంపై విమర్శలు చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ప్రాజెక్టులపై కాంగ్రెస్ నేతలు కేసులు వేసింది నిజం కాదా? అని కాంగ్రెస్ నేతలను సుమన్ ప్రశ్నించారు. సింగరేణి ఉదోయగాలను అడ్డుకున్నది నిజం కాద? అని అడిగారు. రేవంత్‌రెడ్డి రాజకీయ ఉన్మాది అని ఆయన ఆరోపించారు.

డ్రగ్స్ కేసును సున్నితంగా పరిష్కరించుకుంటాం

సిఎం కెసిఆర్ సహకరించాలి: ట్విట్టర్‌లో తొలిసారి స్పందించిన పవన్

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాలలో ప్రకంపనలు సృష్టించిన డ్రగ్స్ కేసుపై నటుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తొలి సారిగా స్పందించారు. ఈ కేసును సున్నితంగా పరిష్కరించేందుకు సహకరించాలని సీఎం కేసీఆర్‌ను కోరారు. కేసు విచారణ జరిగిన 10 రోజులు తెలుగు సినిమా పరిశ్రమకు చీకటి రోజులుగా వర్ణిస్తూ ఇండస్ట్రీ పెద్దలు సీఎం కేసీఆర్‌కు రాసిన లేఖను గురువారం ట్విట్టర్‌లో షేర్ చేశారు. ఈమేరకు చలన చిత్ర కూటమి తరఫున మీకు అప్పీల్ చేసుకుంటున్నామని పవన్ ట్వీట్ చేశారు. ఎరవో కొద్దిమంది చేసిన తప్పుకు మొత్తం ఇండ స్ట్రీని బాధ్యులను చేయడం సరికాదనీ, దీని ప్రభా వం ప్రత్యక్షంగా వందలాది మంది, పరోక్షంగా వేలాది మందిపై పడుతుందని పేర్కొన్నారు.

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాలు

హైదరాబాద్, ఆగష్టు 3 ప్రభాతవార్త: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా క్షేత్ర ప్రచార విభాగం హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నాలుగు విశ్వవిద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ప్రాంతీయ కార్యాలయ జాయింట్ డైరక్టర్ ఎం.దేవేంద్ర తెలిపారు. ఆగస్టు 4వ తేది నుంచి 7వ తేది వరకు జరిగే ఈ కార్యక్రమాల్లో చేనేత వస్త్రాల ప్రదర్శన, అమ్మకం, విద్యర్థులకు వివిధ రకాల పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జాతీయ అవార్డు పొందిన వక్తల అభిప్రాయాలు తెలపడం, అదేవిధంగా చిత్రల ప్రదర్శన ఉంటుందన్నారు. శుక్రవారం హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉదయం 10గంటలకు, ఇఫ్లూలో మధ్యాహ్నం 3గంలకు, ఆగస్టు 5న మౌలానా ఆజాద్ జాతీయ ఉర్దూ విశ్వవిద్యాలయంలో ఉదయం 10గంటలకు, కోఠి ఉమెన్స్ కళాశాలలో మధ్యాహ్నా 2గంటలకు చేనేత అవగాహన కార్య క్రమాలు ఉంటాయని తెలిపారు.

మీడియాపై ఎసిపి దౌర్జన్యంపై డిజిపికి ఫిర్యాదు

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: ప్రగతి భవన్ వద్ద కాంట్రాక్టు హెల్త్ సిబ్బంది ఆందోళనను కవర్ చేయడానికి వెళ్లిన మీడియా ప్రతినిధులపై పంజాగుట్ట ఏసీపీ వెంకటేశ్వర్లు దౌర్జన్యం చేయడంపై జర్నలిస్టులు డీజీపీ అనురాగ్‌శర్మకు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన డీజీపీ ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. ఈమేరకు గురువారం టీయూడబ్ల్యూజే, హెచ్‌యూజే నేతలు డీజీపీకి వినతిపత్రం అందజేశారు. తమ విధి నిర్వహణలో భాగంగా కాంట్రాక్టు సిబ్బందిపై దౌర్జన్యానికి దిగడంతో పాటు ఈ ఘటనను కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై పంజాగుట్ట ఏసీపీ దౌర్జన్యానికి దిగాడని ఆరోపించారు. బాధ్యులపై 48 గంటల్లో చర్యలు తీసుకోవాలనీ, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. దీంతో ఈ ఘటనకు సంబంధించి వెంటనే విచారణ నిర్వహించాలనీ, మీడియా ప్రతినిధులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని నగర పోలీస్ కమిషనర్‌ను డీజీపీ ఆదేశించారు.

కమ్యూనిటీ పోలీసింగ్‌ద్వారా ఉద్యోగాల కల్పన: డిజిపి అనురాగ్‌శర్మ



గురువారం హైదరాబాద్‌లో జాబ్‌కనెక్టివ్ వాహనాన్ని ప్రారంభిస్తున్న డిజిపి అనురాగ్‌శర్మ, చిత్రంలో నగర పోలీస్ కమిషనర్ మహేందర్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: నగరంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పోలీస్ శాఖ, టీఎమ్ఐ గ్రూప్ సంయుక్త భాగస్వామ్యంతో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా జాబ్ కనెక్ట్ (ఉద్యోగాల కల్పన వాహనం) విధానంతో నగరంలోని నిరుద్యోగ యువతకు చిన్న తరహా, ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పనకు నగర పోలీస్ శాఖ టీఎమ్ఐ గ్రూప్ ద్వారా శిక్షణ ఇప్పించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని డీజీపి అనురాగ్ శర్మ తెలిపారు. నగరంలో జాబ్‌లెస్ యూత్ ఉండకూడదని దీని మూలంగా వారు క్రైమ్ యాక్టివిటిలో పాల్ ్గనే అవకాశం ఉందని, వీరికిఉపాది కల్పించడం ద్వారా దీనిని తగ్గించ వచ్చని, జాబ్ ఇచ్చేవారిని తీసుకోనే వారిని ఒకే ప్లాట్ మీదకు తీసుకవచ్చేందుకు కృషిచేస్తామని తెలిపారు. యువతభవిత పోలీస్‌చేయుత అనే విదానం ద్వారా ఉద్యోగాల కల్పన వాహనం నగరంలోని అన్నిప్రా ంతాలలో తిరుగుతూ మురికి వాడలలోని నిరుద్యోగయువత వివరాలను రికార్డ్ చేస్తుంది. అయా ఏరియా పరిధిలోని ,డీసిపి, డివిజన్ ఏసిపి ఎస్‌హెచ్ఓ.ల అందరి బాగస్వామ్యంతో ఆయా ఏరియాలలో ఈ వ్యాన్ తిరుగుతు నిరుద్యోగ యువత ఉద్యోగాలు సాదించేందుకు ,దానితో పాటు ఎక్కడెక్కడ ఉద్యోగ అవకాశాలున్నాయో తెలుసుకోని వాటిని స్కిల్‌డెవలప్‌మెంట్‌లో భాగంగా శిక్షణ ఇప్పించి వారు ఉద్యోగాలు సాదించేలా ప్రోత్సాహిస్తారు. ఈ కార్యక్రమంలో నగర పోలీసు కమీషనర్ మహేందర్ రెడ్డి, టీఎమ్ఐ గ్రూప్ చైర్మన్ మురళీధరన్, ఇతరఅధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో 41 శాతానికి పెరిగిన ప్రసవాలు

- ❖ అగ్రస్థానంలో ఆదిలాబాద్, చివరన మేడ్చల్
- ❖ సీజనల్ వ్యాధులను నియంత్రించడంలో సఫలమయ్యాం
- ❖ కెసిఆర్ కిట్లపై మంత్రి లక్ష్మారెడ్డి సమీక్ష

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: కేసీఆర్ కిట్ల పథకంతో ప్రభుత్వ ఆసుపత్రుల దశ మారిపోయింది. ఈ పథకం ప్రారంభానికి ముందు రాష్ట్రంలోని ఏ ప్రభుత్వ ఆసుపత్రిలోనూ ప్రసవాల సంఖ్య పదుల సంఖ్య మించగపోగా ఇప్పుడా సంఖ్య క్రమంగా వందలకు చేరుకుంటో ంది. ఆరు నెలల క్రితం ప్రభుత్వ ఆసుపత్రులలో 30 శాతంగా ఉన్న ప్రసవాల సంఖ్య ప్రస్తుతం 41 శాతానికి పెరిగింది. ఇప్పటి వరకు నమోదైన గణాంకాల ప్రకారం...అత్యధికంగా మారుమూల ఆదిలాబాద్ జిల్లాలో 82 శాతం కాగా, అత్యల్పంగా మేడ్చల్ జిల్లాలో కేవలం 5 శాతం మాత్రమే డెలివరీలు నమోదయ్యాయి. అత్యల్పంగా ప్రసవాలు నమోదైన మేడ్చల్ జిల్లాలో వెంటనే అవసరమైన వసతులు పెంచడంతో పాటు సిబ్బందిని సైతం నియమించనున్నారు. ఈమేరకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సి.లక్ష్మారెడ్డి గురువారం కేసీఆర్ కిట్ల పథకంతో పాటు సీజనల్ వ్యాధులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. వచ్చే ఐదారు నెలల్లో 50 శాతం లక్ష్యాన్ని సాధించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాలు గణనీయంగా పెరగడంతో పాటు ఈ ఏడాది సీజనల్ వ్యాధులు అదుపులో ఉండటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. 2017 జనవరిలో 33 శాతంగా ఉన్న ప్రసవాలు ఫిబ్రవరిలో 30 శాతంగా, మార్చిలో 35 శాతంగా, ఏప్రిల్ 39 శాతంగా, మేలో 40 శాతంగా, జూన్‌లో 41 శాతంగా నమోదయ్యాయన్నారు. కేసీఆర్ కిట్ల పథకం ప్రజల్లోకి బాగా వెళ్లిందనీ, ప్రభుత్వ దవాఖానాల్లోనే ప్రసవాలు చేయించుకోవడానికి ప్రజలు మొగ్గు చూపుతున్నారని మంత్రి పేర్కొన్నారు. అయితే, రాష్ర ంలో జరుగుతున్న మొత్తం ప్రసవాలలో కనీసం 50 శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరగాలన్నది సీఎం కేసీఆర్ ఆకాంక్ష అనీ, సగటు 50 శాతానికి తక్కువ కాకుండా ఒక్కో దవాఖానా తప్పనిసరిగా నూటికి నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల శాతం జిల్లాల వారీగా తీసుకుంటే ఆదిలాబాద్‌లో 82 శాతం, హైదరాబాద్‌లో 78 శాతం, వరంగల్ అర్బన్‌లో 76 శాతం, మహబూబ్‌నగర్‌లో 58 శాతంగా నమోదైందని వెల్లడించారు. ఇక అత్యల్పంగా కొత్తగా ఏర్పడ్డ మేడ్చల్ జిల్లాలో కేవలం 5 శాతం ప్రసవాలు మాత్రమే నమోదయ్యాయనీ, ఈ పరిస్థితిలో మార్పు రావాలని ఆ జిల్లా అధికారులను ఆదేశించారు. మరోవైపు. సీజనల్ వ్యాధులపై కూడా మంత్రి సమీక్ష నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది సీజనల్ వ్యాధులు అదుపులో ఉండటం, వీటి కారణంగా మరణాలు సంభవించకపోవడం మంచి పరిణామమన్నారు. ముందుగా చేపట్టిన చర్యలతో పాటు ఏజెన్సీ ప్రాంతాలున్న 11 జిల్లాల కలెక్టర్లు, జిల్లా వైద్యశాఖాధికారులతో నిర్వహించిన సమీక్షల కారణంగా ఈ ఫలితాలు వచ్చాయన్నారు. ఈ సమీక్షలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజేశ్వర్ తివారీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వాకాటి కరుణ పాల్గొన్నారు.

బిసి బిల్లుకు రాజ్యాంగ హక్కులు కల్పించాలి

కేంద్రంలో ప్రత్యేక బిసి మంత్రిత్వ శాఖ ఉండాలి: మంత్రి జోగు రామన్న

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వ బీసీ విల్లుకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా మద్దతునిస్తుందని బిసి సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. గురువారం మంత్రి తన నివాసంలో తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఛలో ఢిల్లీ కార్యక్రమ వాల్ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర బీసీ కమిషన్ బిల్లుకు రాజ్యాంగ హక్కును కల్పించాలని ఆయన ప్రధానిని కోరారు. బిసి బిల్లుకు ముఖ్యమంత్రి కెసిఆర్ సంపూర్ణ మద్దతు ప్రకటించిన విషయాన్ని ఆయనీ సందర్భంగా గుర్తు చేశారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోడీని ప్రత్యేకంగా కలిసి మద్దతు విషయాన్ని తెలిపారనా న్నరు. కేంద్ర బీసీ కమిషన్ బిల్లుకు రాజ్యాంగ హక్కులు కల్పించడం వల్ల బీసీలకు రావాల్సిన ప్రయోజనాలు, రిజర్వేషన్లు, బీసీ ఉద్యోగులకు పోస్టింగ్స్‌లో ఒక హక్కుగా సంపూర్ణంగా అమలు జరుగుతుందన్నారు. రాష్ట్రంలో లాగా కేంద్రంలోనూ బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఉండాలని ఆయనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న 119 పూలే బీసీ గురుకుల పాఠశాలలకు, సన్నబియ్యం, విదేశీ విద్యానిధి, సంక్షేమ హాస్టళ్ళు, గురుకుల పాఠశాలల భవనాల నిర్మాణాలకు కేంద్రం గ్రాంటు మంజూరు చేయాలని మంత్రి కోరారు. చట్ట సభల్లో బీసీలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, బీసీ నాయకులు బిక్షపతి, దుర్గయ్య గౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్, విక్రంగౌడ్, కాలేరు నవీన్, జాజుల లింగం, ఈడిగ శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిభవన్ ముందు జర్నలిస్టులపై దాడిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి: బిజెపి నేత కృష్ణసాగర్

హైదరాబాద్, ఆగష్టు 3 ప్రభాతవార్త: ప్రగతిభవన్ ముందు జర్నలిస్ట్‌లపై పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బిజెపి అధికార ప్రతినిధి కృష్ణాసాగర్‌రావు పేర్కొన్నారు. వెంటనే ఏసిపిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీతో ఏకాంతంగా మాట్లాడిన విషయాలను కేసిఆర్ మీడియాకు చెప్పడ సరికాదన్నారు. మోడీ ఎప్పుడు ముస్లీం రిజర్వేషన్లకు వ్యతిరేకమేనని ఆయన తెలిపారు. రాజకీయ లబ్ది కోసం ప్రధాని మాటలను కేసిఆర్ వక్రీకరించారని దుయ్యబట్టారు. కేసిఆర్ పాలనలో దళితులు బోర్డుటు పెట్టుకోవాలా? అని ఆయన ప్రశ్నించారు. కేసిఆర్ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని కృష్ణాసాగర్‌రావు విమర్శించారు.

8న నాయీబ్రాహ్మణ యంత్ర పరికరాల ప్రదర్శన

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర నాయిబ్రహ్మణ సహకార సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో ఆగష్టు 8న ఆధునిక హేర్ స్టైల్స్, బ్యూటీషియన్ యంత్రాల ప్రదర్శన, డెమో నిర్వహిస్తున్నారు. బేగంపేట ప్యాలెస్ లో ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 4 గం.ల వరకు ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు సమాఖ్య నాయకులు వెల్లడించారు. ఈ ప్రదర్శనలో 5 నుండి 10 మంది పూర్తి సుశిక్షితులైన టెక్నీషియన్స్‌తో సెమినార్ ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను బిసి సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ ప్రారంభించనున్నారు. ఈ ప్రదర్శనకు రాష్ట్రంలోని ఒక్కో జిల్లా నుండి వృత్తి నూపుణ్యత గల 20 మందిని, హైదరాబాద్ జిల్లా నుండి 100 మందిని పంపవలసిందిగా బిసి అభివృద్ధి అధికారులను కోరినట్లు వివరించారు. రాష్ట్రంలోని 31 జిల్లాల నుంచి వెనుకబడిన తరగతులు అధికారులందరిని తప్పనిసరిగా హాజరుకావాల్సిందిగా కోరారు.

సకల సంపత్కరం వరలక్ష్మీవ్రతం

ఈ వ్రతాన్ని నిత్య సుమంగళిగా ఉండాలని కోరుతూ పుణ్యస్త్రీలు జరుపుకొంటారు. భర్త ఆరోగ్యంగా, ఆనందంగా జీవితాంతం అష్టైశ్వర్యాలతో తులతూగుతూ ఉండాలని స్త్రీలు కోరుకుంటారు. మెలిమి గుణాల, శోభ, కళ, సంపద, ఉత్సాహం, ఆనందం, శాంతం, సామరస్యం..ఈ శుభగుణాలకు సాకారమే శ్రీలక్ష్మి. ఈ శుభగుణాలే ప్రతివారూ ఆశించేవి. అందుకే లక్ష్మి ఆరాధన. శుద్ధ సత్య స్వరూపంతో భాసించే జగజ్జనని శ్రీలక్ష్మి. ఈ శుభగుణాలే ప్రతివారూ ఆశించేవి. అందుకే లక్ష్మి ఆరాధన. ఈ వరలక్ష్మి వ్రతం రోజున వేకవనే లేచి ఇంటిని శుభ్రపరచి, గుమ్మాలకు మామిడి ఆకుతోరణాలను కట్టి స్నానాదులను ముగించి, కొత్త వస్త్రాలను ధరించి, పుష్పాక్షతలచే దేవిని పూజిస్తారు. లక్ష్మిదేవిని పూజకు స్థాపించే ప్రదేశంలో పిండితో నేలపై గోమాత పాదాలు పద్మాన్ని వేస్తారు. బంగారు, వెండి లేదా ఏదైనా లోహపు కలశానికి పసుపురాసి, గంధం పూసి, ఆపై కుంకమబొట్టు పెడతారు. కలశాన్ని నీటితో నింపి, దానిలో మామిడి ఆకులు, అక్షింతలు ఉంచి, పైన కొబ్బరికాయను పెట్టి పిండితో వేసిన పద్మంలో కొత్త రవికెల గుడ్డను పరచి, బియ్యం పోసి దానిపై కలశాన్ని స్థాపిస్తారు. కొందరు వరలక్ష్మి దేవిని కొబ్బరికాయకు పసుపు రాసి, పిండితో ముక్కు చెవులను, కాటుకతో కళ్లను దిద్ది, బొట్టుపెట్టి కలశంలో దేవి విగ్రహాన్ని స్థాపిస్తారు. ఈ విగ్రహాన్ని బంగారు, వెండి ఆభరణాలతో అలంకరిస్తారు. అలాగే మరి కొందరు కొబ్బరి కాయకు బంగారు లేదా వెండి ముఖాన్ని అమర్చి శుభ్రమైన పూవులతో, ఆభరణాలతో దేవిని అలంకరిస్తారు. ముందుగా విఘ్ననాయకుడైన వినాయకుని పూజించి తరువాత వరలక్ష్మిదేవిని ఆహ్వానించి సకలోపచారాలతో పూజిస్తారు. తొమ్మిది పోసలు వేసి, తొమ్మిది గ్రంధులతో కూడిన తోరాన్ని దేవికి సమర్పించి, ఆ దేవి రక్షాబంధనంగా దక్షిణహస్తానికి కట్టుకుంటారు. లక్ష్మీ అష్టోత్తర శతనామాలతో దేవిని పూజించి, తొమ్మిది పిండివంటలతో మహానైవేద్యాన్ని సమర్పించి, షడ్రసోపేతాలతో భుజిస్తారు. ముత్తైదువులకు తాంబూలాదులు సమర్పించి వారి దీవెనలను అందుకుంటారు. మంగళ హారతిగీతాలను పాడి వరలక్ష్మి కృపను కోరకుంటారు.

వర్షాకాల వైభవంలో శ్రావణమాసం పవిత్రమైన దేవపూజలకు తరుణం. శ్రావణమాసం శుక్లపక్షంలో పున్నమికి ముందు వచ్చే శుక్రవారాన్ని వరలక్ష్మి వ్రతంగా జరుపుకోవడం ఒక ఆచారంగా వస్తోంది. ఇది ఒక ఆచారమే కాదు దీనివెనుక ఎన్నో పురాణ కథలు మనకు కన్పిస్తాయి. ఈ వరలక్ష్మి వ్రతం రోజున ముఖ్యంగా మహావిష్ణువు భార్య అయిన లక్ష్మిదేవిని సర్వమంగళ సంప్రాప్తి కోసమేకాక, పుత్రపౌత్రాదులను, ఆరోగ్య ఐశ్వర్యాలను కలిగించమని ప్రార్థిస్తూ పూజిస్తాం.







పార్వతీదేవి పరమేశ్వరునకు నమస్కరించి, 'దేవా! లోకంబున స్త్రీలు ఏ వ్రతం చేసిన సర్వసౌభాగ్యంబులను, పుత్ర పౌత్రాదులను కలిగి సుఖంబుగ ఉందురో అట్టి వ్రతంబు నాకు తెలియజేయుము' అని పరమేశ్వరుడు 'ఓ మనోహారీ! స్త్రీలకు పుత్రపౌత్రాది సంపత్తులు కలుగజేసేడి వరలక్ష్మి వ్రతం ఒక్కటి కలదు. ఆ వ్రతాన్ని శ్రావణ మాస శుక్లపక్ష పూర్ణిమకు ముందుగ వచ్చే శుక్రవారం చేయాలి. ఈ సందర్భంలో ఆ మహాశివుడు పార్వతీదేవికి చారుమతీదేవి కథను వివరించాడు. మగదదేశంలో కుండినంబను ఓ పట్టణం ఉంది. పట్టణం బంగారు ప్రాకారంబు తోడను, బంగారు గోడలు గల ఇండ్లతో కలిగి ఉంది. ఆ పట్టణంనందు చారుమతియను ఒక స్త్రీ కలదు. ఆ వనితామణి ప్రతిదినం ఉషఃకాలంబున మేల్కొని స్నానం చేసి పెద్దలకు అనేక విధాలైన ఉపచారం చేసి, ఇంటి పనులను చేసుకొని, మితంగా, ప్రియంగా ఉండేది. ఇలా వుండగా ఆమె యందు మహాలక్ష్మికి అనుగ్రహం కలిగింది. ఒకరోజు స్వప్నంలో ప్రత్యక్షమై ఓ చారుమతీ! నేను వరలక్ష్మీదేవిని, నీయందు నాకు అనుగ్రహం కలిగి ప్రత్యక్షమైతిని. శ్రావణ శుక్లపక్షపూర్ణిమకు ముందుగా వచ్చే శుక్రవారం నన్ను పూజించిన నీవు కోరిన వరాలను ఇస్తాను అని తెలిపింది. చారుమతీదేవి స్వప్నంలోనే వరలక్ష్మీదేవికి ప్రదక్షిణ నమస్కారం చేసి, అనేక విధాలైన స్తోత్రాలు చేసి, 'ఓ జగజ్జననీ! నీ కటాక్షంబు కలిగినవి జనులు ధన్యులుగాను విద్యాంసులుగాను, సకల సంపన్నులుగాను అవుతారు. చారుమతి ఆ క్షణంలోనే నిద్ర మేల్కొని ఇంట్లో నాలుగు పక్కల చూసి వరలక్ష్మిని గానక ఓహో! నేను కలగంటి ననుకొని భావించి ఆ స్వప్న వృత్తాంతం భర్తకు, మామగారు మొదలైన వాళ్లకు చెప్పింది. ఆ తరువాత శ్రావణ శుక్లపక్షపూర్ణిమకు ముందుగా వచ్చే శుక్రవారం వరలక్ష్మి వ్రతం ఆచరించి సకలైశ్వర్యాలను పొందింది. అప్పటి నుంచీ ఈ వరలక్ష్మి వ్రతం స్త్రీలు అందరు ఆచరిస్తూ సర్వ సౌభాగ్యములను, పుత్రపౌత్రాదులను పొంది, సుఖంగా జీవించాలని ఈ కథ తెలుపుతుంది.

- వనిత విజయకుమార్ ద్యాప

శ్రావణ సింగారాలు

మార్కెట్లోకి చీరల మోడల్స్ ఎన్ని వచ్చినా తరగని ఆదరణ లభిస్తూనే ఉంది. ఇది వరకు సిల్క్, షిఫాన్, నెట్ క్లాత్‌లపై ప్యాచ్‌వర్క్‌తో చీరలు వచ్చేవి. ఇప్పుడు క్రేప్‌సిల్క్‌ను ప్యాచ్‌వర్క్‌తో, ఎంబ్రాయిడరీతో అలంకరించి సరికొత్త మోడల్ చీరలను ప్రవేశపెట్టారు. వీటిని ప్రతిసారీ ఐరన్ చేయాల్సిన అవసరం లేదు. పార్టీలకు, ఫంక్షన్లకు చాలా హుందాగాఉంటాయి. తక్కువ ధరలో అందరికీ అందుబాటులో ఉన్నాయి.











ఫిష్ ఆయిల్‌తో...

ఫిష్ ఆయిల్ ఆరోగ్యానికి ఎంతో మంచిదని ఆరోగ్యనిపుణులు అంటున్నారు. ఏవిధంగా అనేది తెలుసుకుందాం.మామూలుగా ఆయిల్ అన్నమాట ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ గలవారికి సరిపడదు. కాని, ఫిష్ ఆయిల్ అనేక ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉంటుంది. అనేక రుగ్మతల నుంచి కాపాడుతుంది.

నాజూకుదనం: ఆహారంలో చేపలు తినడం వల్ల హైపర్‌టెన్షన్, ఒబేసిటీ తగ్గుతాయని పరిశోధనల్లో తేలింది. వెయిట్‌లాస్ డైట్‌లో చేపలు ఉండడం వల్ల ప్రభావవంతంగా ఉంటుంది.

ప్రెగ్నెన్సీ: గర్భిణులకు ఫిష్ ఆయిల్ చాలా మంచిది. కడుపులోని బిడ్డ కళ్లు, మెదడు ఎదుగుదలలో సహకరిస్తుంది. ప్రీమెచ్యూర్ పుట్టుకల నుంచి కాపాడుతుంది. **చర్మరక్షణ:** పొడిచర్మాన్ని ఫిష్ ఆయిల్ మృదువుగా, కాంతివంతంగా మార్చుతుంది. అంతేకాకుండా ఎగ్జిమా, సొరియాసిస్, దురద, చర్మం ఎర్రబారడం వంటి సమస్యల నుండి కాపాడుతుంది.

కేన్సర్: బ్రెస్ట్, కలోన్, ప్రొస్టేట్ కేన్సర్ల నివారణలో ఒమెగా 3ఫిష్ ఆయిల్ సాయపడుతుంది.

శిరోజాలు: శిరోజాల మెరుపును ఫిష్ ఆయిల్ పెంచుతుంది. శీఘ్రంగా జుట్టును పెంచి, జుట్టు రాలడాన్ని తగ్గించే గుణాలు ఒమెగా-3లో ఉంటాయి. ❐



అందం మన చేతులలోనే...

మగువలు ముఖంపై చూపించే శ్రద్ధ చాలా ఎక్కువగా ఉంటుంది. అలానే చేతులపై కూడా శ్రద్ధ వహిస్తే చేతులు మృదువుగా అందంగా ఉండడమే కాకుండా, వారి ఆరోగ్య విషయాలూ కూడా చేతుల్లోనే తెలుస్తుందని నిపుణులు అంటున్నారు. మరి అందమైన మీ చేతులు మృదువుగా, కోమలంగా, ఆరోగ్యంగా ఉండాలంటే...

❂ హుందాగా ఉండే దుస్తులు, చక్కటి గాజులు చేతులకు కొత్త సొగసులు తెచ్చిపెడతాయి. ఇంకాస్త మెరవాలంటే తరచూ స్క్రబ్‌తో రుద్దుకుని మృతకణాలను తొలగించాలి. స్నానం ముగించాక బరకగా ఉండే మొక్కజొన్న పిండిని చేతులకు రుద్దితే చర్మం మృదువుగా మారుతుంది.

❂ బయటకు వెళ్లే ముందు చేతులకు సన్‌స్క్రీన్ లోషన్ రాసుకోవాలి. హెర్బల్ నూనెలతో వారానికి రెండుసార్లు మర్దనా చేయాలి. రెండు కప్పుల నీళ్లకు ఓ కప్పు ఆలివ్ ఆయిల్ జోడించి పదినిమిషాలు మరిగించాలి. ఆ నీరు కాస్త గోరువెచ్చగా ఉన్నప్పుడు చేతులను అరగంట ఉంచి, పొడిటవల్‌తో సున్నితంగా తుడిచి మాయిశ్చరైజర్ రాయాలి.

❂ నాలుగు చెంచాల వెన్నకు రెండు చెంచాల తేనె కలిపి చేతులకు మర్దనా చేయాలి. రోజూ రాత్రి పడుకునే ముందు ఇలా చేస్తే చర్మం మెత్తబడి చేతులు అందంగా ఉంటాయి.

❂ గుడ్డులోని తెల్లసొనకు రెండు చెంచాల వెనిగర్, వంటనూనె, నిమ్మరసం, నాలుగు చుక్కల రోజ్‌వాటర్ కలిపి చేతులకు పట్టించాలి. ఇలా వారానికి మూడుసార్లు చేస్తే చేతులు కోమలంగా మారుతాయి. ప్రతిరోజూ మాయిశ్చరైజర్ క్రీమును చేతులకు వాడాలి. చేతులు బిరుసుగా ఉండటానికి కారణం ఇంట్లో పనులు ఎక్కువగా చేసినా, పాత్రలను శుభ్రం చేసినా, బట్టలు ఉతకడం, బరువులు మోయడం వంటి పనులు చేస్తే ఉంటే చేతులు గట్టిగా బిరుసుగా ఉంటాయి. అలాంటప్పుడు చేతులకు కొంచెం పంచదార రాసి రుద్దితే కొంచెం మెత్తబడతాయి. కొంతసేపు తరువాత చల్లని నీటితో శుభ్రం చేస్తే చాలు. మీ చేతులు మృదువుగా, మెత్తగా ఉంటాయి. వీటితో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.

❂ సన్‌స్క్రీన్ లోషన్స్ వాడుతూ ఉండాలి. ఎండలో వెళ్లే ముందు సన్‌స్క్రీన్ లోషన్ వాడాలి.

❂ దుమ్ము, ధూళి నుండి ఇది రక్షణ కల్పిస్తుంది. స్కూటీ నడిపేవారు చేతులకు గ్లౌస్‌లు వాడండి. నెలకు ఒకసారి చేతులకు మానిక్యూర్ చేయించాలి.

❂ గ్లిజరిన్, నిమ్మరసం, రోజ్‌వాటర్ ఈ మూడింటిని కలిపి చేతులకు పట్టించి కొంతసేపయిన తరువాత కడిగేయాలి. జొన్నపిండితో చేతులు కడుక్కుంటే చేతులు మృదువుగాను, కాంతివంతంగాను కనిపిస్తాయి.

❂ మోచేతులు గరుకుగా ఉన్నాయని బాధపడుతున్నారా అయితే నిమ్మరసం బ్లీచింగ్ ఏజెంట్‌లా, పుదీనా రసం యాస్ట్రింజెంట్‌లా పనిచేస్తుంది. గరుకుగా ఉన్న మోచేతులు సున్నితంగా తయారవుతాయి. నిమ్మకాయలో విటమిన్‌సి చర్మానికి మేలు చేస్తుంది. ఇది బ్లీచింగ్ కారకంగానూ పనిచేస్తుంది. నాలుగు చెంచాల నిమ్మరసానికి, రెండు చెంచాల పుదీనా రసం చేర్చి దూదితో మోచేతులు మీద రుద్దాలి. ఇలా రోజుకు నాలుగైదు సార్లు చేయాలి. ❐



వార్తాఫలం

మేషం: ఉమ్మడి కుటుంబ సభ్యుల మధ్య సమస్యలకు అవకాశం. వృత్తియందు ధనలాభాలను పొందుతారు. ప్రమోషన్స్‌కు అవకాశం, మర్యాదలు, గౌరవం లభిస్తుంది. దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

వృషభం: ప్రమోషన్స్, శుభ కార్యప్రాప్తి, రోగబాధలకు అవకాశం. వృత్తివ్యాపారాలలో కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. కొత్తమిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం.

మిథునం: విద్యాభివృద్ధి, ధనవృద్ధి, కుటుంబ గౌరవాభివృద్ధి. ప్రయత్నకార్యసిద్ధి. సన్నిహితులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమవుతాయి. వృత్తి వ్యాపారాలలో ఎదురైన అటంకాలు తొలగుతాయి. నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు.

కర్కాటకం: సంఘ గౌరవం, వృత్తియందు ధన లాభాలను పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. సోదరులతో ఏర్పడిన వివాదాలు తీరి సంతోషంగా గడుపుతారు. ఆర్థికపరిస్థితి అనుకూలం.

సింహం: వృధాకాలక్షేపం చేస్తారు. ధనలాభాలు అధికంగా వుంటాయి. ధననష్టాలు. చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. అనుకోని అతిథులను కలిసి సంతోషంగా గడుపుతారు. మిత్రుల నుండి విలువైన సమాచారం వింటారు.

కన్య: వ్యాపారులకు సామాన్య ధనప్రాప్తి. సమస్యలకు అవకాశం. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. నూతన వస్తులాభం పొందుతారు. మిత్రుల నుండి సహాయ సహకారాలు పొందుతారు.

తుల: మృష్టాన్న భోజనం, దాంపత్య సుఖాన్ని అనుభవిస్తారు. వృత్తి వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఉద్యోగులకు స్థానమార్పులు ఉంటాయి. బంధువులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమవుతాయి. రుణాలు కొంతవరకు తీరుస్తారు.

వృశ్చికం: దైవచింతన, సుఖం, విద్యార్థులకు అధిక శ్రమ. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. గృహం, వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

ధనుస్సు: స్థానచలనం, కుటుంబ సమస్యలకు అవకాశం. ముఖ్యమైన పనులు విజయవంతంగా పూర్తిచేస్తారు. దూరపు బంధువులు, మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. సన్నిహితుల నుండి శుభవార్తలు వింటారు. వాహనయోగం పొందుతారు.

మకరం: గృహమునందు రుణాలకు అవకాశం, కలహాలు. బంధువర్గంతో ఏర్పడిన విభేదాలు తొలగుతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ముఖ్యమైన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు.

కుంభం: శుభ్రకార్య వ్యయం, సామాన్య ధనలాభాలను పొందుతారు. కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. రుణాలు తీరి ఊరట చెందుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. పాతమిత్రులతో ఆనందంగా గడుపుతారు.

మీనం: ఆధ్యాత్మిక సభలు చూస్తారు. దైవ ధ్యానం చేస్తారు. దారిద్ర్య జనసమస్యలకు అవకాశం. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. కొత్త మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



101వ చిత్రం ప్రారంభం

సి. కె. ఎంటర్‌టైన్మెంట్స్ ప్రై.లి బ్యానర్‌పై కె.ఎస్.రవి కుమార్ దర్శకత్వంలో సి.కళ్యాణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తు న్నారు. ముహూర్తపు సన్నివేశానికి బోయ పాటి శ్రీను క్లాప్ కొట్టగా, బి.గోపాల్ కెమెరా స్విచ్చాన్ చేశారు. తొలి సన్నివేశానికి క్రిష్ గౌరవ దర్శకత్వం వహిం చారు. అనంతరం జరిగిన పాత్రకేయుల సమావేశం లో దర్శకుడు కె.ఎస్. రవికుమార్ మాట్లాడుతూ 18 సంవత్స రాలు తర్వాత తెలుగులో నేను డైరెక్ట్ చేస్తున్న సినిమా ఇది. అది కూడా బాలకృష్ణ గారితో సినిమా చేయడం ఆనందంగా ఉంది. తొలిసారి చేస్తున్న సినిమా. గతంలో రెండు, మూడుసార్లు ప్రయత్నించినప్పటికీ ఇప్పటికీ సినిమా చేసే అవకాశం కలిగింది. నిర్మాత సి.కళ్యాణ్, ఆయన తమ్ముడు వెంకటేశ్వర రావు గారు సినిమాను రూపొందిస్తు న్నారు. సినిమా ప్రారంభం కంటే ముందుగానే సినిమా బిగ్ హిట్ అని భావిస్తున్నాను అన్నారు.సి.కల్యాణ్ మాట్లాడుతూ బాలకృష్ణగారి 101వ సినిమా ఇదే కావాల్సింది. కానీ రవికుమార్ బిజీగా ఉండటంతో బాలకృష్ణగారు పూరితో 101వ సినిమా చేస్తున్నారు. పూరి మేకింగ్ బావుంటుంది. కాబట్టి నాకు సంతోషంగానే ఉంది.



ఆనంద ప్రసాద్‌గారు కూడా నాకు మంచి మిత్రుడు. బాలకృష్ణ గారి 101వ సినిమా పెద్దహిట్ కావాలని కోరుకుం టున్నాను అన్నారు.రైటర్ రత్నం మాట్లా డుతూ బాలకృష్ణగారికి, కల్యాణ్‌గారికి, రవికుమాం "గారికి థాంక్స్. బాలకృష్ణగారు నన్ను పిలిచి మంచి కథ కావాలన్నారు. ముందు ఎన్నో కథలు అనుకున్నాం. కానీ చివరకు నేను ఇరవై నిమిషాలుచెప్పిన కథ నచ్చింది. రవికుమార్‌గారు కథ వినగానే ఫిల్అయ్యారు. డెఫినెట్‌గా ఇది బాలయ్యకు హిట్ అవుతుందని రవికుమార్‌గారు ఫీల్ అయ్యారు.అద్భుతమైన సినిమా అవుతుందని నమ్ముతున్నారు అన్నారు. నందమూరి బాలకృష్ణ, నయనతార, మురళీమోహన్, బ్రహ్మానందం, ప్రకాష్‌రాజ్, అశుతోష్ రాణా, ప్రభాకర్, శివపార్వతి తది తరులు నటిస్తున్నారు.



వోగీ బ్యూటీ అవార్డ్స్ 2017 రెడ్ కార్పెట్‌లో జయాబచ్చన్ తదితరులు

అందుకే ఈ సినిమా చేశా

హీరో రానా

సురేష్ ప్రొడక్షన్స్, బ్లూ ప్లానెట్ ఎంటర్‌టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం నేనే రాజు నేనే మంత్రి. డా.డి.రామానాయుడు సమర్పిస్తున్నారు. తేజ దర్శకత్వం వహిస్తున్నారు. అనూప్ రూబెన్స్ సంగీతాన్ని అందిస్తున్నారు. డి.సురేష్‌బాబు, ఎం.వి.కిరణ్‌రెడ్డి, సి.భరత్ చౌదరి నిర్మాతలు. వివేక్ కూచిబొట్ల, అభిరామ్ దగ్గుబాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతలు. కాజల్ అగర్వాల్, కేథరిన్ ట్రెసా నాయికలు. నవదీప్ కీలకపాత్రదారి. ఈ నెల 11న విడుదల కానున్న ఈ చిత్రానికి సంబంధించి జోగేంద్ర యువగర్జన కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. రానా మాట్లాడుతూ సినిమాల పరంగా, వ్యక్తిగతంగా, జీవితపరంగా నందమూరి తారకరామారావుగారంటే నాకు దేవుడులాంటివారు. ఎన్టీఆర్‌గారి, ఎంజీఆర్‌గారి ఫిలీసఫీలు జోగేంద్ర అనే పాత్రలోఉంటాయి. అందుకే ఈ సినిమా చేశా. ఈ సినిమా నాకు చాలా ఎమోషనల్‌గా కనెక్ట్ అయిన సినిమా. ఈ సినిమా చాలా బాగా వచ్చింది. ఈ సినిమా గరించి నేను చాలా గర్వంగా ఉన్నా. ఈ సినిమాను మా తాత చూడలేకపోయారనే లోటు ఉంది. ఈ రోజు ఈ వేదిక మీద నిలబడ్డామంటే ఆయన వల్లే అన్నారు.తేజ మాట్లాడుతూ రానా గారికి కథ చెప్పగానే ఆయనకి నచ్చిందని చేశాం. రానా అంత పొడవుగా ఉన్న అమ్మాయి కావాలని కాజల్‌గారి దగ్గరకు వెళ్లాం. స్టైలిష్ కేరక్టర్ కోసం కేథరిన్‌ని తీసుకున్నాం. కొత్తోళ్ళతో సినిమా చేసి బోర్ కొట్టిందని పాత వాళ్లతో తీశా అన్నారు.కాజల్ మాట్లాడుతూ ఈ సినిమా నాకు స్పెషల్ సినిమా. రానాతో నాకు ఎంతో పరిచయం ఉన్నా నాకు జోగేందర్‌గానే గుర్తుండిపోతాడు. సినిమాని ఎలా చూడాలో, ఎలా ప్రేమించాలో తేజగారి దగ్గర



నేర్చుకున్నా. తేజగారికి ఎప్పటికీ రుణపడి ఉంటా అన్నారు. డి.సురేష్ బాబు బాహుబలి అయిన తర్వాత ఈ కథని ఒకే చేశామన్నారు. కేరక్టరైజేషన్ ఓరియంటడ్ పొలిటికల్ డ్రామా అన్నారు.కేథరిన్, కిరణ్, , నవదీప్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పరుచూరి వెంకటేశ్వ రరావు, పరుచూరి గోపాలకృష్ణ, తనికెళ్ల భరణి, జయప్రకాశ్ రెడ్డి, లక్ష్మీభూపాల్, వెంకట్, శివాజీరాజాతో పాటు చిత్ర యూనిట్ సభ్యులు పలువులు పాల్గొన్నారు.

అందరూ ఎంతో హెల్ప్ చేశారు

ఎగ్రెసివ్ హీరో గోపీచంద్, హన్సిక, కేథరిన్ కాంబినేషన్ సంపత్‌నంది దర్శకుడిగా శ్రీ బాలాజీ సినీ మీడియా పతాకంపై అభిరుచి గల నిర్మాతలు జె.భగవాన్, జె.పుల్లారావు నిర్మించిన స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం గౌతమ్‌నంద. భారీ బడ్జెట్‌తో విజువల్ ఫీస్ట్‌గా తెరకెక్కిన ఈ చిత్రం జూలై 28న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ అయి సూపర్‌హిట్ టాక్‌తో



సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. చిత్ర యూనిట్ ఆగస్టు 3న హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్‌ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో గోపీచంద్, దర్శకుడు సంపత్ నంది, హీరోయిన్ కేథరిన్, నిర్మాతలు భగవాన్, పుల్లారావు పాల్గొన్నారు. జె.పుల్లారావు మాట్లాడుతూ జూలై 28న రిలీజ్ అయిన మా గౌతమ్‌నంద చిత్రం యునానిమస్ హిట్ టాక్‌తో చాలా అద్భుతంగా ఆడు తోంది. రిలీజ్ అయిన ప్రతి సెంటర్ నుంచి మా చిత్రం చాలా అద్భుతంగా ఉంది అని శ్రేయోభిలాషులు, సినిమా చూసిన ప్రతి ఒక్కరూ అప్రిషియేట్ చేస్తున్నారు. మా చిత్రాన్ని ఇంత మంచి సక్సెస్ చేసిన ఆడియన్స్‌కి మా థాంక్స్ అన్నారు.జె.భగవాన్ మాట్లాడుతూ మా గౌతమ్ నంద చిత్రం ఆరు రోజులకి 22కోట్ల 25లక్షల 47వేల 433రూపాయలు కలెక్ట్ చేసిందన్నారు.

హీరోయిన్ కేథరిక్ మాట్లాడుతూ ఎంతో కష్టపడి ఈ సినిమా చేశానన్నారు. దర్శకుడు సంపత్ నంది మాట్లాడుతూ ఇంతకుముందు నేను చేసిన అన్నిసినిమాల్లో కంటే కథగా నాకు ఎంతో సంతృప్తి ఇచ్చిన సినిమా ఇది. మౌత్ టాక్ రోజురోజుకీ పెరుగుతోంది. ప్రతి ఒక్కళ్లు మా సినిమా ఆదరిస్తున్నారు అన్నారు.ఎగ్రెసివ్ హీరో గోపీచంద్ మాట్లాడుతూ ఈ సినిమా ఫస్ట్‌లుక్ దగ్గర్నుండి అందరూ ఎంతో సపోర్ట్ చేశారు. మా సినిమా మంచి హిట్ అయ్యింది. నేను చేసిన అన్ని సినిమాల్లో కంటే హైయ్యస్ట్ కలెక్షన్స్ ఈ సినిమాకి వచ్చాయి. ఒక మంచి కథతో సినిమా చేశాను. చాలా రోజుల తర్వాత పెర్ఫార్మెన్స్‌కి స్కోప్ ఉన్న పాత్రల్లో నటించాను. ఫ్రెండ్స్ అందరూ ఇరగదీసావ్ రా అని మెచ్చుకుంటున్నారు అన్నారు.



అన్నదాత సుఖీభవ

అన్నం ఉత్పత్తి చేసేది రైతు. కాబట్టి అన్నదాత సుఖీభవ అంటే రైతన్న నువ్వు సుఖంగా ఉండు అని అర్థం. రైతు బ్రతకాలి. అందరినీ బ్రతికించాలని కోరుకున్నదే ఈ సినిమా. మన దేశ ప్రధాని నరేంద్రమోదీగారు, తెలంగాణ సిఎం. కెసిఆర్‌గారు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు గారికి నేను చేస్తున్నవిజ్ఞప్తిఎంటంటే రైతులకు గిట్టుబాబు ధర కల్పించాలి.తెలంగాణ సిఎం కెసిఆర్‌గారు మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటిపనులతో బ్రహ్మాం డంగా రైతుకు అండగా నిలబడుతున్నారు. ఇంత మేలు చేస్తున్నా సరే. ఎందుకంటే కేవలం గిట్టుబాటు ధలు రాకపోవడం వల్లేనే.



ఎమోషన్స్ ప్రేమకథ

యాక్షన్ సినిమాల స్పెషలిస్ట్ బోయపాటి శ్రీను డైరెక్ట్ చేసిన తాజా చిత్రం జయ జానకి నాయక. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా రూపొందిన ఈ సినిమాను ఎన్నడూ లేని విధంగా బోయపాటి హెవీ ఎమోషన్స్ కలిగిన ప్రేమకథగా రూపొందించారట. దాంతో పాటే తన మార్క్ యాక్షన పార్ట్‌ను కూడా మంచి మోతాదులోనే బోడించారట. ఇటీవలే విడుదలైన ట్రైలర్‌తో పాటు పాటలు కూడా బాగుండటంతో సినిమాపై మంచి క్రేజ్ ఏర్పడింది. అన్ని కార్యక్రమాల్ని పూర్తిచేసుకుని సెన్సార్ కార్యక్రమాల్ని కూడా పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు ఈ సినిమాకు యు/ఎ సర్టిఫి కెట్‌ను జారీ చేసింది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో రకుల్‌ప్రీత్ హీరోయిన్‌గా నటించగా జగపతి బాబు, శరత్ కుమార్, ప్రగ్య జైస్వాల్, క్యాథరిన్ థ్రెసాలు పలు కీలకపాత్రల్లో నటించారు.



న్యూ ఫొటో లుక్ -హెబ్బాపటేల్

12న సంతోషం వేడుక

సంతోషం వార్షికోత్సవాలు సంతోషం సౌత్ ఇండియన్ ఫిల్మ్ అవార్డుల వేడుక ప్రతీ ఏడాది ఘనంగా జరుగుతోన్న సంగతి తెలిసిందే. కాగా 15 సంవత్సరాల దిగ్విజయంగా పూర్తిచేసుకుని 16న ప్రాయంలోకి సంతోషం అడుగుపెట్టేసింది. ఈ నెల 12న హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో అంగరంగ వైభవంగా సంతోషం అవార్డు వేడుకలను నిర్వహించడానికి ముహూర్తం కూడా కుదిర్చారు. దానికి సంబంధించిన కర్టెన్ రైజర్ ఫంక్షన్ నేడు సాయంత్రం హైదరాబాద్



ఎఫ్ఎన్‌సిని కల్చరల్ సెంటర్‌లో తారల సమక్షనంలో ఘనంగా జరిగింది.అవార్డులకు సంబంధించిన లోగోను మా అధ్యక్షుడు శివాజీ రాజా, హీరోయిన్ రెజీనా లాంచ్ చేశారు. అలాగే సంతోషం తొలి ఆహ్వాన పత్రికను శివాజీ రాజా, రెజీనాకు అందించారు. నిర్మాత కె.ఎస్‌రామారావు, హీరో ఆది, హెబ్బా పటేల్, రెజీనా, ఏడిద రాజా, ఏడిద శ్రీరామ్, మహేష్ కొండేటి, లక్ష్మి కొండేటి తదితరులు పాల్గొన్నారు.మా అధ్యక్షులు శివాజీ రాజా మాట్లాడుతూ ప్రతి ఏడాది సంతోషం అవార్డ్స్ ఎంత గ్రాండ్‌గా జరుగుతున్నాయో తెలిసిందే. సంతోషం అవార్డ్స్ అంటే తెలుగు సినిమా ఇండస్ట్రీ అంతా కదిలివస్తుందంటే కారణం సురేష్ గారి చిరునవ్వే. దిగ్విజయంగా 15ఏళ్లు పూర్తిచేసుకుని ఇప్పుడు సంతోషం 16 ఏళ్ళ టీనేజ్ వయసులోకి అడుగుపెట్టేసింది. అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలుపుతున్న అన్నారు.హీరో ఆది మాట్లాడుతూ సురేష్ గారు ఎప్పుడు నన్ను కలిసినా సంతోషం అవార్డుల గురించే మాట్లాడుతారు. . ఈ 16వ సంతోషం వేడుకలు కూడా ఘనంగా నిర్వహించాలని కోరుకుంటున్నాం అన్నారు.మరో సీనియర్ జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ సురేష్ కొండేటి మల్టీ ట్యాలెండెట్ పర్సనాలిటీ. ఆయన ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో ఆయన పనితనం చూసి ప్రశంసించిన వారు ఉన్నారు. అసూయ పడ్డవారు ఉన్నారు. అలాగే ప్రశంసలు వచ్చినప్పుడు పొంగిపోలేదు. విమర్శలు వచ్చినప్పుడు కృంగిపోలేదు ఆయన. కష్టాన్నే నమ్ముకుని తన పనితాను చేసుకుంటూ వెళ్ళిపోయేవాడు. ఇప్పటికీ అదే పద్ధతిలో కొనసాగుతున్నారు. సంతోషం ఎప్పుడూ ఇలాగే విజయపథంలో దూసుకుపోవాలని కోరుకుంటున్నా అని అన్నారు.

రెండేళ్ల గరిష్టానికి ఎగసిన రూపాయి!



ముంబయి, ఆగస్టు 3: భారత్ రూపాయి విదేశీ కరెన్సీ మారకం విలువల్లో రెండేళ్ల గరిష్టస్థాయికి చేరింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 63.58గా చెలామణి అయింది. ఇటీవలికాలంలో రూపాయి విలువలు మరింత పటిష్టపడుతూ వస్తున్న సంగతి తెలిసిందే. 2015 జూలై నెల తర్వాత ఇదే గరిష్ట స్థాయిలో రూపాయి మారకం విలువలు పెరగడం అన్నది అంచనా. బుధవారం రూపాయి మారకం విలువలు 63.70వద్ద నిలిచాయి. ఒక్క బుధవారం రోజునే 37 పైసలు పెరిగింది. సాంకేతికంగా 64 రూపాయల స్థాయిని అధిగమించింది. రెండేళ్ల గరిష్టంగా 63.70వద్ద ముగిసింది. ప్రపంచంలో రూపాయి మారకం విలువలే అత్యుత్తమంగా కొనసాగుతున్నట్లు అంచనా. ఇప్పటివరకూ డాలరుతో బేరీజువేస్తే ఆరుశాతం పెరిగింది. ట్రేడర్లు ఎక్కువ లాభాల స్వీకరణకు మొగ్గుచూపించారు. వీటికితోడు విదేశీ బ్యాంకులు మరింతగా డాలర్లను విక్రయించాయి. ఆర్‌బిఐ రెపోరేట్లను కోత విధించడం కేవలం కరెన్సీ మార్కెట్‌పై పరిమిత ప్రభావం మాత్రమే చూపించింది.రూపాయి కదలికలు పటిష్టంగా ఉన్నాయని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు సీనియర్ ఆర్థికవేత్త తుషార్ అరోరా వెల్లడించారు. ఆర్థికవృద్ధిపరంగా జిడిపి 7.3శాతంగా ఉంటుందని రాయిటర్స్ వార్తా సంస్థ వేసిన అంచనాలు కొంతమేర రూపాయి మారకం విలువలు పెంచేందుకు దోహదపడ్డాయనే చెప్పాలి. దేశీయ స్టాక్ బాండ్ల మార్కెట్లలోనికి విదేశీ నిధుల వెల్లువగా రావడం వల్లనే రూపాయి పెరిగిందని అంచనా. భారత్ స్టాక్ మార్కెట్లు ఈ ఏడాదిలో ఇప్పటివరకూ 30బిలియన్ డాలర్లవిదేశీ నిధులు పెట్టుబడులుగా వచ్చాయని చెప్పవచ్చు. నిధుల రాక కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్లు బహుళరెట్ల స్థాయికి పెరిగాయి. నిఫ్టీ ఆసియా మార్కెట్లలోనే అత్యుత్తమ పనితీరు చూపింది. 20శాతం ఇప్పటి వరకూ పెరిగినట్లు అంచనా. ఇకపై విదేశీ నిధులు రాక, డాలర్ ధోరణులే రూపాయి స్థిరత్వాన్ని వెల్లడిస్తాయని నిపుణుల అంచనా. తక్కువ ద్రవ్యోల్బణం, కరెంటుఖాతా లోటు దిగిరావడం వంటివి ఎక్కువ ఆర్థికవృద్ధికి దోహదంచేస్తాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) తన తాజానివేదికలో భారత్ ఆర్థికవృద్ధి 7.2శాతంగా ఉంటుందని 7.7శాతంగా వచ్చే ఏడాది నమోదవుతుందని వెల్లడించింది. ప్రస్తుత కరెంటుఖాతా లోటు జిడిపిలో 0.6 శాతానికి వచ్చింది. 2013లో 4.8శాతం ఉన్న కరెంటుఖాతాలోటు విదేశీ పెట్టుబడులతో కొంతమేర తగ్గింది. విదేశీ కరెన్సీ నిల్వలు కూడా జులై 28వతేదీనాటికి 389 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతర్జాతీయంగా కూడా డాలర్ నీరసించిన ధోరణుల్లోనే నడిచింది. 15నెలల కనిష్టానికి ఆరుమేజర్ కరెన్సీలతో పోటీపడింది. అమెరికాలో రాజకీయ అనిశ్చితి, ఆర్థికగణాంకాల్లో మందగమనం, వంటివి డాలర్‌ను బహుళ సంవత్సరాల కనిష్టస్థాయికి తెచ్చింది. అంతేకాకుండా ఫెడ్‌రిజర్వు మరోసారి ఫండ్‌రేట్లు పెంచుతుందన్న అంచనాలు కూడా కొంత కారణం అయ్యాయి. ఇటీవలి గణాంకాల ప్రకారం చూస్తే అమెరికా రెండోత్రైమాసికంలో పెరుగుతుందని అంచనా. కార్మిక వ్యయగణాంకాలు మాత్రం అనుకున్నట్లుగాలేవు. ద్రవ్యోల్బణం తగ్గుముఖంలోనే ఉంది. అయిన ట్రంప్ పాలనయంత్రాంగం మరింతగా పన్నులరంగ సంస్కరణలకు శ్రీకారం చుట్టి, సమీప భవిష్యత్తులో కొంత ఉద్దీపనలు అందిస్తేతప్ప కోలుకోదని ఆర్థికవేత్తల అంచనా. అయితే అమెరికాలోని రాజకీయ అనిశ్చితిని చూస్తే ఇప్పట్లోఉద్దీపనలుకనిపించవన్నదే అంచనా.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
బాటాఇండియా	622.05	6.61
ఎసిసి	1809.95	2.27
గ్రాసిమ్	1126.35	2.13
నెస్లేఇండియా	6735.10	0.43
భారతిఎయిర్‌టెల్	424.25	2.01
నాట్కోఫార్మా	965.20	0.36
ఏసియన్‌పెయింట్స్	1146.40	0.23
కోరమండల్	457.15	1.42
బ్రిటానియా	3871.10	0.20
టెక్‌మహీంద్ర	407.10	1.29
ఐడియా	93.30	1.14

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

జిందాల్‌స్టీల్	142.20	-10.09
ఎస్‌బ్యాంకు	1785.25	-2.42
లూపిన్	994.90	-3.80
అపోలోటైర్స్	270.90	-2.31
కోల్‌ఇండియా	241.85	-3.36
ఎన్‌ఎండిసి	121.25	-2.26
బయోకాన్	375.30	-2.19
ఇక్రా	3807.65	-2.11
హిండాల్కో	220.95	-3.13
డాక్టర్‌రెడ్డీస్	2331.85	-2.02
భెల్	138.60	-1.95

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	67
డ్రెస్స్‌డ్	(Dressed)	81
విత్ స్కిన్	(with skin)	113
స్కిన్‌లెస్	(Skinless)	134

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (4 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో Rs.per 100 eggs

హైదరాబాద్	310	Hyderabad
(రిటైల్ ధర రూ.3.70		(Retail Price Rs.3.70)
విజయవాడ	308	Vijayawada
గోదావరి	308	Godavari
విశాఖపట్నం	318	Visakha
వరంగల్	312	Warangal
చిత్తూరు	365	Chittoor
చెన్నై	372	Chennai
ముంబయి	360	Mumbai
న్యూఢిల్లీ	297	New Delhi
కోల్‌కతా	338	Kolkata
బెంగళూరు	360	Bangalore
నమక్కల్	360	Namakkal

బులియన్ ధరలు

	3 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29140	29170
22 క్యారెట్లు (10గ్రా)99.5	27260	27290
వెండి .999 (కేజి)	40953	41252
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29130	29160
22 క్యారెట్లు (10గ్రా)99.5	27250	27280
వెండి .999 (కేజి)	40948	41239
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29150	29180
22 క్యారెట్లు	27270	27300
వెండి బార్ (కేజి)	40966	41266
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29180	29210
22 క్యారెట్లు (10గ్రా)	27300	27330
వెండి (కేజి)	40983	41258
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29150	29180
22 క్యారెట్లు (10గ్రా)99.5	27270	27300
వెండి .999 (కేజి)	40953	41252
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29150	29180
22 క్యారెట్లు	27270	27300
వెండి బార్ (కేజి)	40953	40658

18 రకాల సేవలకు పాన్-ఆధార్!

న్యూఢిల్లీ, ఆగస్టు 3: ఆధార్, పాన్‌కార్డు లింకింగ్‌సేవలు 18 రకాల సేవలకు నెంబరు విధిగా జతచేయాలి. మ్యూచువల్‌ఫండ్స్‌కు రూ.50వేలు దాటిన అనుసంధానం చేసారు. ఆదాయపు పన్నుశాఖ జారీచేసిన పాన్‌నంబరు ఆర్థిక చెల్లింపులకుసైతం పాన్‌అవసరం. ఏదేని కంపెనీకి రూ.50వేలు దాటిచెల్లించి లావాదేవీలకు మరింత కీలకంగా ఉంది. ఆధార్ ప్రధానప్రయోజనం కూడా నా పాన్‌నంబరు కోటేదేయాలి. బ్యాంకింగ్‌కంపెనీ, సహకార బ్యాంకుల్లో డిపా మొత్తం భారత పౌరుల మొత్తం వివరాలను కేంద్రీకరించడమేనని తెలిసిందే. జిట్టకు పాన్‌నంబరు విధిగా జతచేయాలి. రూ.50వేలు దాటిన నగదుపై పాన్‌నంబరుద్వారా మొత్తం పన్నులాఉడి దేశంలో ఎంతమొత్తం పన్నుచెల్లి కూడా పాన్ సూచించాలి. 2016 నవంబరు 9వతేదీ నుంచి 30డిసెంబరు అన్నది సులువుగా తెలుసుకోవచ్చు. కేవలం చిరు మధ్యకాలంలో ఉన్న డిపాజిట్లు రూ.2.50 లక్షలు దాటినా పాన్‌నంబరు వేయాలి. ఒక్క నామా గుర్తింపు ఒక్కటేప్రామాణికంగా కాదు. ఆధార్ రోజులో రూ.50వేలు చెల్లించాల్సి వచ్చినా, పరంగా చూస్తే వ్యక్తి గుర్తింపుతోపాటు పేరు, చిరు లేదా బ్యాంకు డ్రాఫ్ట్‌లు, పేఆర్డర్లు, బ్యాంకర్ల నామా, ఇతర బయోమెట్రిక్ గణాంకాలు మొత్తం చెక్కులు కొనుగోలుచేయాల్సి వచ్చినా పాన్ ఉంటాయి. ఎవరికి పాన్‌నంబరులేదో వెంటనే పాన్ నంబరు విధిగా వేయాలి. ఒక ఆర్థిక సంవ అవశ్యకతను తెలుసుకుని అమలుచేయాలి. అనేక త్సరంలో ఐదులక్షల డిపాజిట్లు దాటినా, లేక ఆర్థికలావాదేవీలకు బ్యాంకు ఖాతాలు ప్రారంభానికి, ఒక్కరోజులో 50వేలు డిపాజిట్‌చేసినా పాన్ డిపాజిట్‌కు పాన్‌నంబరు ఖచ్చితం అవుతుంది. నంబరు విధిగా నమోదుచేయాల్సి ఉంటుంది. అలాగే డీమాట్ ఖాతాప్రారంభం, స్థిరాస్తి లావా బ్యాంకింగ్‌కంపెనీ, సహకారబ్యాంకు, పోస్టా దేవీలు, సెక్యూరిటీ లావాదేవీలు వంటి వాటికి కూడా పాన్ ముఖ్యం. కేంద్ర, రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలు మినహా ఇతర ఫీజు, కంపెనీచట్టం 2013లోని నిధి నిర్వచించిన సెక్షన్‌కు ప్రకారం కూడా అన్ని లావాదేవీలకు ప్రతి వ్యక్తికి పాన్ నంబరు తప్పనిసరి. మోటార్ వాహనం పాన్‌నంబరు వేయాలి. ప్రీమియం 50వేలు దాటినా పాన్‌నంబరు విధిగా కొనుగోలు టూవీలర్‌కుమించిన వాహనానికి పాన్‌అవసరంఅవుతుంది. బ్యాంకు వేయాలి. సెక్యూరిటీలు కొనుగోలు, విక్రయాలపరంగా లక్షరూపాయలు దాటితే ఖాతా ప్రారంభించడానికి బేసిక్ పొదుపుఖాతాలకు, సహకార బ్యాంకుల్లోను పాన్‌నంబరు విధిగా జతచేయాలి. ఒక జాబితా అయిన కంపెనీలో అధీకృత ప్రారంభించేందుకు అవసరం. క్రెడిట్‌కార్డు, డెబిట్‌కార్డు జారీ, డీమాట్‌ఖాతా స్టాక్‌ఎక్ఛేంజిలో లక్షలరూపాయల వరకూ జరిగిన వాటాలజారీ, అమ్మకం ప్రారంభం, డిపాజిటరీ, భాగస్వామి, కస్టోడియన్ సెక్యూరిటీస్ ప్రతినిధిగాను, ప్రక్రియకుసైతం పాన్ అవసరం. పదిలక్షలు దాటిన స్థిరాస్తి విక్రయాలకు పాన సెబీ నిర్ధారించిన వ్యక్తిగాని అయి ఉండాలి. 50వేలకు మించిన చెల్లింపులపై నంబరు కావాలి. ఉత్పత్తులు, సేవలపరంగా కొనుగోళ్లు, అమ్మకాలపరంగా పాన్‌నంబరు తప్పనిసరి. విదేశీ ప్రయాణంలో 50వేలు దాటినా పాన్‌కార్డు కూడా రెండులక్షలు దాటితే పాన్‌నంబరు వేయాలని కేంద్రం సూచించింది.



సేవలరంగంపై జిఎస్‌టి ఎఫెక్ట్!


న్యూఢిల్లీ, ఆగస్టు 3: ఒకేదేశం, ఒకేపన్ను, ఒకే మార్కెట్ నినాదంతో జూలై ఒకటవ తేదీ నుంచి అమలయిన జిఎస్‌టికారణంగా సేవలరంగం వృద్ధి మందగించింది. జూలైనెలలో సేవలరంగ పిఎంఐ సూచీ 45.9పాయింట్లకు దిగజారింది. 2013 సెప్టెంబరు నాటి కనిష్టస్థాయికి చేరింది. అదే ఉత్పత్తిరంగ పిఎంఐ సూచి కూడా జూలైలో 47.9పాయింట్లకు తగ్గిన సంగతి తెలిసిందే. జూన్‌లో ఉత్పత్తిరంగం 50.9 పాయింట్లుగా కొంతమేర ఊరటనిచ్చింది. అదికాస్తా జూలైలో ఆవిరైపోయింది. నిక్కీ పిఎంఐ సూచి గురువారం వెల్లడించిన గణాంకాలు పరిశీలిస్తే అంతకుముందునెలలో సేవలరంగ సూచి 53.1 పాయింట్లుగా ఉంది. అదికాస్తా జూలైనాటికి 45.9 పాయింట్లకు పడిపోయింది. 50పాయింట్లు దాటితే అభివృద్ధి పథంగాను, లేనిపక్షంలో తిరోగమన దిశగాను ఆర్థికవేత్తలు మదింపుచేస్తారు. ఈ ప్రభావం కార్మిక మార్కెట్‌పై ఎక్కువ ఉంటుంది. ఉపాధి తగ్గుతుందని అంచనా. ఫ్యాక్టరీ ఆర్డర్లు కూడా జూలైలో తగ్గాయి. 2009 ఫిబ్రవరినాటి మందగమనస్థితిని ప్రస్తుతం తెచ్చిపెట్టిందని అంచనా. జిఎస్‌టిపై సేవలరంగ సంస్థల అస్పష్టత వైఖరే ఇందుకుకీలకంగా కనిపిస్తోంది. ప్రైవేటురంగ కార్యకలాపాలు కూడా మందగించాయి. పెద్దనోట్ల రద్దు ఒకరకంగా ఆర్థికవ్యవస్థకు షాక్‌నిచ్చిందని ఐహెచ్‌ఎస్ మార్కెట్‌ఆర్థికవేత్త పాల్లియాన్నా డిలీమా వెల్లడించారు. ఇక ధరలపరంగాచూస్తే ముడివనరుల వ్యయం ద్రవ్యోల్బణం జూన్‌లో కొంత సడలింది. అయితే ఛార్జీలు మాత్రం పెరిగాయి. 2013 నాటిధరలు అలుముకున్నాయి. ఎక్కువ పన్నురేట్లు, వేతనాలే ఇందుకు కారణమని అంచనా. జూన్ నుంచి ద్రవ్యోల్బణం సానుకూలంగానే ఉందని పాల్లియాన్నా వెల్లడించారు. అధికధరలు ఉన్నాయన్న కంపెనీలు కూడా జిఎస్‌టిని ఉదహరించాయి. డిమాండ్ సృష్టించేందుకుకొంతమేర ఆఫర్లు డిస్కౌంట్లు ప్రకటించారు. ఫ్యాక్టరీ ఛార్జీలు 17నెలల కనిష్టస్థాయికి మొదటిసారిగా చేరుకున్నాయి. రెండు రోజుల క్రితం విడుదలైన ఉత్పత్తిరంగ డేటా అలాగే ఉంది. 50.9పాయింట్లనుంచి 47.9పాయింట్లకు పడిపోయింది. దీనివల్ల ఉత్పత్తిదారులు కూడా తక్కువ మొత్తం మాత్రమే ముడి వనరులపై ఖర్చు చేసారు. దీనివల్ల పాక్షికంగా పూర్తయిన ఉత్పత్తుల్లో కూడా ముడి వనరుల కొరత ఉందన్న అంచనాలున్నాయి. నిక్కీ ఇండియా కాంపోజిట్ పిఎంఐ ఉత్పత్తి సూచీని పరిశీలిస్తే ఉత్పత్తిరంగం, సేవలరంగం సూచీలు ఎనిమిదినెలల కనిష్టస్థాయికి పడిపోయాయి. 52.7 శాతం నుంచి 46.పాయింట్లకు పడిపోయాయని అంచనా.



వడ్డీరేట్ల ఎఫెక్ట్!

రెండోరోజూ మార్కెట్లకు నష్టాలే

ముంబయి,ఆగస్టు 3: రిజర్వుబ్యాంకు వడ్డీరేట్ల ప్రభావంతోప్రభుత్వ రంగ బ్యాంకింగ్‌షేర్లు కొంతమేర పతనం కావడంతో సెన్సెక్స్, నిఫ్టీ రెండూ కూడా నష్టాల్లోనే ముగిసాయి. భారతీయస్టేట్‌బ్యాంకు ఇతర మరికొన్ని బ్యాంకులు నష్టాలను చవిచూసాయి. ఆర్‌బిఐ 25బేసిస్ పాయింట్లు తగ్గించి రెపోరేటును ఆరుశాతానికి తీసుకురావడంతో ఆర్థికవృద్ధి ఉంటుందని అందరూ అంచనావేసారు. అయితే ఇన్వెస్టర్లు మాత్రం మరింతగా వడ్డీరేట్లు కోతలు ఉంటాయని అంచనా వేసి నిరాశకు గురయ్యారు. గడచిన రెండేళ్లుగా ఆర్థిక వృద్ధిలో మందగమనం చోటుచేసుకోవడంతో వడ్డీరేట్ల కోతలపై ఎక్కువ అంచనాలున్నాయి. భారత సేవలరంగం కార్యకలాపాలు కూడా మరింతగా దిగజారాయి. బ్యాంక్‌షేర్లు కూడా ఎక్కువ దిగజారాయి. 30బిఎస్ఇ సూచి 238.86 పాయింట్ల దిగువన 32,237.88 పాయింట్లవద్దకు చేరింది. 50షేర్‌ఎన్‌ఎస్ఇ సూచినిఫ్టీ 67.85పాయింట్ల దిగువన అంటే 10,013.65 పాయింట్లవద్ద స్థిరపడింది. ఆయిల్ అండ్‌గ్యాస్, వినియోగరంగ ఉత్పత్తులు మినహా ఇతర బిఎస్ఇలోని అన్ని సూచీలు కూడా దిగువస్థాయిలోనే ముగిసాయి. వాటిలో మెటల్‌సూచి 1.68శాతం, బ్యాంకింగ్1.66 శాతం, హెల్త్‌కేర్ 1.03శాతం, రియాల్టీ 0.73శాతంగా దిగజారాయి. ఇతరత్రా చమురుసహజవాయుసూచి మాత్రం 1.35శాతం పెరిగింది. వినియోగరంగ ఉత్పత్తులసూచి కూడా 0.11శాతంపెరిగింది. సెన్సెక్స్‌లో టాప్ ఐదు లాభాలు పొందిన సంస్థల్లో భారతి ఎయిర్‌టెల్ 2.01శాతం, రిలయన్స్ 1.38శాతం, బజాజ్ ఆటో 1.17శాతం, హీరోమోటోకార్ప్ 1.02శాతం, టిసిఎస్ 0.9శాతం నష్టపోయాయి. ఇతరత్రా లూపిన్ 3.8శాతం, కోల్ ఇండియా 3.36శాతం, భారతీయ స్టేట్‌బ్యాంకు 2.24శాతం, డా.రెడ్డీస్ 2.02శాతం, యాక్సిస్‌బ్యాంకు2.01శాతం చొప్పున దిగజారాయి. బ్యాంకింగ్ రంగషేర్లు ఎక్కువగా దిగజారాయి. ఆర్‌బిఐ నుంచి వడ్డీరేట్లపై స్పష్టత కొరవడటమే ఇందుకుకీలకమని విలియమ్ ఒనీల్ ఇండియా సుధాకర్ పట్టాభిరామన్ వెల్లడించారు. రుతుపవనాలు ఆశాజనకంగా ఉన్నాయి. హౌసింగ్‌డెవలప్‌మెంట్ ఫైనాన్స్‌కార్పొరేషన్ 1.71శాతందిగజారింది. నిఫ్టీ పిఎస్‌యు బ్యాంక్‌సూచి 2.2శాతం దిగజారింది. భారతీయ స్టేట్‌బ్యాంకు రెండుశాతం, కెనరాబ్యాంకు 2.8శాతం, పంజాబ్ నేషనల్‌బ్యాంకు 4శాతం చొప్పున దిగజారాయి. నరిఫ్టీ ఫార్మాసూచి 1.2శాతం లాభపడింది. ఎనిమిదిట్రేడింగ్‌లలో నష్టాలు చవిచూసిన తర్వాత చివరిగా పదో రోజు ట్రేడింగ్‌లో కొంత లాభపడింది. భారత ప్రభుత్వం ఆమోదించిన ఔషధాలపై క్లినికల్ ట్రయల్స్‌ను తొలగిస్తుందన్న అంచనాలే ఇందుకు కీలకం.



45శాతం దిగజారిన ఐఒసి నికరలాభం

ముంబయి, ఆగస్టు 3: ప్రభుత్వరంగంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నికరలాభాల్లో 45శాతం దిగజారింది. తొలిత్రైమాసికంలో 4548.51కోట్లుగా ఉన్నట్లు ప్రకటించింది. అదే గతఏడాది 8268.98 కోట్లుగా ఉన్న సంగతి తెలిసిందే. జూన్ త్రైమాసికంలో కంపెనీ మొత్తం రాబడులు 20శాతం ఎరిగి 1,29,418.11 కోట్లకు చేరాయి. గతఏడాది 1,07,670.95కోట్ల నుంచి 20శాతం పెరిగాయి. స్థూల శుద్ధి మార్జిన్ చూస్తే ఈ త్రైమాసికంలో బ్యారెల్‌కు 4.32 డాలర్లుగా ఉంది. అదే గతఏడాది ఇదేకాలంలో 9.98 డాలర్లుగా ఉంది. దేశీయ ఉత్పత్తి విక్రయాలు స్వల్పంగా పెరిగి 20.736మిలియన్ టన్నులకు చేరాయి. 20.415 మిలియన్‌టన్నులు గతేడాది ఇదేకాలంలో అమ్మకాలుజరిగాయి. కంపెనీ హర్యానాలోని ఎంట్రీ టాక్స్ చెల్లింపులపై ఉన్న ఒప్పందం పరిష్కారం చేసుకుంది. 2808.05 కోట్లు ఇటిగా హర్యానాకు చెల్లించాల్సి ఉంది.

బంగారంపైనే భారతీయుల పెట్టుబడి!

ప్రపంచ పసిడిమండలి అంచనా

ముంబయి, ఆగస్టు 3: భారతీయులు బంగారంపై ఎక్కువ పెట్టుబడులు పెడుతున్నారనడానికి జూలైనెల డిమాండ్‌ను పరిశీలిస్తే ఇట్టే బోధపడుతుంది. జ్యుయెలరీ డిమాండ్ రెండోత్రైమాసికంలో 41శాంగా ఉందని ప్రపంచ పసిడిమండలి స్వయంగా వెల్లడించింది. జిఎస్‌టి అమలుతో కొంతమేర తగ్గుతాయని భావించినా బంగారం మార్కెట్లలో జీరోదందా అమలుకావడంతో కొనుగోళ్లు ఏమాత్రం తగ్గలేదని అంచనా. వర్తకులు తొలుత ప్రభుత్వ నిర్ణయాలపై కొంత ఆందోళన వ్యక్తంచేసారు. తమ లాభదాయకతను జిఎస్‌టి దెబ్బ తీస్తుందని భావించారు. అయితే రెండోత్రైమాసికంలో మొత్తం డిమాండ్ 126.7 టన్నులకు పెరిగింది. అదే గత ఏడాదితో పోలిస్తే 41శాతం పెరిగిందని పసిడిమండలి అంచనా వేసింది. మండలి తన తాజా నివేదిక రెండోత్రైమాసికంలో పసిడి డిమాండ్ ధోరణులుఅన్న నివేదికలో ఆభరణాలకు మరింత డిమాండ్ ఉంటుందని అంచనావేసింది. ఇక బంగారు ఆభరణాల డిమాండ్ కూడా వార్షికవృద్ధిపరంగా చూస్తే 8శాతం పెరిగి 480.8 టన్నులకు చేరినట్లు ఉటంకించింది. డిమాండ్ పెరగడంతో ఉన్న రికవరీ కూడా పెరిగింది. దిగుమతి గణాంకాలు కూడా ఆల్‌టైమ్ రికార్డుస్థాయిలో ఉన్నాయి. మేనెలలో 104.6 టన్నులుగా ఉంది. మార్కెట్‌లలో జిఎస్‌టి అమలుకారణంగా తొలినాళ్లలో స్టాక్ పేరుకునిపోయింది. ఈత్రైమాసికంలో మొదటిరెండునెలల్లో కూడా ట్రేడర్లు ప్రతికూల వాతావరణాన్ని ఎదుర్కొన్నారు. ప్రభుత్వం మూడుశాతం జిఎస్‌టిని ప్రకటించిన వెంటనే కొంతమేర కొనుగోళ్లు దిగజారాయని ప్రపంచ పసిడిమండలి అంచనావేసింది. అక్షయ తృతీయ వంటి పండుగలకు పసిడి డిమాండ్ పెరుగుతుందని అంచనా. బంగారంధరలు కూడా గత వారాం తంలో 30శాతానికిపైగా దిగజారాయి. జిఎస్‌టి అమలుతో బంగారు ఆభరణాలకు డిమాండ్ తగ్గుతుందని రెండో అర్థభాగంలో ఈ ప్రభావం కనిపిస్తుందని మండలి చెపుతోంది. 3శాతం జిఎస్‌టి రేట్ అనుకున్నదానికంటే ఎక్కువ అంచనావేసింది. కొత్తపన్ను విధానం అమలు కారణంగా స్వల్పకాలికంగా ఉత్పత్తిదారులు, రిటైలర్లు, దిగుమతిదారులు, వినియోగదారులకు కొంత సంక్లిష్టంగానే ఉంటుంది. జిఎస్‌టి అమలుకు కొంత అవగాహన వచ్చేంతవరకూ ఈ పరిస్థితి తప్పదన్నది అంచనా. అయితే కస్టమర్లు దిగుమతిదారులు మాత్రం తమ రెండోత్రైమాసికం కొనుగోళ్లను పెంచారు. జిఎస్‌టికి మార్కెట్ అలవాటుపడితే కొనుగోళ్లు మళ్లీ పుంజుకుంటాయి. గతఏడాది రెండోత్రైమాసికంలో 1048.7 టన్నులు ఉన్న డిమాండ్ ఈ ఏడాది రెండోత్రైమాసికానికి 953.4 టనునలకు చేరింది. పదిశాతం తగ్గింది. ఆభరణాలపై 446.8 టన్నులనుంచి 480.8 టన్నులకు పెరిగింది. పెట్టుబడుల పరంగా కూడా దిగజారింది. జిఎస్‌టిపై కీలకంగా పనిచేసింది. 450.3 టన్నుల నుంచి 296.9 టన్నులకు పడిపోయింది. ఇక టెక్నాలజీపరంగా 80.1 టన్నులనుంచి 81.3 టన్నులకు పెరిగింది. మొత్తం కడ్డీలు, నాణేలపరంగా 212.9 టన్నులనుంచి 240.8 టనునలకు పెరిగింది. బంగారం ఆధారిత ఐటిఎఫ్‌లలో 237.4 టన్నుల పెట్టుబడులుంటే ఈ ఏడాది 56 టన్నులకు పడిపోయింది. సెంట్రల్ బ్యాంకులు, ఇతర ఏజెన్సీల్లో డిమాండ్ 78.4 టన్నులనుంచి 94.5 టన్నులకు పెరిగింది. రానున్న అక్టోబరునెల పండుగల సీజన్‌లో బంగారానికి తిరిగి డిమాండ్ పెరుగుతుందని అంచనా.



జిఎస్‌టిఎన్‌కు ఇంకా 2.7 మిలియన్ల రిజిస్ట్రేషన్ పెండింగ్

న్యూఢిల్లీ, ఆగస్టు 3: జిఎస్‌టిఎన్ పోర్టల్‌కు 2.7 మిలియన్‌ల పన్నుచెల్లింపుదారులు పాత పద్ధతి నుంచి బదిలీ కావాల్సి ఉంది. లేనిపక్షంలో శాఖాపరంగా కేటాయించిన గుర్తింపును రద్దుచేయడం కూడా జరుగుతుంది. మూడునెలలు చూసిన అనంతరం గుర్తింపు రద్దవుతుందని జిఎస్‌టి విభాగం చెపుతోంది. ఇప్పటివరకు 7.1 మిలియన్ల అసెసీలు జిఎస్‌టికి ముందే దరఖాస్తు చేసుకుని వారి ఖాతాలను అమలులోకి తెచ్చుకోగలిగారు. తర్వాత మరికొందరు ఇప్పటికీ ఎన్‌రోల్‌మెంట్ విధానం పూర్తిచేయలేదు. అందువల్ల వారు ఇప్పటికీ జిఎస్‌టి నెట్‌వర్క్‌కు రిటర్నులుదాఖలు చేయడం లేదు. జిఎస్‌టిఎన్ ప్రధానంగా టెక్నాలజీ ఉపయోగించుకుని సమాచారాన్ని సేకరిస్తోంది. రిటర్నుదారులకు కేటాయించిన గుర్తింపును యాక్టివేట్ చేసుకోనిపక్షంలో మూడునెలల తర్వాత రద్దవుతుందని ప్రకటించింది. అన్ని విధివిధానాలను పూర్తిచేసి జిఎస్‌టిఎన్‌కు బదలి కావాల్సిందేనని అన్నారు. యాక్టివేషన్ అయిన తర్వాత పన్నుచెల్లింపుదారుడు పార్ట్‌బి ప్రాంతం పూర్తిచేయాలి. బిజినెస్, ఇతర పూర్తి వివరాలు అధీకృత సంతకం దారు వివరాలు ఉండాలి. పూర్తిచేసిన ఫారం డిజిటల్ షిగ్నేచర్ సర్టిఫికేట్ లేదా ఎలక్ట్రానిక్ వెరిఫికేషన్‌కోడ్ ద్వారాటాక్స్‌చెల్లింపుదారులకు తుదివిడత రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ జారీచేస్తుంది. సుమారు 4.4 మిలియన్ల మంది ఈ మొత్తం విధానాన్ని పూర్తిచేసారు. జిఎస్‌టిఆర్-3బి దాఖలుకు గడువు ఆగస్టు 20వతేదీగా ప్రకటించారు. ఆలోపు పార్ట్‌బితో సహాఎన్‌రోల్‌మెంట్ పూర్తిచేసుకోనివారి మరోతేదీకి అనుమతించరు. ఐటి వ్యవస్థ ఆవిధంగా రిటర్నుదాఖలు వ్యవస్థను రూపొందించినట్లు జిఎస్‌టిఎన్ ఛైర్మన్ నవీన్‌కుమార్ వెల్లడించారు.



52వారాల గరిష్టానికి బాటా ఇండియా షేర్లు



ముంబయి,ఆగస్టు 3: బాటా ఇండియా 52వారాల గరిష్టస్థాయికి చేరింది. రూ.611గా షేర్ల విక్రయం జరిగి బిఎస్ఇలో ఉదయం ట్రేడింగ్‌లోనే ఐదుశాతం పెరిగింది. కంపెనీ వార్షిక పద్ధతిలో నికరలాభం 20 శాతంపెంచుకుని 60.4కోట్లుగా ప్రకటించింది. పాదరక్షలు, విడిభాగాల బిజినెస్‌లో ఉన్న సంస్థ నికరలాభం గత ఏడాది 50.5 కోట్లు మాత్రమే. కంపెనీ నికరఅమ్మకాలు ఈత్రైమాసికంలో పదిశాతంపెరిగి రూ.675కోట్ల నుంచి రూ.743కోట్లకు చేరాయి. కంపెనీ నిర్వహణ మార్జిన్ కూడా 13.7నుంచి 14.3 శాతానికి మెరుగుపడింది. కంపెనీ స్థూల మార్జిన్ ఒకటిశాతం మెరుగుపడింది. విలువలుజోడించిన ఉత్పత్తులు ప్రవేశపెట్టడంతో ఇదిసాధ్యం అయిందని బాటా ఇండియా వెల్లడించింది. లైఫ్‌స్టైల్ సెగ్మెంట్‌పై కంపెనీ ఎక్కువ దృష్టిపెట్టింది. పదిశాతం స్టోర్ విక్రయాలు పెరిగాయి. మరో 40 కొత్తస్టోర్లను ఏర్పాటు చేసి 15శాతంవృద్ధిని రిటైల్‌టర్నోవర్‌లో సాధిస్తామని వెల్లడించింది. ఉదయానికే కంపెనీ స్టాక్ 4.5శాతం పెరిగి రూ.610గానిలిచింది. మొత్తం 2.27మిలియన్ల వాటాలు ఎన్‌ఎస్ఇ,బిఎస్ఇల్లో చేతులుమారాయి.

రక్షణ, ఏవియేషన్ రంగాలకు హైదరాబాద్ కీలక హబ్!

కళ్యాణి రాఫెల్ ప్రారంభోత్సవంలో ఐటిమంత్రి కెటిఆర్

హైదరాబాద్, ఆగస్టు 3: మేకిన్ తెలంగాణ కార్యాచరణకింద పరిశ్రమల స్థాపనకు సత్వరమే అనుమతులు మంజూరు చేస్తున్నామని, బిజినెస్ సానుకూల విధివిధానాలతో తెలంగాణ ప్రభుత్వం రక్షణ, ఏరోస్పేస్ కంపెనీల స్థాపనకు గమ్యస్థానంగా నిలిచిందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, పట్టణాభివృద్ధి మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని పేరుపొందిన సంస్థలు రాష్ట్రంలో యూనిట్లు ఏర్పాటుచేసాయన్నారు. కళ్యాణిగ్రూప్, రాఫెల్ సంస్థలు సంయుక్త వెంచర్‌కు హైదరాబాద్‌ను ఎంపిక చేసుకోవడం మంచి పరిణామం అన్నారు. అత్యాధునిక టెక్నాలజీతో ఈ రక్షణరంగ కంపెనీ పనిచేస్తుందని హైదరాబాద్‌కు మణిహారం అవుతుందన్నారు. కళ్యాణి రాఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ (కెఆర్‌ఎఎస్) జాయింట్ వెంచర్ కంపెనీకి నగర సమీపంలోని రావిరాల వద్ద డిఫెన్స్ ఏరోస్పేస్ విభాగంలో ప్రారంభించారు. మొత్తం 60కోట్ల వ్యయంతో ఏర్పాటవుతున్న కంపెనీ 1300మందికిపైగా ఉపాధి కల్పిస్తుందని వెల్లడించారు. ప్రభుత్వ మేకిన్ ఇండియా కార్యాచరణకు అనుగుణంగా ఈ జాయింట్ వెంచర్ కంపెనీ అత్యున్నత స్థాయి టెక్నాలజీతో ఆధునిక ఉత్పత్తి మెళుకువలను అనుసరిస్తుందని బాబా కళ్యాణి వెల్లడించారు. క్రాస్ జాయింట్ వెంచర్ 24వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉత్పత్తిరంగంలోనే రక్షణరంగ ఉపకరణాలకు కర్మాగారం ఏర్పాటయిందని ఆయన అన్నారు. కమాండ్‌కంట్రోల్, గైడెన్స్, ఎలక్ట్రో ఆప్టిక్స్, రిమోట్ వెపన్ సిస్టమ్స్, ప్రెసిషన్ గైడెడ్ మ్యూనిషన్లు, సిస్టమ్‌ఇంజినీరింగ్, సిస్టమ్ ఇంటిగ్రేషన్‌వంటివి ఏర్పాటవుతాయి. ఇతర దేశాలకు సైతం ఉత్పత్తులను ఎగుమతిచేస్తుందని జాయింట్ వెంచర్ ప్రతినిధులు వెల్లడించారు. భారత ఇజ్రాయిలీ రాయబారి డేనియల్ కార్మన్ మాట్లాడుతూ మేకిన్‌ఇండియా కార్యాచరణకు ఇజ్రాయిల్ భారత్‌తో జతకట్టిందన్నారు. భారత్‌తో తమ సంబంధాలు 25 ఏళ్ల నాటివని వెల్లడించారు. రాఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ వ్యవస్థల కంపెనీ సిఇఒఅధ్యక్షుడు యోవ్‌హార్ ఈవెన్ మాట్లాడుతూ రాఫెల్ భారత్‌కు ఎల్లవేళలా రక్షణ రంగం, ఏరోస్పేస్‌రంగాల్లో పూర్తి తోడ్పాటునిస్తోందన్నారు. రెండుదేశాలమధ్య జరిగిన వ్యూహాత్మక ఒప్పందాలతో భారీఎత్తున జాయింట్ వెంచర్లకు ఆస్కారం కలుగుతోందని అన్నారు. కార్యక్రమంలో రవాణా మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఆన్‌లైన్ మార్కెట్‌కు విస్తరిస్తున్న స్పెన్సర్స్

కోల్‌కతా,ఆగస్టు 3: ఆర్‌పిసంజీవ్‌గోయంకా గ్రూప్‌కు చెందిన స్పెన్సర్ రిటైల్ క్రమేపీ తన ఆన్‌లైన్ ఉనికినివిస్తరిస్తోంది. ఆన్‌లైన్ పంపిణీసేవలను విశాఖపట్టణం, కోల్‌కతా, ఢిల్లీ, ఎన్‌సిఆర్, హైదరాబాద్, చెన్నైనగరాల్లో అమలుచేస్తోంది. రూ.40వేల కోట్ల విలువైన ఆర్‌పిసంజీవ్‌గోయంకాగ్రూప్‌లో అనుబంధంగా కొనసాగుతున్న స్పెన్సర్స్ కొత్తగా లక్నోలో కూడా ఆన్‌లైన్ సేవలు విస్తరించాలని యోచిస్తోంది. రిటైల్ హెడ్ శశ్వత్ గోయంకా మాట్లాడుతూ స్పెన్సర్స్ కిరాణా మార్కెట్లలో ఒమ్నిఛానల్‌గా కొనసాగుతోందని, 3గంటల వ్యవధిలోనే డెలివరీ జరుగుతున్నదన్నారు. మొత్తం 25వేల ఉత్పత్తులకుపైబడి ఆన్‌లైన్ డెలివరీలకు ప్రాధాన్యం ఉందని, తాజా చేపలు, మాంసం వంటివి కూడా ప్రత్యేకమైన ప్యాక్‌లలో అందిస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకూ ప్రారంభించిన నగరాల్లో విశేష స్పందన ఉందని, మరింతగా విస్తరిస్తామన్నారు. ఆహారఉత్పత్తులు, కిరాణాడెలివరీ మార్కెట్ భారత్‌లో 2020నాటికి 600 బిలియన్ డాలర్లకు చేరుతుందని శశ్వత్‌గోయంకా అన్నారు. భారత్‌లో రిటైల్ మార్కెట్లు మెట్రోపాలిటన్ నగరాలకే పరిమితం అయిందని, క్రమేపీ ఒకటి, రెండోశ్రేణి నగరాలకు సైతం విస్తరిస్తుందన్నారు. 125 స్టోర్లతో ఉన్న స్పెన్సర్స్‌కు 38 భారీ ఫార్మాట్‌స్టోర్లు 35 నగరాల్లో ఉన్నాయి. హైపర్‌మార్కెట్లలో అత్యున్నత సంస్థగా ఇండియా రిటైల్‌ఫోరమ్ అవార్డువచ్చిందన్నారు.



ఆరుశాతం పెరిగిన కాల్గేట్‌పామోలివ్

ముంబయి,ఆగస్టు 3: కాల్గేట్ పామోలివ్ కంపెనీ ఆరుశాతం షేర్లు పెరిగాయి. తొలిత్రైమాసిక ఫలితాలపై ఇన్వెస్టర్లు ఎక్కువ ఆసక్తి చూపించారు. కంపెనీ స్టాక్ ఆరుశాతం పెరిగి బిఎస్ఇలో 1099కి చేరింది. నికరలాభం జూన్‌త్రైమాసికంలో అంచనాలకు మించి రూ.136 కోట్లు రాబట్టడమే ఇందుకుకీలకం. మార్కెట్‌నిపుణులు సగటులాభం 128కోట్లు అని అంచనావేస్తే వాటినిసైతం అధిగమించింది. వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల మార్కెట్‌లో కంపెనీ నిమగ్నం అయింది. గత ఏడాది ఇదేకాలంలో రూ.126 కోట్ల లాభం గడించింది. ఈత్రైమాసికంలో నికరఅమ్మకాలు1110.కోట్లుగా ఉన్నాయి. గత ఏడాదితోపోలిస్తే 3శాతం తగ్గింది. జిఎస్‌టి అమలుకారణంగా ఉన్ననిల్వలను మార్కెట్‌కు సరఫరాచేసేందుకే ప్రాధాన్యతనిచ్చింది. దీనివల్ల నిల్వలపరంగా ఐదుశాతం క్షీణించాయి. సవాళ్లు ఎదురయినప్పటికీ విక్రయాల్లో సానుకూలత సాధించామని, 80శాతం లాభాల్లో పెరుగుదలుందని, నిర్వహణమార్జిన్ 150బేసిస్ పాయింట్లు పెరిగిందని కంపెనీ ఎండి ఇస్సామ్ బచలాని వెల్లడించారు.ఎన్‌ఎస్ఇ బిఎస్ఇల్లోని కంపెనీ కౌంటర్లలో 1.24మిలియన్ల వాటాలుచేతులు మారాయి.

పళనిసామికి హైకోర్టు నోటీసులు

జైల్లో శశికళని కలవటంపై వివరణలివ్వాలని ఆదేశం
సిఎంతో పాటు మంత్రులను సాగనంపాలన్న పిటిషనర్
చిన్నమ్మ కనుసన్నల్లోనే అధికార నిర్ణయాలని ఆరోపణలు

చెన్నై, ఆగష్టు 3 : సిఎంతో సహా అందరి పదవులు రద్దు చేయాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వాజ్యంలో తమిళనాడు ప్రభుత్వానికి మద్రాస్ హైకోర్టు మధురై బెంచ్ నోటీసులు జారీ చేసింది. గురువారం అవినీతి ఆరోపణలతో జైలు శిక్ష అనుభవిస్తున్న అన్నాడిఎంకే కార్యదర్శి శశికళ నేతృత్వంలో రాష్ట్రంలోని ప్రభుత్వం నడుస్తోందని తక్షణం దీనిని రద్దు చేసేలా గవర్నర్‌కు సిఫార్సులు జారీ చేయాలంటూ అన్నాడిఎంకె పార్టీ మాజీ శాసన సభ్యుడు ధమరైకని కుమారుడైన టి. అనలాగన్ దాఖలు చేసిన పిల్‌ని ధర్మాసనం స్వీకరించింది. ఈ సందర్భంగా జైలులో ఉన్న వ్యక్తి సూచనలు తీసుకునేందుకు పదేపదే రాష్ట్ర మంత్రులు జైలుకు క్యూ కడుతున్నారని, పాలనపై పట్టులేని తీరుగా రాష్ట్ర ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని పిటీషనర్ ఆరోపించారు. గత ఫిబ్రవరి 28న రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల మంత్రి కుమార్ రాజ్, సహకార మంత్రి సెల్లూర్‌కెరాజ్, అటవీమంత్రి దిండిగుల్ శ్రీనివాసన్‌లుతో పాటు పాఠశాల విద్యా మంత్రిగా వ్యవహరిస్తున్న సెన్‌గొట్టియాన్‌పై జైలులో శశికళతో ప్రత్యేక సమావేశమై, ప్రభుత్వ విధాన పర నిర్ణయాలపై చర్చించారని, ఇదే విషయాన్ని మంత్రులు వివిధ మీడియాలో ఇచ్చిన ఇంటర్వ్యూలు, ప్రకటనలు ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధి కూడా కాని వ్యక్తులు, అవినీతికి పాల్పడినట్లు స్పష్టం కావటం వల్లే కోర్టులు ఆమెకు జైలు శిక్ష విధించాయని ప్రస్తావిస్తు, ఈ వ్యక్తి ఆదేశాల మేరకు రాష్ట్ర పరిపాలన సాగటం సరికాదని చెప్పారు. ఈ మేరకు ముఖ్యమంత్రి పళనిస్వామితో సహా జైలులో శశికళని కలుసుకున్న మంత్రులను ప్రభుత్వం నుంచి తొలగించేలా గవర్నర్‌కు సిఫార్సులు చేయాలని, భవిష్యత్‌లో ఈ తరహా ఘటనలు జరిగితే చర్యలు తీసుకునేలా స్పీకర్‌కు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పిటీషన్ పరిశీలించిన మధురై బెంచ్ ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు, వివరణలను అందించాలని ఆదేశాలు జారీ చేస్తూ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళని స్వామి సహా జైల్లో శశికళను కలిసినట్లు ఆరోపణలున్న నలుగురు మంత్రులకు నోటీసులు జారీ చేసింది.



దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ

ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోపణ
ముఖ్య సంస్థలన్నీ ప్రధాని మోడీ గుప్పిట్లోనే..
ఆయన్ని కాదన్న వారిపై వరుస దాడులు ఖాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 3: దేశంలో 75 % అప్రకటిత ఎమర్జన్సీ అమలవుతోందని, ప్రధాని మోడీ దేశంలోని అన్ని సంస్థలను తన గుప్పిట ఉంచుకుని తనని వ్యతిరేకించే వారిపై దాడులు చేయిస్తున్నారని ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్. గురువారం ఢిల్లీ వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ తనదైన శైలిలో ప్రధాని మోడీపై విరుచుకుపడ్డారు. బిజెపి వివిధ రాష్ట్రాలలోని శాసనసభ్యులను కొనుగోళ్లు చేస్తూ ప్రభుత్వాల జాతకాలు మార్చేస్తోందని, ప్రజల అభిప్రాయాలను ఎద్దేవా చేసేలా వ్యవహరిస్తోందని ఆరోపించారు.

గుజరాత్‌లో జరగనున్న రాజ్యసభ ఎన్నికలలో ఇప్పటికే ఆరుగురు కాంగ్రెస్ సభ్యులను తనవైపుకు తిప్పుకోవటంతో పాటు ఒకరికి రాజ్యసభ టిక్కెట్ ఇచ్చిందని, ఇది ఏ తరహా రాజకీయమని లాలూ ప్రశ్నించారు. కాంగ్రెస్ సభ్యులకు బిజెపి వల విసురుతున్న వ్యవహారం నుంచి రక్షించుకునే క్రమంలో కాంగ్రెస్ నేతలు వారిని బెంగళూరుకు తరలించారని, వారి బాధ్యతలను కర్ణాటకకు చెందిన శివకుమార్‌కు అప్పగించినందునే ఆతని నివాసంపై ఆదాయపు పన్ను శాఖ దాడులకు దిగిందని ఆరోపించారు. ఇది ప్రధాని మోడీ సూచ నల మేరకు జరిగిన దాడి. అవినీతి, పన్ను చెల్లించని నగదు ఉన్నాయని ఆరోపిస్తున్న బిజెపి నేతలు చత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి రమణ్‌సింగ్, వస్తు పన్ను సేవల ప్రచారకుడుగా ఉన్న సినీ నటుడు అమితాబచ్చన్, ఎన్నో ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రధాని మోడీ, బిజెపి అధ్యక్షుడు అమిత్‌షాలపై ఐటి దాడులు ఎందుకు జరగవని ప్రశ్నించారు లాలూ. పాకిస్థాన్‌లోని సుప్రీం కోర్టు పనామా కేసులో ఆధారాలున్నాయంటూ అక్కడి ప్రధాని నవాజ్ షరీఫ్‌ని, ఆతని కుటుంబాన్ని శిక్షించింది కానీ భారతదేశంలో ఆ తరహా పరిస్థితి కనిపించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేసారాయన. అవినీతి అంటే గిట్టకనే మహాకూటమి నుంచి బైట పడ్డానని బీరాలు పలుకుతున్న బీహార్ ముఖ్యమంత్రి నల్లధనంపై కనీస చర్యలు కూడా తీసుకోలేదని బిజెపి చెంత చేరి 'నమో శరణం గచ్ఛామి' అంటున్నారని వ్యాఖ్యానించారు.



ఎట్టకేలకు పెద్దల సభకొచ్చిన సచిన్

348 రోజుల సమావేశాలలో పాల్గొన్నది 23 రోజులే - ఐదేళ్లు గడుస్తున్నా ఒక్క ప్రశ్న కూడా అడగని వైనం

న్యూఢిల్లీ, ఆగష్టు 3 : పెద్దల సభకు రాష్ట్రపతి కోటాలో నామినేట్ అయ్యి ఏళ్లు గడుస్తున్నా, రాజ్యసభ సమావేశాలకు డుమ్మా కొడుతున్న క్రికెటర్ సచిన్ టెండుల్కర్ ఎట్టకేలకు గురువారం సభకు వచ్చారు. రాష్ట్రపతి కోటాలో రాజ్యసభకు ఎన్నికైన సచిన్ నాటి నుంచి నేటి వరకు సభకు సరిగా రాక పోవటం, వచ్చినా ప్రజా సమస్యలపై కానీ కనీసం క్రీడల గురించి కూడా ఒక్క ప్రశ్న కూడా అడగక పోవటం విమర్శలకు తావిచ్చింది.

కాగా గత కొంత కాలంగా క్రికెటర్ సచిన్‌తో పాటు సినీ నటి రేఖలు రాజ్య సభ సభ్యులే అయినా సమావేశాలకు హాజరుకాక పోవటంపై సమాజ్‌వాది పార్టీ సభ్యుడు నరేష్ అగర్వాల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ, నామినేట్ సభ్యుల హాజరీ కన్నా గైరుహాజరీ ఎక్కువగా ఉంటోందని, ఆ సభ్యులకు ఈ పదవులపై ఆసక్తి లేకుంటే తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేసిన ఆయన ఇదే సభలో సభ్యుడిగా ఉన్న విజయ్ మాల్యాని సభ నుంచి బహిష్కరించినప్పుడు సభకు హాజరు కానీ నటి రేఖ, సచిన్‌లనూ వెలివెయాలన్న డిమాండ్‌ను సభముందు ఉంచిన విషయం విదితమే. 2012లో రాజ్యసభ ఎంపిగా నామినేట్ అయిన సచిన్ 348 రోజుల పాటు సభ జరగ్గా కేవలం 23 రోజులు మాత్రమే సభకు వచ్చారు. గత పార్ల మెంటు సమావేశాల సంద ర్భంగానూ ఆయన హాజరుకాక పోవటంతో సభలో కనిపించని నామినేట్ సభ్యులను తొలగించా లన్న వాదన బలంగా వినిపిస్తున్న నేపథ్యంలో సచిన్ రాజ్యసభకు హాజరు కావటం చర్చనీ యాంశమైంది. సచిన్ దారి తప్పి ఇక్కడకి వచ్చి ఉంటా రంటూ తోటి సభ్యులే సెటైర్లు వేసారు. అయితే ఇవేం పట్టని సచిన్ ప్రశ్నోత్తరాల సందర్భంగా జరిగిన చర్చను వింటూ గంటకు పైగా మౌనంగా సభలో గడిపి వెళ్లి పోయారు.



కూలనున్న వంతెనలు వంద

లోక్‌సభ ప్రశోత్తరాలలో మంత్రి గడ్కరీ వెల్లడి - కొత్త నిర్మాణాలు కోసం రూ 3.85 లక్షల కోట్లు కేటాయింపు

న్యూఢిల్లీ, ఆగష్టు 3 : దేశంలోని 100 వంతెనలు కూలటానికి సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రి నితీష్ గడ్కారీ ప్రకటించారు. గురువారం ఆయన లోక్‌సభలో ఈ విషయమై ప్రశ్నోత్తరా సందర్భంగా సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తు, దేశ వ్యాప్తంగా జాతీయ రహదారులపై ఉన్న వంతెనలు, కల్వర్డులను గణించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసామని, ఆ నివేదిక ఆధారంగా 1.60 వంతెనలను గుర్తించి, పూర్తి స్థాయిలో ఆడిట్ చేసినట్లు తెలిపారు. వీటిలో 100 వంతెనల వరకు అత్యంత ప్రమాదకర పరిస్థితిలో ఏక్షణమైనా కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నట్లు వివరించారు. వీటిలో మహారాష్ట్ర కొంకణ్‌లోని సావిత్రి నదిపై ఉన్న వంతెన కూడా ఉందని చెప్పారు. గత ఏడాది వర్షాకాలంలో ఈ వంతెన అర్ధంతరంగా కూలిన ఘటనలో రెండు బస్సులతో పాటు పలు వాహనాలు కొట్టుకుపోయి, పలువురు విగత జీవులయ్యారన్న విషయాన్ని గుర్తు చేసారు. ఈ క్రమంలో శిధిలావస్థకు చేరిన వంతెనల్నింటినీ తొలగించేందుకు ప్రభుత్వం తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే శిధిలవంతెనల స్థానంలో కొత్త వాటి నిర్మాణాలు చేపట్టాలని రూ 3.85 లక్షల కోట్లు కేటాయించినట్లు వివరించారు గడ్కారీ. అయితే కొన్ని చోట్ల వంతెనల నిర్మాణంలో పర్యావరణ, భూసేకరణ, రహదారుల ఆక్రమణ, స్థానికుల అభ్యంతరాలతోపాటు రాజకీయనేతలు అడ్డంకులు సృష్టించడంతో పనులకు విఘాతం కలుగుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేసారు. రహదారుల ప్రమాదాలను అరికట్టే దిశలో వంతెనల నిర్మాణపు పనులు పూర్తి చేసేందుకు వీలుగా గత ఏడాదే ప్రత్యేక కార్యక్రమంగా తీసుకుని పెద్దఎత్తున నిధులు కేటాయించిందని, అడ్డంకులను అధిగమించి, శరవేగంతో పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని స్పష్టం చేసారు మంత్రి గడ్కారీ.



రెండోరోజూ సాగిన ఐటి తనిఖీలు



న్యూఢిల్లీలోని సఫ్దర్‌గంజ్ ప్రాంతంలో కర్ణాటక మంత్రి శివకుమార్ నివాసంలో తనిఖీలు చేసేందుకు వెళ్తున్న ఐటి అధికారులు

భారీగా నగదు, 10 కోట్ల విలువ చేసే బంగారం స్వాధీనం
అధికారుల ప్రశ్నలకు సహకరించని కన్నడ మంత్రి శివకుమార్
మనీలాండరింగ్ కేసు నమోదు, నేడో, రేపో అరెస్టు?

న్యూఢిల్లీ, ఆగష్టు 3 : కర్ణాటక ఇంధన మంత్రి డికె శివకుమార్‌కి చెందిన వివిధ ప్రాంతాలలో ఐటి శాఖ మరోమారు సోదాలు జరిపింది. గురువారం ఉదయం ఢిల్లీలోని సఫ్దర్ గంజ్ ప్రాంతంలోని ఆయన ఇంటికి వెళ్లిన ఐటి అధికారులను అడ్డుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు ప్రయత్నించినా, లోపలికి వెళ్లి తనిఖీలను కొనసాగించారు. బుధవారం 39 ప్రాంతాలలో దాడులు నిర్వహించిన ఉదయం నుంచి సాయంత్రం వరకు కొనసాగించిన సోదాలలో 7.5 కోట్ల రూపాయలు పట్టుబడగా, తాజా దాడులలోనూ మరికొంత నగదు లభ్యమైనట్లు తెలుస్తోంది. టైమ్స్ ఆఫ్ ఇండియా 2016లో ఇచ్చిన నివేదిక ప్రకారం దేశంలోనే అత్యంత ధనికుడైన మంత్రులలో 251 కోట్ల ఆస్తులతో శివకుమార్ రెండో స్థానంలో ఉన్నారు. మాజీ ప్రధాని దేవేగౌడకు వ్యతిరేకంగా సతనార్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఆపై కనకపుర, హోతెనస్సూర్ నుంచి గెలుపొందినా క్రమక్రమంగా బెంగళూరు గ్రామీణ ప్రాంతంలో పట్టు సాధించి తన సోదరుడిని ఎంపిగా చేయగలిగారు. తాజాగా శివకుమార్, ఆతని కుటుంబ సభ్యులపై అనేక అక్రమ మైనింగ్ కేసులు, భూ ఆక్రమణలు, గ్రానైట్ రవాణా తదితరాలపై 2015 నుంచి కర్ణాటక హైకోర్టులు విచారణలు జరుగుతున్నదీ విదితమే. అయితే తాజాగా గుజరాత్‌లో రాజ్యసభ ఎన్నికల సందర్భంగా 46 మంది శాసనసభ్యులను తన రిస్సార్ట్‌లో ఉంచి సకల సౌకర్యాలు అందిస్తుండటంతో ఐటి శాఖ ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలోనే 120 మంది పారా మిలటరీ బలగాల సాయంతో దాడి చేసింది. రెండు రోజులలో శివకుమార్ భార్య, పిల్లలు, అత్తమామల ఇళ్లలూ జరిపిన సోదాలకు అనేక అక్రమాస్తులకు సంబంధించిన పత్రాలతో సహా సోలార్ విద్యుత్ ప్రాజెక్టులకు సంబఆధించి లావాదేవీలు పత్రాలు, 11 కోట్ల పైచిలుకు నగదు దొరకగా, శివ కుమార్ సోదరి పద్మ ఇంటిలో మరి 10 కోట్ల విలువ చేసే బంగారు ఆభరణాలు, 10 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. గురువారం మంత్రి శివకుమార్‌ని విచారణ జరిపిన ఐటి అధికారులతో మాట్లాడేందుకు నిరాకరించారని ఏ ప్రశ్న అడిగినా తమ లాయర్ సమాధానమిస్తారంటున్నారని మీడియాకు చెప్పారు. దీంతో మనీలాండరింగ్ కేసు నమోదు చేసి మంత్రిని అరెస్టు చేయాలని అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.

దళాలు వెనక్కి పిలవకుంటే తీవ్రపరిణామాలు

భారత్‌కు చైనా హెచ్చరికలు
15 పేజీల లేఖ పంపిన చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్
మా నేలపై విదేశీ సైనికులు ఉంటే సహించలేమని వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఆగష్టు 3 : సరిహద్దులలో తమ దళాలను వెనక్కి తీసుకోకుంటే తీవ్ర పరిణామాలను ఎదుర్కొనాల్సి వస్తుందని చైనా భారత దేశాన్ని హెచ్చరించింది. గురువారం న్యూఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయ అధికార మీడియా ప్రతినిధి మాట్లాడుతూ భారత్-భూటాన్-చైనా మూడు దేశాల సరిహద్దులలోని డోక్లామ్ పీఠభూమి ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొనటానికి భారత్ తీరే కారణమని అన్నారు. చైనా భూభాగంలోనికి చట్ట విరుద్ధంగా భారత్ సేనలు నియంత్రణ రేఖను దాటి వచ్చినట్లు చైనా డిప్యూటీ చీఫ్ ఆఫ్ మిషన్ లియు జిన్సాంగ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. మీ పొరుగువారి ఇంటిలోనికి మీరు చొరపడితే వారికి ఎలా ఉంటుందో, మాకూ అలానే ఉందని, తక్షణం మీ సేనలను వెనక్కి పిలిపించండి. లేకుంటే మా దేశ సార్వభౌమాధికారం మీద దాడి చేసినట్లు భావించాల్సి వస్తుందని చైనా అధ్యక్షుడు జి జింపింగ్ పంపిన 15 పేజిల లేఖను చైనావిదేశాంగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా భారత ప్రభుత్వంకు అందించామని, వెనక్కి వచ్చే మీ సేనల రక్షణ బాధ్యతలను తను చేపడతానని దేశాధ్యక్షుడు ఇచ్చిన హామీకి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉన్నట్లు చెప్పారు. డోక్లాం భూభాగంలోకి 400 మంది భారతీయ సైనికులు చొరబడగా ప్రస్తుతం ఎరి సంఖ్య తగ్గు ముఖం పడుతోందని గురువారం చైనా సైన్యం భారతీయ సేనల్ని లెక్కించగా 48 మంది ఉన్నట్లు వెల్లడయ్యిందన్నారు. తమ భూభాగంలో విదేశీ సైనికులు ఉండటాన్ని ఒక్క గంట కూడా మేం భరించం వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆ లేఖలో డిమాండ్ చేసారు జింపింగ్.



ఆ వ్యాఖ్యలు అవాస్తం...

భారత సేనలు డోక్లాం సరిహద్దుల నుంచి వెనక్కి వెళ్లిపోతున్నట్లు చైనా చేస్తున్న ప్రకటన వాస్తవం కాదని భారత్ స్పష్టం చేసింది. సిక్కిం, భూటాన్, టిబెట్ సరిహద్దులలో భారత సైనికులు నేటికీ రక్షణ కవచంలా ఉన్నట్లు తేల్చి చెప్పింది.

ప్రత్యేక తనిఖీల్లో పట్టుబడ్డ గంజాయి


307 కేజీల స్వాధీనం చేసుకున్న రైల్వే పోలీసులు

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: తెలంగాణలో విస్తృతంగా సాగుతున్న డ్రగ్స్ రవాణా, వాడకాన్ని అరికట్టేందుకు డీజీపీ ఆదేశాలతో రైల్వే పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు రైల్వే ఎస్పీ టి.కృష్ణప్రసాద్ తెలిపారు. జూలై 18వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో దాదాపు 35 లక్షల రూపాయల విలువ చేసే 307 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని 9 కేసులను నమోదు చేసి 15 మందిని అరెస్టు చేసినట్లు చెప్పారు. ఇందులో ఒరిస్సా, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, న్యూఢిల్లీకి వారిగా గుర్తించినట్లు చెప్పారు. వికారాబాద్, సికింద్రాబాద్, వరంగల్, కాజీపేట, డోర్నకల్ స్టేషన్లలో అక్రమంగా కోణార్క్, ఎల్‌టీటీ, గోదావరి ఎక్స్‌ప్రెస్ రైళ్లల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. రైల్వే పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి గంజాయి రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ప్రత్యేక తనిఖీల్లో రైల్వే పోలీసులు చంద్రయ్య (సికింద్రాబాద్). వెంకటేశం (వరంగల్), జ్యోతిలక్ష్మి (హైదరాబాద్), ప్రత్యేక టీంఎంలలో ఎస్సైలు ప్రమోద్, వెంకట్రాం, శ్రీనివాస్ ఉన్నారు.

నేటి నుంచి ఎయిర్‌పోర్టులో ఎక్స్‌ప్రెస్ సెక్యూరిటీ చెకింగ్

శంషాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో దేశీ యవిమానాలలో ప్రయాణించే వారిని త్వరిత గతిన చెకింగ్ చేయడంకోసం ప్రత్యేకంగా ఎక్స్ ప్రెస్ సెక్యూరిటీ చెకింగ్ విధా నాన్ని శుక్ర వారం నుంచి ప్రారంభించనున్నట్లు కార్పొ రేట్ కమ్యూనికేషన్ వారు తెలిపారు. మధ్యాహ్నం పన్నెండు గంటలకు సిఐఎస్‌ఎఫ్ డైరెక్టర్ జనరల్ ఒపిసింగ్ ఎక్స్‌ప్రెస్ సెక్యూరిటీ విధానాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. సింగిల్ బ్యాగులు, హ్యాండ్ బ్యాగులతో వెళ్లే ప్రయాణికులు కూడా మిగతా వారితో క్యూలో నిలుచునే అవసరం లేకుండా వీరి కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

పెరగనున్న అంధులు
2050 నాటికి 115 మిలియన్లు



లండన్, ఆగష్టు 3 : ప్రపంచంలో ప్రస్తుతం ఉన్న అంధుల సంఖ్య 36 మిలియన్లు 2050 నాటికి 115 మిలియన్లకు చేరనుందని యుకెలోని ఏంజిలా రస్కిన్ విశ్వ విద్యాలయ పరిశోధకులు ప్రకటించారు. అంధత్వంపై ప్రపంచంలోని 188దేశాలలో పరిశోధనలు చేసిన వీరు 2015 నాటికి 36 మిలియన్లు అంధులుండగా దృష్టిదోషాలతో బాధపడుతు న్నవారు 217 మిలియన్లున్నారని, 2050 నాటికి ఈ సంఖ్య 588 మిలియన్లకి చేరవచ్చని లెక్క కట్టారు. దృష్టిదోషం కారణంగా డ్రయివింగ్, ఇతర వృత్తులలో ఉండే ప్రజల వ్యక్తిగత జీవితంపై తీవ్రప్రభావం చూపుతుందని తెలిపారు.

డిక్టేటర్ల దేశాలలోనే అద్భుత ప్రగతి

పాక్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషార్రఫ్
పాకిస్థాన్‌లో సైనిక పాలనే సహేతుకమని వ్యాఖ్య
ప్రజల అభీష్టం మేరకే నవాజ్ షరీఫ్‌పై తిరుగుబాటు

న్యూఢిల్లీ, ఆగష్టు 3 :ప్రపంచంలో ప్రజాస్వామ్య దేశాల కన్నా డిక్టేటర్ల పాలనలో ఉన్న దేశాలలోనే అద్భుత ప్రగతి జరుగుతోందని, ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌లో సైనిక పాలనే సహేతుకమైందని పాక్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్ ముషారఫ్ తేల్చి చెప్పారు. బిబిసికిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ఆర్మీ చీఫ్‌లు పాలనలో భారత్‌పై ఆధిక్యత ప్రదర్శించే పాక్, ప్రజాస్వామ్యం పేరుతో ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలు పూర్తిగా నాశనం చేసారని ఆరోపించారు. భారత్‌తో శాంతియుత సంబంధాల పేరుతో షరీఫ్ తన అమ్ముకునే విధానాలను అమలు చేసి పెద్ద ఎత్తున ఆస్తులు కూడ బెట్టుకున్నారు మినహా పాక్‌ను ఏ అంశంలోనూ అగ్రభాగాన ఉంచలేకపోయారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వాలు ప్రజల ఆశయాలను, దేశాన్ని సర్వనాశనం చేయగా, సైనిక ప్రభుత్వాల సారధ్యంలో ప్రజల హక్కుల రక్షణ లభించిందన్నారు. తన కన్నా ముందు పరిపాలించిన ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మాస్టర్ అయుబ్, ఖాన్, జనరల్ జియా ఉల్‌హక్‌లు సైతం పాలన జనరంజకంగా సాగించారని, ఉగ్రవాదంతగ్గి, ప్రజల ఉత్సాహ భరిత వాతావరణంలో మసిలేవారని వ్యాఖ్యానించారు. 1999లో ప్రజల అభీష్టం మేరకు అప్పటి ప్రధాని నవాజ్ షరీఫ్‌పై తిరుగుబాటుచేయటం వాస్తవమేనని, దాదాపు 8 ఏళ్ల పాటు దేశాన్ని ప్రగతిలో పయనింప చేసానని అన్నారు ముషారఫ్.



2001-2008వరకు దేశ అధ్యక్షుడిగా వ్యవహరించిన ఆయన 2007లో పాక్ మాజీ ప్రధాని బెనజీర్ భుట్టో హత్యకు కొందరిని ప్రేరేపించి, తగిన భద్రత అందించడంలో విఫల మైనట్లు ఆరోపణలున్నాయి. ఈ క్రమంలో 2008లో పదవిని కోల్పోయిన ఆయన దేశాన్ని విడిచిపెట్టినా దేశరాజద్రోహం ద్రోహం కేసులో కోర్టు విచారణలు ఎదుర్కొంటున్న ముషారఫ్‌ను 2013లో ఆతని ఆస్తులను ప్రభుత్వ స్వాధీనంలోకి తీసుకుని నాలుగేళ్ల దేశ బహిష్కరణ శిక్షను అప్పటి సర్కారు విధించింది. ప్రస్తుతం దుబాయ్‌లో తలదాచుకుంటున్న ఆయన తిరిగి పాకిస్థాన్‌కు చేరుకుంటానని, దేశానికి పూర్వ వైభవం తీసుకువచ్చేలా తన దేశానికి తిరిగి వెళ్లి కృషి చేస్తానని అన్నారు.

పనాయా కొనుగోలు నివేదిక బహిర్గతం చేయాలి

ఇన్ఫోసిస్‌కు లేఖరాసిన నారాయణమూర్తి


బెంగళూరు, ఆగస్టు 3: సాఫ్ట్‌వేర్‌రంగంలో రెండో అతిపెద్ద కంపెనీగా కొనసాగుతున్న ఇన్ఫోసిస్‌లో మరోసారి అంతర్గత యుద్ధం ప్రారంభం అయింది. ఇన్ఫోసిస్ బోర్డుసభ్యులకు, సంస్థ వ్యవస్థాపకులకు మధ్య లుకలుకలు పెరిగిపోయాయి. పనాయా కొనుగోలుకు సంబంధించిన విచారణ నివేదికను బహిర్గతంచేయాలంటే వ్యవస్థాపకులు ఎన్ఆర్ నారాయణమూర్తి ఇటీవల బోర్డు సభ్యులకు రాసిన లేఖతో మళ్లీ వివాదాలకు నాంది పలికింది. 200 మిలియన్ డాలర్లతో కొనుగోలుచేసిన పనాయాపరంగా అక్రమాలు చోటుచేసుకున్నాయని మార్కెట్ నియంత్రణసంస్థ సెబీ ఆరోపించింది. సెబీ ఆరోపణలపైనా,మాజీ సిఎఫ్ఒ రాజీవ్ బన్సాల్ సీవరేన్స్ ప్యాకేజి పరంగాతలెత్తిన వివాదం విషయంలో ప్రస్తుత సిఇఒకు అత్యధిక వ్యయాల ఆరోపణల విషయంలోనూ కంపెనీ అంతర్గతంగా విచారణచేపట్టింది. జూన్‌లోనే వీటిపై తుది నివేదికను ప్రచురించింది. పనాయా కేసు, సిఇఒ వ్యయాలువంటి విషయాల్లో వచ్చినా రోపణల్లో ఎలాంటి నిర్ధారణ లేదని గిబ్సన్‌డన్ అండ్ క్రుచర్ అనే న్యాయసంస్థ కూడా ఉటంకించింది. కానీ మొత్తం నివేదికలను బహిర్గతం చేయాలని నారాయణమూర్తి డిమాండ్‌చేస్తున్నారు. కంపెనీ పారదర్శకత, జవాబుదారీతనంకోసం ఈనివేదికను అందించాలని ఆయనకోరుతున్నట్లు ఆయన సన్నిహితులు చెపుతున్నారు. అయితే ఈనివేదికనుప్రజలముందుకు తెచ్చేందుకు కంపెనీ సుతరాము అంగీకరించడంలేదు. ఈ నివేదిక బహిర్గతం చేస్తే పనాయా ఇన్వెస్టర్లకు, అందులో నిర్మిత భాగస్వాములకు మధ్య ఉన్న క్లయింట్ రహస్యమైన ఒప్పందాలను ఉల్లంఘించినట్లు అవుతుందని అన్నారు. ఇప్పటివరకూ ఇన్ఫోసిస్ కొనుగోలుచేసిన వాటిలోపనాయా అతిపెద్ద డీల్‌గా అభివర్ణిఇంచారు. దీనితో మరోసారి కార్పొరేట్ సుపరిపాలన పరంగా ఇన్ఫోసిస్ బోర్డుసభ్యులకు, వ్యవస్థాపకులకు మధ్య మరో వివాదం తలెత్తినట్లు స్పష్టం అవుతోంది.



బ్రాండెడ్ దుస్తుల మార్కెట్‌లోకి 'పతంజలి'

మొదటి ఏడాదే రూ.5వేల కోట్ల లక్ష్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 3: ఆహారం, వైద్యం, వ్యక్తిగత సంరక్షణ రంగాల ఉత్పత్తులతో సంచలనాలకు తెరలేపిన బాబా రాందేవ్ పతంజలి గ్రూప్ తాజాగా రెడీమేడ్ దుస్తుల విభాగంలోనికివస్తున్నది. రామ్‌దేవ్ బ్రాండెడ్ వస్త్రాలు సత్వరమే వస్తాయని అంచనా. స్వదేశీలైనింగ్‌తో పురుషులు, మహిళలు, పిల్లలకోసం రాందేవ్ పతంజలి ఆయుర్వేద లిమిటెడ్ బట్టల వ్యాపారాన్ని ఏప్రిల్‌లో ప్రారంభిస్తోందని ఆకంపెనీ అధికార ప్రతినిధి ఎస్‌కె తిజారువాలా వెల్లడించారు. ప్రారంభించిన తొలి ఏడాదే ఈ వస్త్రాల విక్రయ లక్ష్యం రూ.5000 కోట్లుగా పతంజలి నిర్ధారించిందన్నారు. ఈలక్ష్యం అధిగమించేందుకు ఇప్పటికే వస్త్రాల తయారీని కూడా చేపడుతున్నట్లు వివరించారు. ఊలు, కాటన్, నైట్‌వేర్, మెషీన్‌మేడ్, డెనిమ్ వంటి దుస్తులను మార్కెట్‌కు తెస్తామని తిజారువాలా వెల్లడించారు. స్వదేశీ అజెండాలో తెస్తున్న ఈ బట్టల వ్యాపారానికి పరిదాన్ అనేపేరుపెట్టాలని కూడా నిర్ణయించినట్లు సమాచారం. ఈ వ్యాపారాలకు తగ్గ బ్రాండు పేరుపెట్టాలని చూస్తున్నామని తిజారువాలా వెల్లడించారు. 2018 ఏప్రిల్‌లో దేశవ్యాప్తంగదా ఉన్న 250 అధీకృత రిటైల్ ఔట్‌లెట్లలో ఈ అపరెల్స్‌ను అందుబాటులోనికి తెస్తామన్నారు. అంతేకాకుండా పతంజలి స్టోర్లు, బిగ్‌బజార్‌లాంటి ఇతర రిటైల్ ఔట్ లెట్లకు వీటిని విక్రయించేవిధంగా నెట్‌వర్క్ విస్తరిస్తామన్నారు. ఇందుకోసం ఇప్పటికే బిగ్‌బాజార్‌తో పతంజలి చేతులు కలిపింది. తమ ఉత్పత్తులను ప్రమోట్ చేయడం, సరఫరా, మార్కెట్ చేయడానికి ఈ ఔట్‌లెట్లతో 2015 అక్టోబరులోనే ఒప్పందంచేసు కున్నట్లు తిజారువాలా వెల్లడించారు. గతనెలలోనే పరాక్రమ్ సురక్ష ప్రైవేట్ లిమిటెడ్ పేరుతోప్రైవేటు సెక్యూరిటీ బిజినెస్‌లోనికి బాబా రాందేవ్ అడుగుపెట్టారు. సమస్యాత్మక ఆస్తులున్న మౌలిక సదుపాయాల కంపెనీలను కొనుగోలుచేయ డానికి పతంజలి ఆసక్తి చూపిస్తోంది.పతంజలి ఆయుర్వేద ఉత్పత్తులు మార్కెట్‌లో సంచలనాలు సృష్టిస్తున్న సంగతి తెలి సిందే. మార్చి 31వరకూ వీటి అమ్మకాలు రూ.10,561 కోట్లుగా ఉన్నాయి. 2018 మార్చివరకూ వీటిని రూ.20వేల నుంచి రూ.25వేల కోట్లటర్నోవర్‌కు పెంచాలని చూస్తున్నట్లు బాబారామ్‌దేవ్ వెల్లడించారు.



పురుషోత్తమునికి వైభవంగా పవిత్రోత్సవాలు

వేదమంత్రోచ్చారణలతో ప్రారంభం



తిరుమల,ఆగస్టు 3ప్రభాతవార్త: కలియుగవైకుంఠ వాసుడు...సప్తగిరుల్లోకొలువైన పురుషోత్తముడుకి ఆనంద నిలయంలోని సంపంగిప్రాకారంలో గురువారం ఉదయం పవిత్రోత్సవాలు అత్యంతవైభవంగా ప్రారంభమయ్యాయి.బుధవారం రాత్రి అంకురార్పణతో మొదలైన పవిత్రోత్సవాల్లో మొదటిరోజు గురువారం ఉదయం సర్వదోషసమానోత్సవంలో మలయప్ప స్వామివారికి వేదమంత్రోచ్చరణలనడుమ తిరుమంజనం కార్యక్రమం నిర్వహించారు.ఉదయం ఆలయంలో స్వామివార్లకు కొబ్బరిజలం, పాలు,పంచామృతం, గంధం,తేనె తదితర సుగంధద్రవ్యాలతో ఈ కార్యక్రమం చేశారు.యాగశాలలో పవిత్రాలను ప్రతిష్టించారు. యాత్రికులవల్ల గానీ, సిబ్బంది వల్లగానీ తెలిసీతెలియక జరిగే దోషాలను నివారించేందుకు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగావస్తోంది. ఉత్సవాల్లో మూడురోజులు ఉదయం 9గంటల నంచి 11గంటల వరకు స్నపన తిరుమంజనం నిర్వహించి ఉదయం పవిత్రసమర్పణచేయడంతో ఈ ఉత్సవాలకు శ్రీకారంచుట్టారు. ఈ కార్యక్రమాల్లో పెద్దజియ్యంగార్లు, చిన్నజియ్యంగార్లు, ఆలయ అర్చకులు, టిటిడి ఇవో అనిల్ కుమార్‌సింఘాల్, తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు,టిటిడి సివిఎస్‌వో ఆకే రవికృష్ణ,ఆలయడిప్యూటీఇవో కోదండరామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి తిరుప్పావడసేవ, కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజలసేవ, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణసేవలు రద్దయ్యాయి. **నేడు పవిత్రసమర్పణ :** మూడురోజుల పవిత్రోత్సవాల్లో భాగంగా రెండవరోజు శుక్రవారం ఉదయం పవిత్ర సమర్పణచేస్తారు.అర్చకులు వేదమంత్రోచ్చరణల నడుమ కార్యక్రమం జరుగుతుంది.

తిరుమలలో ప్రతిభక్తుని కదలికలపై పర్యవేక్షణ

సిసి కెమెరాల పనితీరుపై ఇఒ సింఘాల్ తనిఖీలు



గురువారం తిరుమలలో పలు ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్న టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, జెఇఒ శ్రీనివాసరాజు తదితరులు

తిరుమల,ఆగస్టు 3 ప్రభాతవార్త: నిత్యంలక్షలాదిమందియాత్రికులతో రద్దీగా వుండే తిరుమలదివ్యక్షేత్రంలో భక్తుల కదలికలను నిశితంగా గమనించేలా సిసికెమెరాల టెక్నాలజీని పెంచాలని టిటిడి ఇవో అనిల్ కుమార్‌సింఘాల్ సూచించారు. గురువారం ఉదయం తిరుమలలోని పలుప్రాంతాల్లో టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్, తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు సివిఎస్‌వో ఆకే రవికృష్ణతో కలసి సుడిగాలిపర్యటనలు చేశారు. కమాండ్ కంట్రోల్‌రూమ్ పనితీరు బలోపేతంచేసి,ప్రతి భక్తుని కదలికలపై మరింత క్షుణ్ణంగా పర్యవేక్షణ వుండేలాచూడాలన్నారు. రానున్న బ్రహ్మోత్సవాల్లో తిరుమలలో ఎంపిక చేసిన ప్రాంతాల్లో భక్తులకు అన్నప్రసాదాలు ఇబ్బందిలేకుండా సరఫరాచేసేలా చూడాలని ఆదేశాలిచ్చారు. సెంట్రల్ కమాండ్‌కంట్రోల్ సెంటర్‌ను ఇవోసింఘాల్,జెఇవో శ్రీనివాసరాజులు తనిఖీచేశారు. ఇక్కడ సిసికెమెరాల పనితీరుగురించి సివిఎస్‌వో రవికృష్ణ అధికారులకు వివరించారు.

పెళ్లి వద్దన్నందుకు

కూతురిపై హత్యాయత్నం



గాయాలపాలైన పుష్పావతి

బేతంచెర్ల (బనగానపల్లె) ఆగస్టు 3, ప్రభాతవార్త: తల్లి, దండ్రులు నిర్ణయించిన పెళ్లి చేసుకోనని చెప్పిన కుమార్తెపై ఆవేశానికి లోనైన తండ్రి కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన కర్నూలు జిల్లా బేతంచెర్ల మండల కేంద్రంలో గురువారం జరిగింది. వివరాల్లోకి వెళితే....పట్టణంలోని శేషిరెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న రామనరసయ్య, లక్ష్మిదేవిల దంపతులకు ఇద్దరు కుమార్తెతలు, పెద్ద కుమార్తె పుష్పాంజలి ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతోంది. అయితే ఇటీవల అమ్మాయికి పెళ్లి చేయాలని తల్లి,దండ్రులు నిర్ణయించారు. వెంటనే ఓ మంచి సంబంధం చూసి పెళ్లి ఖాయం చేశారు. పెళ్లి సమయం దగ్గరపడటంతో అమ్మాయి తనకు పెళ్లి ఇష్టం లేదని తల్లి, దండ్రులకు చెప్పింది. దీంతో దిగ్భ్రాందికి గురైన తల్లి,దండ్రులు పెళ్లి దగ్గర పడిందని ఇప్పుడు ఇలా చెబితే ఎలా నచ్చజెప్పారు. అయినప్పటికీ కుమార్తె వినలేదు. ఎంత బ్రతిమాలిన పెళ్లి వద్దనే సమాదానం కుమార్తె వద్దనుంచి రావడంతో తీవ్ర ఆగ్రహానికి గురై తండ్రి ఇంట్లో ఉన్న కత్తితో కుమార్తెను నరికాడు. హతత్పరిణామానికి గమనించిన కుమార్తె దాడి నుంచి తప్పించుకోబోయింది. అయన్పటికీ తండ్రి కత్తితో మెడపై, చేతులపై నరికాడు. వెంటనే తేరుకున్న కుటుంబీకులు, బంధువులు గాయాలపాలైన పుష్పవతిని బేతంచెర్లలోని ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న సిఐ కంబగిరి రాముడు సంఘటన స్థలానికి చేరుకొని బంధువులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అభివృద్ధి పేరుతో సేకరించిన భూములు కార్పొరేట్ కంపెనీలకా!

హైదరాబాద్, ఆగస్టు 3 ప్రభాతవార్త : అభివృద్ధి పేరుతో పేదల నుంచి సేకరించిన భూములను ఏపీ సీఎం చంద్రబాబు కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతున్నారని యునైటెడ్ బహుజన పోరాట సమితి జాతీయ కన్వీనర్ కరణం తిరుపతినాయుడు ఆరోపించారు. ప్రభుత్వ భూములను పేదలకు ఇచ్చి వ్యవసాయాన్ని ప్రోత్సహించాల్సిన సీఎం అందుకు భిన్నంగా చుక్కల భూమి పేరుతో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ధారాదత్తం చేస్తున్నాడని విమర్శించారు. ఈమేరకు ఆయన సచివాలయంలో మీడియా ప్రతినిధులతో మాటాడుతూ చుక్కల భూమిపై ఆర్డీవోలకు సైతం అధికారాలు ఇవ్వకుండా పార్టీ కార్యకర్తలు సూచించిన వారికి అధికారులు భూమి అప్పజెప్పుతున్నారని తెలిపారు. దీంతో పేద రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే అభివృద్ధి పేరుతో రైతుల నుంచి సేకరించిన భూములను కార్పొరేట్ సంస్థలకు, టీడీపీ నాయకులకు కేటాయిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం వేసిన జన్మభూమి కమిటీల ద్వారా కూడా నిజమైన లబ్దిదారులకు న్యాయం జరగడం లేదన్నారు. నిజమైన పేదలకు వ్యవసాయ ఆధారితమైన భూమిని పంపిణీ చేసి వారిని ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత కలిగిన ప్రభుత్వం దానిని వదిలేసి తమ పార్టీకి చెందిన వారికే ప్రయోజనం కల్పించడం దారుణమని చెప్పారు. ఆ కమిటీలు సిఫార్సు చేసిన వారికే బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయని తెలిపారు. దీంతో పార్టీతో సంబంధం లేని పేద రైతుల పరిస్థితి దారుణంగా మారిందని తెలిపారు. దిక్కుతోచని స్థితిలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పందించి నిజమైన లబ్దిదారులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతుల పక్షాన హైకోర్టును ఆశ్రయిస్తామని తిరుపతి నాయుడు హెచ్చరించారు.

ఇంతకీ రాహుల్ ఆయన్నెందుకు కలిసారట!

లోక్‌సభలో నిలదీసిన మంత్రి సుష్మా

న్యూఢిల్లీ, ఆగస్టు 3 : చైనా ప్రభుత్వంతో సరిహద్దు సమస్యలపై చర్చలు జరుపుతున్న దశలో రాహుల్ గాంధీ చైనా దౌత్య అధికారిని ఎందుకు కలిసారో చెప్పాలని కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ నిలదీసారు. లోక్‌సభలో దౌత్యసంబంధాలపై జరిగిన చర్చలో ఆమె మాట్లాడుతూ.. ఇప్పటికే చైనా మన దేశంలో పెట్టుబడులు పెడుతోంది, డొక్లామ్‌లో ప్రతిష్టంభనలపైనా ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరుగుతున్న క్రమంలో కనీసం ప్రభుత్వ వివరణ కోరకుండా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆ దేశ దౌత్యాధికారితో సమావేశమవ్వటం వెనుక ఆంతర్యమేమిటన్నారు. భారత్ భూభాగంలో పాకిస్థాన్ నుంచి రోడ్ నిర్మించేందుకు పాకిస్థాన్ యత్నించడం వల్లే సైనికులు అడ్డుకున్న విషయాన్ని విపక్షాలు తెలుసుకోవాలని, వాస్తవానికి తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే ప్రపంచంలోని అన్నిదేశాలతో దౌత్యసంబంధాలను మెరుగుపరచుకుంటూ వస్తున్నామని అన్నారు. పాకిస్థాన్ ఆక్రమణలో ఉన్న భూభాగం మనదే, ఈ విషయంలో రాజీ పడం, ఆ దేశంలో సంబంధాలపై శాంతి,స్నేహాల కోసం రోడ్ మ్యాప్ రూపకల్పన జరిగిందని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు మంత్రి సుష్మా.

కట్టుకున్న భార్యను కడతేర్చిన కసాయి

స్నేహితులతో కలిసి భార్యను కిరాతకంగా కొట్టి చంపి కాల్చివేసిన భర్త - ఎన్ఎన్‌పి తండాలో మిస్టరీ వీడిన నూతన వధువు మిస్సింగ్ కేసు



పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన చేస్తున్న మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు (ఇన్‌సెట్)లో మృతురాలు రమావత్ అంజలిబాయి

ఉరవకొండ, ఆగస్టు 3 ప్రభాతవార్త: ప్రేమించి పెద్దల సమక్షంలో అగ్నిసాక్షిగా పెళ్లిచేసుకొని కడవరకు తోడూ నీడగా ఉంటానని ప్రమాణంచేసిన భర్తే ఆమె పాలిట కాలయముడయ్యాడు. నమ్మి తనవెంట వచ్చిన భార్యను స్నేహితులతో కలిసి అతికిరాతంగా గతమార్చి ఆపై పెట్రోల్ పోసి కాల్చేసి కప్పెట్టి తనకేమీ తెలియదన్నట్లు భార్య కనబడకుండా పోయిందని పోలీసులకు పిర్యాదు చేసిన సంఘటన అనంతపురం జిల్లా ఉరవకొండ పోలీస్ సర్కిల్ పరిధిలోని వజ్రకరూరు మండలం ఎన్ఎన్‌పీ తాండా గ్రామంలో ఆలస్యంగా వెలుగుచూసింది. ఈక్రమంలో మృతురాలి బంధువులు గురువారం వజ్రకరూరు పోలీస్ స్టేషన్‌ను ముట్టడించి అక్కడే ప్రధాన రోడ్డుపై బైటాయించి పోలీసులు సరిగ్గా స్పందించకపోవడంతోనే తన కుమార్తె హత్యకు గురైందని నిందితులను వెంటనే అరెస్టు చేయాలని ఆందోళనకు దిగారు. అందరినీ ఆశ్చర్యానికి గురిచేసిన ఈ సంఘటనకు సంబంధించి మృతురాలి బంధువులు, పోలీసులు, విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసిన మేరకు వివరాల్లోకి వెళితే...

వజ్రకరూరు మండల పరిధిలోని ఎన్ఎన్‌పీ తాండా గ్రామానికి చెందిన హత్యకు గురైన గిరిజన యువతి రమావత్ అంజలిబాయి (19) అదే గ్రామానికి చెందిన రమావత్ హరినాయక్‌లు పరస్పరం ప్రేమించుకొని గత 5 నెలల క్రితం పెద్దల సమక్షంలో సాంప్రదాయం ప్రకారం వివాహం చేసుకున్నారు. మూడు, నాలుగు నెలలు వారి కాపురం సజావుగానే కొనసాగగా ఆతరువాత కలతలు చెలరేగాయి. ఈ నేపథ్యంలోనే భార్యను కడతేర్చాలని నిర్ణయానికి వచ్చిన భర్త హత్యకు పతక రచన చేశాడు. ఈక్రమంలోనే గత జూలై నెల 11వ తేదిన సాయంత్రం 6 గంటల సమయం నుండి అంజలిబాయి అత్తింటి నుండి కనబడకుండా పోయింది. దీంతో భర్త హరినాయక్ 12న తేదిన వజ్రకరూరు పోలీస్ స్టేషన్‌లో రాతమూలంగా పిర్యాదు చేయడంతో వారు ఉమెన్ మిస్సింగ్ కేసు క్రైం నంబర్ 53/2017యు/ఎస్ క్రింద నమోదు చేశారు. పిర్యాదు మేరకు దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో విచారించి అంజలిబాయి మిస్సింగ్ కేసు మిస్టరీను ఛేదించినట్లు సమాచారం. అంజలిబాయి భర్త హరినాయక్ అతని బంధువైన గార్లదిన్నె మండలం నాగులగుడ్డం తండాకు చెందిన గణేనాయక్, బోడిసానిపల్లికు చెందిన స్నేహితుడు అనీల్‌నాయక్‌లతో కలిసి పథకం ప్రకారమే ఆమెను పనివు ఒదని గత నెల 11వ తేదిన వెంట పిలుచుకొని వెళ్లి శింగనమల చెరువులో అతికిరాతకంగా కొట్టి చంపి ఆపై పెట్రోల్ పోసి తగలబెట్టి పూడ్చివేసినట్లు సమాచారం. ఈ విషయాన్ని తమ అదుపులోవున్న హత్యలో పాల్గొన భర్త, మరో ఇద్దరు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలోనే అంజలిబాయి హత్యకు గురైందని మృతదేహాన్ని తీసుకురావడానికి పోలీసులు వెళ్లారన్న విషయం తెలియడంతో గురువారం మృతురాలి కుటుంబ సభ్యులు, బంధువులు పెద్దఎత్తున వజ్రకరూరు పోలీస్ స్టేషన్‌ను ముట్టడించి స్టేషన్ ముందు ప్రధాన రోడ్డుపై బైటాయించి ఆందోళన నిర్వహించారు. నిందితులను స్టేషన్‌కు తీసుకురావాలని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈక్రమంలోనే ఆందోళనకారులను పోలీసులు అతికష్టంమీద సర్దిచెప్పడంతో వారు శాంతించారు. కాగా గుంతకల్లు డీఎస్పీ ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ సిఐ గురునాథ్‌బాబు, వజ్రకరూరు ఎస్ఐ జనార్ధననాయుడుతో కూడిన బృందం సాయంత్రం శింగనమల చెరువులో మృతదేహం వెలికితీసినట్లు తెలిసింది. కేసులో నిందితులను ప్రస్తుతం గుంతకల్లులో ఉంచినట్లు సమాచారం.

బెట్టింగ్ డాన్‌ల అరెస్ట్

జిల్లాలో 21 చోట్ల దాడులు..కేసులు -సూత్రధారులు 9 మంది అరెస్ట్

ఇద్దరు డిఎస్పీలు, ఇద్దరు సిఐలు విఆర్‌కు - రాజకీయ ఒత్తిళ్లు అబద్ధం

జిల్లా ఎస్‌పి పి.హెచ్.డి.రామకృష్ణ



ఉమేష్‌చంద్ర సమావేశ మందిరంలో విలేకరుల సమావేశంలో హాజరుపరచిన బెట్టింగ్ డాన్‌లు

నెల్లూరుక్రైం, ఆగస్టు 3, ప్రభాతవార్త: జిల్లాలో సంచలనం రేపిన క్రికెట్ బెట్టింగ్ మాఫియా కేసులో తొలివిడత అరెస్ట్‌ల పర్వం జరిగింది. వీరిలో మొత్తం 115 మందిని జిల్లా వ్యాప్తంగా అరెస్ట్ చేయగా, 25 మందిని ప్రధానమైన వ్యక్తులుగా, 9మంది బుకీలను సూత్రధారులుగా మీడియా ముందు గురువారం ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఉమేష్‌చంద్ర సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రికెట్ బెట్టింగ్‌లో ఛోటా రాజకీయ నాయకులు కొంతమంది ఉన్న విషయం వాస్తవమేనన్నారు. ఈ విషయంలో తనకెలాంటి రాజకీయ ఒత్తిళ్ళు లేవన్నారు.వచ్చినా పట్టించుకోబోమన్నారు. ఈ కేసులో ఇప్పటికే తమ శాఖలోని ఇద్దరు డిఎస్పీలను, మరో ఇద్దరు సిఐలను విఆర్‌కు పంపినట్లు పేర్కొన్నారు. మరి కొంతమంది విషయంలో విచారణ జరుగుతోందన్నారు. ఈ క్రికెట్ బెట్టింగ్‌లో అన్ని పార్టీలకు చెందిన కొంతమంది ఛోటానాయకుల భాగస్వామ్యం జరుగుతోందన్నారు. గత రెండేళ్ళ నుంచి జిల్లాలో ఈ బెట్టింగ్ వ్యవహారం జోరుగా సాగుతందన్నారు. క్రికెట్ బెట్టింగ్ డాన్ కృష్ణసింగ్ ఆంధ్రప్రదేశ్‌తో పాటు తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ బుకీలతో సంబంధాలు పెట్టుకుని ఈ వ్యవహారాన్ని గుట్టుచప్పుడు కాకుండా సాగించేవారన్నారు. ఇప్పటి వరకు తమ విచారణ పరిధిలో తమకు లభ్యమైన ఆధారాలనుబట్టి ప్రధానంగా దేవళం కృష్ణసింగ్, ఎస్.కె.షంషీర్, అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, తిన్నేరు రమేష్‌కుమార్, ఊటుకూరు వెంకటరమేష్, నంద్యాల అరుణకుమార్, మన్నెం శ్యాంప్రసాద్, దాసరి శశాంక్‌లు ఉన్నారు. వీరివద్ద గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరితోపాటు 3కార్లు, 96 సెల్‌ఫోన్‌లు, 44,24,330నగదు, ఇరవై ఏడున్నర సవర్ల బంగారు, 10 ల్యాప్‌టాప్‌లు, 3 కమ్యూనికేటర్లు, శ్యాంసంగ్ టివి, ఎల్ఇడి టివిలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అయితే మరి కొంత మంది పరారీలో ఉన్నారని, వారు ఎంతటి వారైనా ఉపేక్షించబోమని హెచ్చరించారు. అరెస్టయిన వారిలో బుకీలు, సబ్‌బుకీలు, పంటర్లు, ఫైనాన్షియర్లు, అసిస్టెంట్లు ఉన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ వి.శరత్‌బాబు, ఓఎస్‌డి విఠలేశ్వరరావు, తదితర అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్రం అమలుచేయడం లేదు

కేంద్ర నిధులు పక్కదారి - రైతులకు బేడీలు, అమాయకులపై దాడులు ఇదీ టిఆర్‌ఎస్ పాలనాతీరు

రాష్ట్రంలో బిజెపి జెండా ఖాయం - బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు

జగిత్యాల, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేయడం లేదని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రావు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్‌లో గురువారం బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సంరద్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మురళీధర్‌రావు మాట్లాడుతూ కేంద్రం రాష్ట్రానికి నిధుల పంపిస్తే టిఆర్‌ఎస్ ప్రభుత్వం వాటిని ప్రక్కదారి పట్టిస్తూ స్వంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారని ఆ నిధులు క్షేత్ర స్థాయిలో సామాన్య ప్రజలకు చేరడంలేదన్నారు. రైతులకు ఇన్సూరెన్స్ కోసం భీమా యోజన ప్రవేశపెడితె టిఆర్‌ఎస్ ప్రభుత్వం దానిని అమలు చేయడంలేదన్నారు. దేశంలో ఇండ్లు లేని కుటుంబాలు ఉండకూడదని ప్రదాని మోడి ఆవాస యోజన క్రింద నిధులు మంజూరు చేస్తే వాటిని టిఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలకు అందించడం లేదన్నారు. జగిత్యాలలో ఇప్పటికి ఒక్కరికి డబుల్ బెడ్‌రూం ఇవ్వలేదని మేము ఇస్తామంటూ ధరఖాస్తులు మాత్రం తీసుకుంటున్నారు. ప్రభుత్వం లీకేజిల ప్రభుత్వంగా మారిందని ఉద్యమాలు లేకుంటే టిఆర్‌ఎస్ లేనే లేదని పార్టీ ఇతర పార్టీల ఎమ్మెల్యేల కొనడం పనిగాపెట్టుకున్నారన్నారు. ఖమ్మం జిల్లాలో రైతులకు బేడీలు వేసి జైలుకు తీసుకెల్లడమే కాకుండా సిరిసిల్ల జిల్లాలో అమాయకులను చిత్రహింసలు చేయడం ఇదేనా టిఆర్‌ఎస్ ఎజెండా అని మండిపడ్డారు. నేరెళ్ళబాదితుల గురించి ముఖ్యమంత్రి కెసిఆర్ అబద్దాలు అడడం ధారుణం అని వారు నిరక్షరాస్యులు పశువులకంటే హీనంగా కొట్టడం సరికాదని పోలీసులకు తీవ్రవాదులను, ఉగ్రవాదులను పట్టడం చేతకాదుకాని అమాయకులను కొడతారా అని ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో బజెపి జెండా ఎగరవేస్తామని పేర్కొన్నారు. దేశంలో 11 కోట్ల మంది కార్యకర్తలు సభ్యత్వం ఉన్న పార్టీ ఒక్క బిజెపిపార్టీ ఒక్కటేనని అన్నారు. కాంగ్రెస్‌కు ట్యూషన్ మాస్టర్ రాహుల్ సరిగాలేదని ఉత్తమ్ కుమార్ నువ్వు పడుతున్న శ్రమ వృధానేనని ఎద్దేవా చేసారు. పెద్దనోట్లు రద్దుచేస్తే ప్రజలు స్వాగతించారు కాని రాహుల్‌గాంధీ మాత్రమే వ్యతిరేకించాని పేర్కొన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ భవిష్యత్తు లేదని అమ్ముడుపోని ఎమ్మెల్యేలు ఉన్న పార్టీ బిజెపి పార్టీయేనని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దళితులను, వెనుకబడిన వర్గాల వారిని చులకన చేసి మాట్లాడడం వారిని అవమానించమేనని తెలంగాణ కోసం కష్టపడ్డపార్టీ బిజెపి అని రాష్ట్రానికి కేంద్రం అడిగినదానికంటే ఎక్కువ నిధులు ఇస్తున్నామన్నారు. తెలంగాణ అభివృద్ధికి బిజెపిఏ కారణం అని పేర్కొన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల రైతులకు ఫసల్ భీమా యోజన పథకం వర్తింపజేస్తే తెలంగాణాలో ఆ పథకాన్ని టిఆర్‌ఎస్ ప్రభుత్వం రాజకీయ కోణంలో చూస్తూ ఫసల్‌భీమా పథకాన్ని అమలు చేయడం లేదన్నారు. అనేక అంశాలలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలు అమలు చేయడం లేదని కేంద్రం 2లక్షల ఇండ్లు మంజూరు చేస్తే కేవలం 1400 మాత్రమే కట్టారన్నారు. రాష్ట్రంలో ఉద్యమాలకు స్థానం లేకుండా చేస్తున్నారని ప్రభుత్వం పరిపాలనపై దృష్టిపెట్టకుండా ప్రతిపక్ష నాయకులను కొనేందుకే ప్రయత్నిస్తుందన్నారు. దేశంలో వేలాది పార్టీలు స్థాపించబడ్డాయని తొలిదశలోనే కనుమరుగైయ్యాన్నారు. 11 కోట్ల సభ్యులు ఉన్న పార్టీ బిజెపియేనని కాశీ నుండి కన్యాకుమారి వరకు తూర్పు నుండి పడమర వరకు వ్యాపించిఉన్న పార్టీ బిజెపియే అన్నారు. కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలు మ్యూజియంలోకి వెళ్ళేందుకు సిద్ధం అవుతున్నాయని అన్నారు. బిజెపి కార్యకర్తలుగా నాయకులుగా గతంలో పనిచేసిన వారినందరిని ఏకతాటాపై తీసుకువచ్చి జగిత్యాల జిల్లాలో బిజెపి జెండా ఎగవేస్తామన్నారు. సందర్భంగా జిల్లాలోని చాణక్య విద్యాసంస్థల కరస్పాండెంట్ మనోహర్‌రెడ్డి బిజెపిలోకి చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రదీప్‌కుమార్, ఎండల లక్ష్మీనారాయణ, అయ్యన్నగారి భూమయ్య, కొప్పుల అశోక్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు బాజోజి భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముదుగంటి రవీంధర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కరండ్ల మధుకర్, జున్ను రాజేందర్, పట్టణ అధ్యక్షులు సుధాకర్, రాగిల్ల సత్యనారాయణ, మ్యాన మహేష్, జుంబర్తి దివాకర్, ఈర్తి మధుకర్‌యాదవ్, కిషోర్‌సింగ్, బీర్‌పూర్, సారంగాపూర్ మండల అధ్యక్షులు నగేష్, గంగారాజం, జిల్లా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ స్వగృహా ప్లాట్ల వేలానికి రంగం సిద్ధం

ఆన్‌లైన్‌లో ఓపెన్ బుకింగ్- ఆగస్టు చివరి వారంలో ఆన్‌లైన్ విక్రయాలు- ప్రభుత్వోద్యోగులకు కేటాయించాలని నిర్ణయం.. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త: రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో నిర్మించిన ఫ్లాట్లను ప్రభుత్వోద్యోగులకు అమ్మేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఆన్‌లైన్ ద్వారా ఫ్లాట్లను విక్రయించనున్నారు. మొదటి దశలో బండ్లగూడ, పోచారంలో నిర్మించిన 3,719 ఫ్లాట్లను విక్రయించ నున్నారు. పారదర్శకంగా ఇండ్లను విక్రయించేందుకు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ తరఫున ఆన్‌లైన్ ప్రక్రియ కోసం త్వరలోనే వెబ్‌సైట్‌ను ప్రారంభించనున్నట్లు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు. దీని కోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ప్రత్యేక అప్లికేషన్‌ను అభివృద్ధి చేసింది. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల కోట్ల విలువైన ఫ్లాట్లు నిరుపయోగంగా పడి ఉన్నాయని మంత్రి అన్నారు. సరియైన విధంగా మార్కెట్‌ను అంచనా వేయకుండా గుడ్డిగా గత ప్రభుత్వాలు భారీ ఖర్చుతో ఈ ప్రాజెక్టును చేపట్టాయన్నారు. దీంతో నిర్మాణాలు పూర్తయినా ఫ్లాట్లు విక్రయం కాలేదన్నారు. దీనికి తోడు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణానికి వడ్డీ కూడా తగ ప్రభుత్వాలు సక్రమంగా చెల్లించక పోవడంతో ఆ భారం తెలంగాణ రాజీవ్ స్వగృహ మీద పడిందని వివరించారు. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ వాటాగా వడ్డీతో కలిపి రూ.1,069 కోట్లు రాజీవ్ స్వగృహపై భారం పడిందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ రాజీవ్ స్వగృహపై ఉన్న అప్పులను తీర్చేందుకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకున్నారని, తెలంగాణ రాష్ట్ర అవతరణ నుంచి ఇప్పటి వరకు రూ.820 కోట్ల రుణాన్ని తీర్చినట్లు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు.



త్వరలోనే మిగిలిన రూ.256 కోట్ల అప్పును తీర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ అన్ని మౌలిక వసతులతో కూడిన ఫ్లాట్లను నిర్మించిందని, వీటిని కొనుగోలు చేయాలనుకునే ప్రభుత్వ ఉద్యోగులు ఆన్‌లైన్ లో బుకింగ్ చేసుకోవాలని మంత్రి కోరారు. గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉన్న ఫ్లాట్లతో పాటు చిన్న చిన్న పనులు మిగిలి ఉన్న ఫ్లాట్లను యధాతథ స్థితిలో విక్రయించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. విక్రయ మార్గదర్శ కాలను వెబ్‌సైట్‌లో ఉంచుతామన్నారు. గత ప్రభుత్వం అప్పులను సకాలంలో చెల్లించక పోవడంతో నిరర్థక ఆస్తుల రికవరీ చట్టాన్ని ఉపయోగించేందుకు బ్యాంకులు సిద్ధమైన నేపథ్యంలో గృహ నిర్మాణ శాఖ బ్యాంకు అధికారులతో చర్చలు జరిపి బ్యాంకు రుణాలు చెల్లించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని వివరించారని ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రాగానే మిగిలిన బకాయిలను చెల్లిస్తామని వారికి చెప్పారన్నారు.

మొదటి దశలో బండ్లగూడలో ఉన్న 2245 ఫ్లాట్లను, పోచారంలో ఉన్న 1474 ఫ్లాట్లను రాజీవ్ స్వగృహ విక్రయించ నుంది. బండ్లగూడలోని 2245 ఫ్లాట్లలో 316 గృహ ప్రవేశాలకు సిద్దంగా ఉన్నాయని, మరో 1929 ఫ్లాట్లలో చిన్న చిన్న పనులు మిగిలి ఉన్నాయని మంత్రి వెల్లడించారు. వీటిని ఆన్‌లైన్ వేలం ద్వారా కొనుక్కునేవారే మిగితా పనులు చేసుకోవాల్సి ఉంటుందని మంత్రి తెలిపారు. పోచారంలో 1474 ఫ్లాట్లకు గాను 969 ఫ్లాట్లలో పనులు పూర్తి కాగా 505 ఫ్లాట్లకు ఇంకా కొన్ని పనులు చేయాల్సి ఉందన్నారు. ప్రతి ఫ్లాటుకు ప్రత్యేకంగా ధరను నిర్ణయించి ఆన్‌లైన్ లో అమ్మనున్నట్లు తెలిపారు. బండ్లగూడలో నిర్మాణం పూర్తయిన వాటికి చదరపు అడుగుకు రూ. 1900 గా, సెమీ ఫినిష్డ్ ఫ్లాట్స్‌కు రూ.1700గా ధర నిర్ణయించారు. ఈ ఫ్లాట్ల అమ్మకం ద్వారా గృహ నిర్మాణ శాఖకు రూ.545 కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

పటిష్టంగా టీమిండియా

రెండో టెస్టులో శతక్కొట్టిన పుజారా, రహానె

అరుదైన ఘనత సాధించిన పుజారా





ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టు మొదటి రోజే భారత్ శతకాల మోత మోగించింది. తొలి రోజు ఆటముగిసే సమయానికి కోహ్లిసేన పటిష్ట స్థితిలో నిలిచింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్ కెఎల్ రాహుల్,పుజారా, రహానె రాణించడంతో భారీ స్కోరు దిశగా సాగుతోంది. రాహుల్ అర్థశతంక నమోదు చేయగా, మిడిలార్డర్ బ్యాట్స్‌మెన్ ఛతేశ్వర్ పుజారా 225బంతుల్లో 10ఫోర్లు, ఒక సిక్సర్‌తో 128 నాటౌట్, అజింక్య రహానె 168బంతుల్లో 12ఫోర్లతో 103 నాటౌట్‌తో అజేయ శతకాలు బాదడంతో గురువారం ఆట ముగిసే సమయానికి భారత్ 90ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 344 పరుగులు చేసింది. ఈ శతక వీరుల జోడి నాలుగో వికెట్‌కు అజేయంగా 308బంతుల్లో 211 పరుగులు చేయడంతో శ్రీలంకపై వరుసగా రెండు టెస్టుల్లోనూ తొలిరోజే 300పైచిలుకు స్కోరు సాధించిన ఏకైక జట్టుగా భారత్ సరికొత్త రికార్డు నెలకొల్పింది.

పటిష్ట స్థితిలో భారత్....

టాస్ గెలిచిన భారత్ కెప్టెన్ విరాట్ కోహ్లి బ్యాటింగ్ ఎంచుకున్నాడు. గాలె టెస్టులో భారీ శతకం బాదిన ఓపెనర్ శిఖర్ దావన్ ఈ టెస్టులో నిరాశపరిచాడు. రాహుల్‌తో కలిసి భారత్‌కు శుభారంభాన్ని ఇచ్చిన ధావన్ దూకుడు ప్రదర్శించాడు. ఇద్దరూ కలిసి 10ఓవర్లకే జట్టు స్కోరును 50పరుగులు జోడించారు. ఆ తర్వాత దిల్రువన్ పెరీరా వేసిన బంతికి ధావన్ 37బంతుల్లో 5ఫోర్లు, ఒక సిక్సర్‌తో 35 పరుగులు చేసి ఎల్‌బిడబ్ల్యు రూపంలో వెనుదిరిగాడు. అతని స్థానంలో కెరీర్‌లో 50వ టెస్టు ఆడుతున్న పుజారా క్రీజులోకి వచ్చాడు. రాహుల్‌తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దే ప్రయత్నం చేశాడు. ఇద్దరూ కలిసి రెండో వికెట్‌కి 53 పరుగులు జోడించాడు. 31వ ఓవర్‌లో అనవసర పరుగుకు పోయిన రాహుల్ కెఎల్ రాహుల్ 82బంతుల్లో 7ఫోర్లతో 57పరుగుల చేసి అవుటయ్యాడు.

అయితే పుజారాతో సమన్వయ లోపం కారణంగా రాహుల్ రనౌటవ్వగా...అనంతరం వచ్చిన కోహ్లి (13) ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. ఆఫ్‌స్టంప్‌కి దూరంగా వెళుతున్న బంతిని వేటాడి ఔటయ్యాడు.గాలె టెస్టులో తొలి ఇన్నింగ్స్‌లో వ్యక్తిగత స్కోరు 3పరుగుల వద్ద ఔటైన కోహ్లి...ఈ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లోనూ నిరాశపరిచాడు. 39వ ఓవర్‌లో హెరాత్ వేసిన బంతిని ఎదుర్కొన్న కోహ్లి...మాథ్యూస్‌కి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. దీంతో రెండో సెషన్‌లో భారత్ రెండు కీలక వికెట్లు కోల్పోయింది. దీంతో 133/3తో నిలిచిన జట్టు ఇన్నింగ్స్ నిర్మించే బాధ్యతను తీసుకున్న పుజారా...రహానెతో కలిసి చిరస్మరణీయమైన భాగస్వామ్యంతో భారత్‌ని సురక్షిత స్థితికి చేర్చాడు.ఇద్దరూ కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. ఆచితూచి ఆడుతూ స్కోరు బోర్డును కదిలించారు. వీలు చిక్కినప్పుడల్లా బౌండరీలు బాదారు. ఈ క్రమం లోనే ఇద్దరూ శతకాలు నమోదు చేశారు. 67.4వ ఓవర్‌లో పుజారా శతకం పూర్తి చేశాడు. 50వ టెస్టు ఆడుతున్న పుజారాకిది 13వ శతకం. ఆ తర్వాత రహానె కూడా శతకంతో రాణించాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి పుజారా–రహానె జోడీ నాలుగో వికెట్‌కి అజేయంగా 211 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పింది....చివరి రెండు సెషన్లలో లంక బౌలర్ల సహనాన్ని పరీక్షిస్తూ వికెట్ ఇవ్వకుండా మొదటి రోజుని సగర్వంగా ముగించింది. తొలి రోజు ఆటముగిసే సమయానికి భారత్ పటిష్ట స్థితిలో నిలిచింది. 90ఓవర్లు ఆడిన భారత్ 3వికెట్ల నష్టానికి 344 పరుగులు చేసింది. ప్రస్తుతం క్రీజులో పుజారా (128), రహానె (103) ఉన్నారు. శ్రీలంక బౌలర్లు హెరాత్, దిల్రువన్ పెరీరా చెరో వికెట్ దక్కించుకున్నారు.

అరుదైన ఘనత సాధించిన పుజారా....

శ్రీలంకతో జరుగుతున్న రెండో టెస్టులో భారత బ్యాట్స్‌మెన్ ఛతేశ్వర పుజారా అరుదైన ఘనత సాధించాడు. పుజారికి ఇది 50వ టెస్టు. ఈ టెస్టులో పుజారా 164బంతుల్లో 9ఫోర్లు, ఒక సిక్స్‌సాయంతో సెంచరీ సాధించాడు. ఇది పుజారాకు 13వ టెస్టు సెంచరీకాగా, శ్రీలంకపై మూడో సెంచరీ. తన కెరీర్‌లో 50వ టెస్టు మ్యాచ్ ఆడుతున్న పుజారా ఈ టెస్టులో సెంచరీ చేయడం ద్వారా 50వ టెస్టులో సెంచరీ సాధించిన 7వ భారత ఆటగాడిగా గుర్తింపు పొందాడు.

మొత్తంగా చూస్తే 36వ ఆటగాడిగా పుజారా నిలిచాడు. ఇప్పటివరకు భారత్ తరుపున టెస్టుల్లో 50వ టెస్టు మ్యాచ్ ఆడుతూ శతకం బాదిన క్రికెటర్లు ఆరుగురు మాత్రమే. 1961లో పాలి ఉమ్రిగర్ తొలిసారి 50వ టెస్టులో సెంచరీ సాధించగా, 1979లో గుండప్ప విశ్వనాథ్, 1983లో కపిల్ దేవ్, 2004లో వివిఎస్ లక్ష్మణ్, 2016లో కెప్టెన్ విరాట్ కోహ్లి మాత్రమే ఈ అరుదైన ఘనత అందుకున్నారు. తాజాగా ఈ జాబితాలోకి పుజారా చేరాడు. ఇక, ఈ టెస్టు ద్వారా నాలుగు వేల పరుగుల మైలురాయిని పుజారా అందుకున్నాడు.

ఇన్నింగ్స్ 41.2వ ఓవర్‌లో దిల్రువన్ వేసిన బంతిని ఎదుర్కొన్న పుజారా రెండు పరుగులు తీసి టెస్టుల్లో నాలుగు వేల పరుగులను పూర్తి చేశాడు. 50టెస్టుల్లో 4వేల పరుగులు పూర్తిచేసిన ఆటగాళ్ల జాబితాలో పుజారా నాలుగో స్థానంలో నిలిచాడు. అంతకు ముందు సునీల్ గవాస్కర్ (4,947), రాహుల్ ద్రవిడ్ (4,315), వీరంద్ర సెహ్వాగ్ (4,103) 50 టెస్టుల్లో 4వేలకు పైగాఈ పరుగులు చేశారు.

ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన రవీంద్ర

సత్తాచాటిన తెలుగు తేజం



హైదరాబాద్: క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డులను తెలుగు కుర్రాడు బద్దలు కొట్టాడు. గేల్, డివిలియర్స్ రికార్డులను బద్దలుకొట్టాడు. ప్రోలు రవీంద్ర అనే తెలుగు యువ క్రికెటర్ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. కేవలం 29 బంతుల్లోనే సెంచరీ సాధించి అరుదైన రికార్డు నెలకొల్పాడు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రోలు రవీంద్ర క్రికెట్‌లో మెళకువలు నేర్చుకునేందుకు బెంగుళూరు వలస వెళ్లాడు. టీమిండియా మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్‌ని అభిమానించే రవీంద్ర ఇటీవల కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అకాడమీ నిర్వహించిన పోటీల్లో 58బంతుల్లోనే 144 పరుగులు చేశాడు. రవీంద్ర ఇన్నింగ్లో 13 సిక్స్‌లు, 4ఫోర్లు ఉన్నాయి.

కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన ఈ మ్యాచ్ బెంగుళూరులోని రాజేశ్వరి నగర్ వేదికగా జరిగింది. సిటీ జింఖానా, జైదుర్ క్లబ్‌లు పోటీపడ్డాయి. రవీంద్ర సెంచరీతో చెలరేగి పోవడంతో సిటీ జింఖానా జట్టు నిర్ణీత 50ఓవర్లలో 403 పరుగులు చేసింది. 404 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన జైదూర్ క్లబ్ 229 పరుగులకే ఆలౌటయ్యింది. కాగా ఢిల్లీకి చెందిన మోహిత్ అహ్లావత్ టీ20ల్లో ట్రిపుల్ సెంచరీ బాది రికార్డు నెలకొల్పిన సంగతి తెలిసిందే. అయితే అతడు ఆడినప్పుడు ఎన్ని బంతుల్లో సెంచరీ చేశాడో లెక్కించలేదు. దీంతో 29బంతుల్లో రవీంద్ర చేసిన సెంచరీనే అత్యంత వేగవంతమైందిగా రికార్డుల్లోకి ఎక్కింది. అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో ఎబి డివిలియర్స్ 31 బంతుల్లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన ఆటగాడిగా ఉన్నాడు.

వెస్టిండీస్‌పై డివిలియర్స్ చేసిన ఈసెంచరీయే అంతర్జాతీయ క్రికెట్‌లో ఫాస్టెస్ట్ సెంచరీ. అయితే ఇప్పుడు ప్రోలు రవీంద్ర అంతకంటే తక్కువ బంతుల్లో సెంచరీ చేయడం విశేషం. తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాల కారణంగా ప్రతిభ ఉన్న ఎందరో ఆటగాళ్లు వెలుగులోకి రాలేకపోతున్నాయని, సత్తాచాటాలనిఆరాటపడే రవీంద్ర లాంటి ఆటగాళ్లు ఇతర రాష్ట్రాలకు తరలి వెళుతున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

సర్దార్‌సింగ్‌కు రాజీవ్ ఖేల్‌రత్న

పుజారా, కౌర్‌లకు అర్జున

ఖేల్‌రత్నకు మిథాలీ పేరు సిఫారస్ చేయని బిసిసిఐ









న్యూఢిల్లీ: క్రీడారంగంలో అద్భుత ప్రదర్శన కనబర్చే క్రీడాకారులకు ఏటా ఇచ్చే అత్యున్నత పురస్కారం రాజీవ్ ఖేల్ తర్న అవార్డు ఈ ఏడాది ఇద్దరిని వరించింది. భారత హాకీ జట్టు కెప్టెన్ సర్ధార్ సింగ్, పారాలింపియన్ దేవేంద్ర ఝుఝురియాలు ఈ అవార్డుకి ఎంపికయ్యారు. గతేడాది ఈ అవార్డుని నలుగురికి ప్రకటించగా, ఈ ఏడాది ఇద్దరినే ఎంపిక చేశారు.మరో 17మందికి అర్జున అవార్డు జాబితాలో చోటు దక్కింది. 1991లో ప్రవేశపెట్టిన ఖేల్‌రత్న అవార్డును ఇప్పటివరకు 32మంది అందుకున్నారు. 1999లో ధనరాజ్ పిళ్లై తర్వాత ఈ అత్యున్నత అవార్డును అందుకున్న రెండో హాకీ ఆటగాడిగా సర్ధార్ సింగ్ నిలవనున్నాడు. మోడ్రన్ డే హాకీ దిగ్గజాల్లో సర్ధార్ సింగ్ ఒకడు. కామన్‌వెల్త్ క్రీడల్లో భారత హాకీ జట్టుని నడిపించాడు.

అంతేకాదు భారత హాకీ జట్టు అందించిన అద్భుతమైన మిడ్ ఫీల్డర్స్‌లో ఒకడు. మరోవైపు ఈ అవార్డు అందుకోన్ను తొలి పారా అథ్లెట్‌గా దేవేంద్ర ఝుఝురియా నిలవనున్నాడు. దేవేంద్ర 2016 పారాలింపిక్స్ జావెలిన్ త్రోలో బంగారు పతకాన్ని సాధించాడు. అంతకుముందు 2004 ఏథెన్స పారాలింపిక్స్‌లోనూ దేవేంద్ర గోల్డ్ మెడల్ సాధించిన సంగతి తెలిసిందే. వీరిద్దరితో పాటు 17మందికి కేంద్ర ప్రభుత్వం అర్జున అవార్డులను ప్రకటించింది. క్రికెటర్ పుజారా, మహిళా క్రికెటర్ హర్మన్‌ప్రీత్ కౌర్, పారాలింపియన్ మరియప్పన్ తంగవేలు, గోల్ఫర్ శివ్ చౌరాసియా, సాకేత్ మైనేని, విజె శ్వేత, ఖుష్బిర్ కౌర్; అరోఖ్య రాజీవ్, ప్రశాంతి సింగ్, ఎస్‌వి సునీల్, సత్యవ్రత్ కడియన్, ఆంతోని అమల్‌రాజ్, పిఎన్ ప్రకాశ్, జస్విర్ సింగ్, దేవేంద్రో సింగ్, జింబా దేవి, వరుణ్ బాటి అర్జున అవార్డులు అందుకోనున్నారు.

ఖేల్‌రత్నకు మిథాలీరాజ్ పేరు సిఫారస్ చేయని బిసిసిఐ

అంతర్జాతీయ వన్డే క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన మహిళా క్రికెటర్. తన కెప్టెన్సీలో భారత మహిళా జట్టుని ప్రపంచకప రన్నరప్‌గా రెండు సారు నిలిపింది. మహిళల ప్రపంచకప్‌లో వెయ్యికి పైగా పరుగులు చేసిన ఏకైక మహిళా క్రికెటర్. ఇలా ఎన్నో ప్రపంచ మహిళా క్రికెట్‌లో ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. ఇంత గొప్ప క్రీడాకారిణికి ఇప్పటివరకు రాజీవ్ ఖేల్‌రత్న పురస్కారం దక్కకపోవడం ఆశ్చర్యమే. నిజానికి మిథాలీకి ఖేల్‌రత్న ఎప్పుడో దక్కాలి. ఆమె పేరును బిసిసిఐ ఇప్పటిదాకా ఖేల్‌రత్న పురస్కారానికి ప్రతిపాదించకపోవడం విశేషం. ఈ ఏడాది ఖేల్‌రత్నకు పేర్లను ప్రతిపాదించేందకు ఏప్రిల్ 30చివరి తేదీ. కానీ అప్పటికీ బిసిసిఐ ఆమె పేరును సిఫారసు చేయలేదు. ఈఅవార్డుల కోసం మిగతా క్రీడల నుంచి పలు ప్రతిపాదనలు క్రీడాశాఖకు అందాయి. పుజారా, మహిళా క్రికెటర్ హర్మన్ ప్రీత్ కౌర్‌ల పేర్లను అర్జున అవార్డు కోసం ప్రతిపాదించినా...ఖేల్‌రత్నకు మాత్రం ఎవరి పేరు పంపలేదు. దేశవ్యాప్తంగా మహిళా క్రికెట్‌లో మిథాలీరాజ్ మార్మోగుతున్న నేపథ్యంలో బిసిసిఐ రాజీవ్ ఖేల్‌రత్నకు మిథాలీ పేరుని ప్రతిపాదించకపోవడం విచారకరమని క్రికెట్ విశ్లేషకులు భావిస్తున్నారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.